PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 110 | విజయవాడ, శుక్రవారం 21 నవంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 21 November 2025 | Rs

సిటీ◆



నిఖత్ జరీన్ పసిడి పంచ్

- భారత్ ఖాతాలో ఐదో స్వర్ణాలు
- వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్

8

తిరుపతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



తిరుచానూరు ఆలయంలో దర్శనం అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న టిటిడి ఇఒ అనీల్‌కుమార్ సింఘాల్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ తదితరులు

3

గడువు విధించలేం.. కానీ

నిరవధిక జాప్యం కుదరదు

- బిల్లుల ఆమోదంపై సుప్రీంకోర్టు
- దానిపై న్యాయ సమీక్ష జరపొచ్చు
- కారణం చూపకుండా బిల్లును తిరస్కరించకూడదు
- వారి 'విచక్షణ'పై విచారించలేం
- రాష్ట్రపతి ప్రశ్నలకు జవాబులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతి లేదా గవర్నర్లకు నిర్దిష్ట కాలపరిమితిని విధించలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. అదే సమయంలో గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా వాటిని తమ వద్ద నిరవధికంగా అట్టే పెట్టుకోజాలరని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద 14 ప్రశ్నలు సంధిస్తూ రాష్ట్రపతి ద్రౌపది అడిగిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి, న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ ఎఎస్ చందూర్కర్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది.ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ మరో రెండు రోజులలో పదవీ విరమణ చేయనుండగా ఆయన నేతృత్వంలోని ధర్మాసనం రాష్ట్రపతి సంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. బిల్లుల ఆమోదానికి రాజ్యాంగ వ్యవస్థలపై కచ్చితమైన కాలపరిమితి విధించలేమని చెబుతూనే తీవ్ర జాప్యం జరిగితే పరిమిత న్యాయ సమీక్ష అధికారాన్ని ఉపయోగించవచ్చని పేర్కొంది. నిర్ణయం తీసుకోవడానికి గవర్నర్లకు కోర్టులు పరిమిత ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. అదే సమయంలో గవర్నర్ బిల్లును సభకు తిరిగి పంపకుండానే నిలిపివేయవచ్చని కేంద్ర ప్రభుత్వ వాదనలను తిరస్కరించింది

వారిధి పరిధిని మించిన చర్య

రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులపై




నిర్ణయం తీసుకునేటప్పుడు న్యాయస్థానాలు రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు నిర్దేశించలేమని తీర్పులో సుప్రీంకోర్టు పేర్కొంది. అటువంటి ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. గవర్నర్ ముందు పెండింగ్‌లో ఉన్న బిల్లులకు కోర్టులు "డీమ్డ్ అస్సెంట్"(ఆమోదం పొందినట్లే) ప్రకటించలేవని తెలిపింది. తమిళనాడులోని పది బిల్లులకు డీమ్డ్ అసెంట్ మంజూరు చేయడానికి ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఆర్టికల్ 142ను ఉపయోగించడం దాని అధికారానికి మించినదని పేర్కొంది. రాష్ట్రపతి,గవర్నర్లకు ఉన్న రాజ్యాంగ అధికారాలను తాము చేపట్టలేమని, అలాగే అధిగమించలేమని పేర్కొంది. అదే సమయంలో గవర్నర్లు గవర్నర్లు బిల్లులు సుదీర్ఘకాలం ఆమోదించకుంటే రాజ్యాంగ కోర్టులకు న్యాయ సమీక్ష అధికారం ఉందని తేల్చి చెప్పింది.కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. ఈ వ్యవహారంలో గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును, సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం పక్కనపెట్టింది.

కీలక అంశాలు...

- **గవర్నర్ ముందు మూడే మార్గాలు :** ఆమోదించడం, రాష్ట్రపతికి పంపడం, నిలుపుదల చేసి అసెంబ్లీకి తిరిగి పంపడం.ఈ మూడు మార్గాలను ఎంపిక చేయడంలో మాత్రమే గవర్నర్ విచక్షణ ఉంది. గవర్నర్ బిల్లును తిరిగి సభకు పంపకుండా నిలిపేయడం సమాఖ్య పూర్తిని ఉల్లంఘించడమే. గవర్నర్ బిల్లును సభకు తిరిగి పంపకుండానే నిలిపివేయవచ్చని కేంద్ర ప్రభుత్వ వాదనలను తిరస్కరిస్తున్నాం.
- ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణ అధికారం అంటే.. బిల్లును తిరిగి వెనక్కి పంపడం లేకుంటే, రాష్ట్రపతికి రిజర్వ్ చేయడం మాత్రమే .
- ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం అమల్లోకి రాదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్, శాసనసభ పాత్రలను మరొక రాజ్యాంగ వ్యవస్థ భర్తీ చేయదు. ఈ ఆర్టికల్ కింద గవర్నర్లకు విచక్షణ అధికారం ఉంటుంది. అయితే... దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.
- బిల్లుల ఆమోదంపై రాజ్యాంగంలో ఎలాంటి కాల పరిమితి లేదు. ఆర్టికల్ 200 కింద అధికారాలను వినియోగించడానికి కాల పరిమితి నిర్దేశించడం సరికాదు. చట్టాన్ని రూపొందించే ప్రక్రియలో సమతుల్యత కోసమే ఆర్టికల్ 200, 201 ఏర్పాటు చేశారు.
- గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకొవు. కానీ, కారణం లేకుండ సుదీర్ఘ కాలంగా బిల్లులను పెండింగ్ లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించవచ్చు. రాష్ట్రపతి దగ్గర పెండింగ్ బిల్లుల అంశంలోనూ ఇదే వర్తిస్తుంది.

సుప్రీంకోర్టు తీర్పు విచారకరం : ఎం.ఎ బేబి



న్యూ ఢిల్లీ : రాష్ట్రపతి ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌కు సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పు పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబి విచారం వ్యక్తం చేశారు. ఇది దిగ్భ్రాంతికరమైనదిగా అభివర్ణించారు. శాసనసభ, కార్యనిర్వాహక శాఖ, న్యాయవ్యవస్థ మధ్య సమతుల్యతను నిర్ధారించడంలో న్యాయస్థానాలు అర్థవంతమైన పాత్ర పోషించడానికి వెనుకాడకూడదన్నారు.. ఒకవైపు బిల్లులకు అనుమతి ఇవ్వడానికి సమయాన్ని నిర్ణయించలేమని సుప్రీంకోర్టు పేర్కొంటూనే మరోవైపు " గవర్నర్‌ను నిర్ణీత సమయపరిమితిలో నిర్ణయం తీసుకోమని ఆదేశించడానికి న్యాయస్థానం పరిమిత న్యాయ సమీక్ష అధికారాన్ని ఉపయోగించగలదు" అని తెలిపిందని, అంటే సమయపరిమితి అంటే ఏమిటో ఎవరు నిర్ణయిస్తారని, న్యాయవ్యవస్థ తన రాజ్యాంగపరమైన బాధ్యత నుండి తప్పించుకోకూడదని ఆయన పేర్కొన్నారు.



రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వినతిపత్రం అందజేస్తున్న వామపక్షాలు, ఇతర పార్టీల నాయకులు

ఎస్ఐఆర్‌ను

నిలిపేయండి

- సిఇఓకు వామపక్ష, ఇతర పార్టీల వినతి
- నోటిఫికేషన్ లేకుండా అమలు రాజ్యాంగ విరుద్ధం
- అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను నిలిపేయాలని వామపక్ష పార్టీలతో పాటు, వివిధ ఇతర రాజకీయ పార్టీలు సిఇఓ వివేక్‌యాదవ్‌కు వినతిపత్రం సమర్పించాయి. ఈ మేరకు ఆ పార్టీల నేతలు సిఇఓను గురువారం కలిసి వినతిపత్రం అందచేశాయి. సిఇఓను కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, వైసిపి నాయకులు మల్లాది విష్ణు, కాంగ్రెస్ నాయకులు మస్తాన్‌వలీ, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు డి.హరినాథ్, సిపిఐఎంఎల్ న్యూడెమెక్రసీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణ, ఎంసిపిఐయు నాయకులు ఖాదర్‌భాషా, ఆర్ఎస్‌పి నాయకులు జానకిరాములు, ఎస్‌యుసిఐసి నాయకులు సుధీర్, జైభీమ్‌భారత్ పార్టీ నాయకులు సురేష్‌కుమార, విసికె నాయకులు విద్యాసాగర్ తదితరులు ఉన్నారు. ఈ వినతిపత్రంలో రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపేయాలని వారు కోరారు. ఇక్కడ ఎస్ఐఆర్‌ను అమలు చేయడం సరికాదని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం రాష్ట్రాన్ని ఇంకా నోటిఫై చేయలేదని, ఇప్పటికీ సుప్రీం కోర్టులో సబ్ జ్యుడీస్‌గా ఉందని తెలిపారు. ఎటువంటి నోటిఫికేషన్ జారీచేయకుండా పోలింగు బూత్‌స్థాయి వరకూ పరిపాలనా యంత్రాంగం చేపట్టిన సన్నాహాలు చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్రంలో ఎస్ఐఆర్ అమలు ప్రక్రియను నిలిపేయాలని కోరారు. దీనిపై వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిఇఓకు సమర్పించిన లేఖలో కోరారు. బీహార్‌లో ఎస్ఐఆర్ అమలు తీవ్ర వివాదానికి కారణమైందని తెలిపారు. పేదలు, వలస కార్మికులు, మైనార్టీ వర్గాలు ఇతర పాలకపార్టీలను వ్యతిరేకించేవారు ఓటు హక్కును కోల్పోయారని తెలిపారు. అదనంగా హర్యానా, కర్నాటక వంటి రాష్ట్రాల్లో లక్షలాది మందిని మోసపూరితంగా జాబితాలో చేర్చారని వెల్లడైనట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా బహిర్గతమైన కేసులపై కూడా ఎన్నికల కమిషన్ ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం దురదృష్టకరమని వివరించారు. ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారం మిగతా 5లో



రోదిస్తున్న బంధువులు

హిడ్మా, రాజక్క అంత్యక్రియలు పూర్తి

- భారీగా తరలివచ్చిన ఆదివాసీలు

చర్ల : ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా, ఆయన భార్య రాజక్కలకు గురువారం అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఛత్తీస్‌గడ్‌లో సుక్మా జిల్లాలోని వారి స్వగ్రామం పువర్తిలో ఈ అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతూ వారికి తుది వీడ్కోలు పలికారు. దశాబ్దాలుగా అడవుల్లో గడుపుతూ, మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అగ్రనేత అంత్యక్రియల నేపథ్యంలో ఆ ప్రాంతంలో భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించారు. గురువారం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మద్వి హిడ్మా, రాజక్క మృతదేహాలను పువర్తికి తరలించారు. హిడ్మా పార్థివ దేహాన్ని చూసిన తల్లి మాంజు, ఇతర బంధువులు.. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. హిడ్మాను చూసేందుకు వస్తున్న ఆదివాసీల రోదనలతో ఆ ప్రాంతం శోక సంద్రంగా కనిపించింది. భద్రతా బలగాలు భారీ ఎత్తున గ్రామంలో మోహరించినా, హిడ్మాను చూసేందుకు ఆదివాసీలు భారీగా తరలివచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.

24 నుంచి 'మీ కోసం.. రైతన్నా'

- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో సిఎం టెలికాన్ఫరెన్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వ్యవసాయంలో పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచ సూత్రాలతో వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతి రైతుకి, అతని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ఆయన గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'మీకోసం.. రైతన్నా' పేరుతో ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకూ కార్యక్రమాలు నిర్వహిస్తూ.., పంచ సూత్రాలపై రైతులతో పాటు పశు పోషకులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకందారులు, ఆక్వా, ఉద్యాన, పట్టు పరిశ్రమ రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల పరిధిలో శిక్షణా కార్యశాలలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు వ్యవసాయ గిట్టుబాటు అయ్యేలా అధునిక పద్ధతులతో పంటలకు మరింత విలువను జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. రైతు బజార్లలోను ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని సూచించారు.

ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతున్నారు

- ఎన్నికల కమిషన్ వ్యవహార శైలిపై ప్రముఖుల విమర్శ
- పలు ప్రజా సంఘాలు, వేదికల బహిరంగ ప్రకటన

న్యూఢిల్లీ : దేశ ప్రజాస్వామ్య చట్రంపై జరుగుతున్న వ్యవస్థాగత దాడికి భారత ఎన్నికల కమిషన్ బాధ్యురాలని పలువురు ప్రముఖులతోపాటు పలు పౌర గ్రూపులు, ప్రజా సంఘాలు విమర్శించాయి. ప్రజాస్వామ్య వ్యవస్థపై ఎన్నికల కమిషన్ 'రహస్యంగా, వ్యవస్థాగత దాడికి పాల్పడుతోందని ప్రముఖులు, పౌర సంఘాలతో కూడిన వేదిక హెచ్చరించింది. దీనివల్ల రాజకీయ రంగంలో ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని, డజనుకు పైగా రాష్ట్రాల్లో భయాందోళనలు తలెత్తుతున్నాయని పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, రాజకీయ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్, తుషార్ గాంధీ సహా పలువురు ప్రముఖులు, సంస్థలు ఒక బహిరంగ ప్రకటన విడుదల చేశారు.

తొలుత బీహార్‌లో అమలు చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై దుమారం నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వ్యవహార శైలిపై అనేక విమర్శలు తలెత్తాయి. ఎస్ఐఆర్ అనేది పాలనాపరమైన ప్రక్రియ



జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

కాదని, ప్రాథమికంగా ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు లక్షలాది మంది చట్టబద్ధమైన ఓటర్లకు ఓటు హక్కు లేకుండా చేసే సాధనమని పలువురు ప్రముఖులు విమర్శించారు. ఎస్ఐఆర్‌కు, 2003లో ప్రవేశపెట్టిన ఓటర్ల జాబితా సవరణ వ్యవస్థకు ఎలాంటి పోలిక లేదని రాజకీయ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. 'ప్రత్యేకమైన ఉద్దేశం'తోనే, బహుశా పాలక పార్టీల అభ్యర్థులకు లబ్ధి చేకూర్చేలానే ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు జరిగాయని దేశవ్యాప్తంగా గల ఎన్‌జిఓలు, ప్రముఖులు విడుదల చేసిన ఆ ప్రకటన పేర్కొంది. బీహార్ రాష్ట్రస్థాయిలో తలెత్తిన ఇబ్బందులకు సంఘీభావం ప్రకటిస్తూ, ఈ ఎన్నికల ఫలితాలను తిరస్కరించడంలో బీహార్ ప్రజలకు బాసటగా వుంటామని వారు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో, బీహార్ ఎస్ఐఆర్‌లోని అవకతవకల గురించి ఓట్ ఫర్ డెమోక్రసీ కూడా తన ప్రాథమిక విశ్లేషణను విడుదల చేసింది.

ఎస్ఐఆర్ ఫ్రేమ్‌వర్క్‌ను తీవ్రంగా నిరసించిన ప్రతిపక్షాలు ఆ ప్రక్రియ ద్వారా జరిగిన ఎన్నికల్లో పాల్గొనడం సరికాదని పేర్కొంది. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నికల కమిషన్ పౌర సమాజం నుండి అత్యంత తీవ్రమైన విమర్శలను ఎదుర్కొంటోందని ప్రజా సంస్థలు, సంఘాలు, ప్రముఖులు పేర్కొన్నారు. "ఎన్నికల కమిషన్ మొదటగా తన రాజ్యాంగపరమైన ఆదేశాలను విస్మరించిందని, రెండవది ఎన్నికల సమగ్రతకు రక్షణ కల్పించే సంస్థగా కాకుండా దాడి చేసే సంస్థగా మారిపోయిందని, ఇక మూడవది ప్రస్తుత నాయకత్వం పరిధిలో తన చట్టబద్ధతను కోల్పోయిందని" ఆ ప్రకటన విమర్శించింది.

నిష్పక్షపాతంగా వ్యవహరించే పారదర్శక కమిషన్ కోసం పనిచేస్తామని ఆ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసిన వారు ప్రతిన చేశారు. సంఘటిత ప్రచారం కూడా చేపడతామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను మరో 12 రాష్ట్రాల్లో ప్రారంభించడానికి రంగం సిద్ధమైందని సివిల్ సొసైటీ గ్రూపులు హెచ్చరించాయి. దీనివల్ల మరింత పెద్ద సంఖ్యలో ఓటర్లు తమ మిగతా 7లో

'కాశ్మీర్ టైమ్స్'పై ఎన్ఐఎ దాడులు

తుపాకీ, బుల్లెట్లు దొరికినట్లు ప్రకటన • మా గొంతుకను అణచివేసేందుకే సోదాలు : సంస్థ సంపాదకులు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ పోలీసుల ప్రత్యేక విభాగం జమ్ములోని 'కాశ్మీర్ టైమ్స్' వార్తాపత్రిక కార్యాలయంపై దాడులు నిర్వహించింది. రాష్ట్ర దర్యాప్తు సంస్థ (ఎస్ఐఎ) బృందం గురువారం ఉదయం 6 గంటల నుంచి పత్రిక కార్యాలయంలోని వివిధ విభాగాల్లో సోదాలు నిర్వహించింది. కార్యాలయంలో ఒక తుపాకీ, 14 ఖాళీ ఎకె సిరీస్ కేసులు, మూడు లైవ్ ఎకె రౌండ్లు, నాలుగు కాల్చిన బుల్లెట్లు, మూడు గ్రెనేడ్ సేఫ్టీ లివర్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐఎ ఒక ప్రకటనలో తెలిపింది. వేర్పాటువాదులు, దేశ వ్యతిరేక శక్తులతో కలిసి నేరపూరిత కుట్రలో పాల్గొన్నారన్న ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది. మేనేజర్ ఎస్ఐఎ కర్నీతో కార్యాలయం తెరిపించి, సోదాలు నిర్వహించామని తెలిపింది. ఆయనను జామ్వాల్‌లోని గాంధీనగర్ నివాసానికి తీసుకెళ్లి, దాదాపు రెండు గంటలసేపు సోదాలు చేసినట్లు పేర్కొంది.

మా గొంతుకను అణచివేయడమే : సంపాదకులు

తమ గొంతుకను అణచివేసేందుకే సంస్థ కార్యాలయంపై ఎస్ఐఎ దాడులు నిర్వహిస్తోందని కాశ్మీర్ టైమ్స్ సంపాదకులు ప్రబోధ్ జామ్వాల్, అనురాధ భాసిన్ విమర్శించారు. తమపై చేస్తున్న ఆరోపణలు "బెదిరించడానికి, చట్టబద్ధ హోదాను



తొలగించడానికి, చివరికి తమ గొంతుకలను అణచివేసేందుకు రూపొందించబడినవి" అని తెలిపారు. "మేము మౌనంగా ఉండం. మా బాధ్యతలను కొనసాగిస్తున్నందున మమ్మల్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. విమర్శనాత్మక గొంతుకలు అంతకంతకూ తగ్గిపోతున్న ఈ సమయంలో.. అధికారంలో ఉన్న వారికి నిజం చెప్పడానికి సిద్ధంగా ఉన్న కొన్ని స్వతంత్ర సంస్థల్లో మేము ఒకరిగా ఉన్నాం " అని జామ్వాల్, భాసిన్ సంయుక్తంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం నుంచి జమ్ములోని 'కాశ్మీర్ టైమ్స్' కార్యాలయంలో సోదాలు చేపడుతున్న ఎస్ఐఎ ఆ సంస్థ సంపాదకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. "దేశానికి విరుద్ధమైన కార్యకలాపాలు అనేవి నిరాధారమైన ఆరోపణలు. కాశ్మీర్ టైమ్స్‌పై సమన్వయంతో చేపట్టిన అణచివేత.. మమ్మల్ని నిశ్శబ్దం చేయడానికి మరో ప్రయ్నత్నం" అని సంపాదకులు పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడమంటే రాష్ట్ర విరుద్ధ కార్యకలాపాలు కాదని ఈ ప్రకటన పేర్కొంది. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి దృఢమైన, ప్రశ్నించే పత్రికా యంత్రాంగం అవసరమని పేర్కొంది. అధికారాన్ని జవాబుదారీగా ఉంచడం, అవినీతిని పరిశోధించడం, అణగారిన గొంతుకలను పెంచడం వంటి తమ పని దేశాన్ని బలోపేతం చేస్తాయని, అవి బలహీనపరచవని స్పష్టం చేశారు.అనురాధ తండ్రి వేద్ భాసిన్ వ్యవస్థాపక సంపాదకుడిగా వ్యవహరించిన 'కాశ్మీర్ టైమ్స్' 1954 నుంచి స్వతంత్ర జర్నలిజానికి ఒక స్తంభంగా నిలిచిందని, ఈ ప్రాంత విజయాలను, వైఫల్యాలను సమానంగా అందించిందని తెలిపారు. అణగారిన వర్గాలకు స్వరంగా మారామని, ఇతరులు మౌనంగా వున్నప్పుడు తాము కష్టమైన ప్రశ్నలను అడిగామని పేర్కొన్నారు. ఈ వేధింపులను వెంటనే ఆపాలని, నిరాధారమైన ఆరోపణలను వెనక్కు తీసుకోవాలని, రాజ్యాంగం హామీ అయిన మిగతా 7లో



బీహార్ సిఎంగా

నితీశ్ కుమార్

- పదోసారి ప్రమాణ స్వీకారం
- 19 మందికి క్యాబినెట్‌లో చోటు
- ప్రధాని మోడీ, అమిత్ షా, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు హాజరు

7



తరలివచ్చిన అభిమానులకు అభివాదం చేస్తున్న జగన్

నాంపల్లి సిబిఐ కోర్టుకు జగన్

- ఆరేళ్ల తర్వాత మళ్లీ హాజరు
- బేగంపేట విమానాశ్రయం వద్ద అభిమానుల కోలాహలం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

అక్రమాస్తుల కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గురువారం నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. కోర్టు అనుమతితో ఇటీవల విదేశీ పర్యటనకు వెళ్లివచ్చిన ఆయన వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. దీన్ని సిబిఐ తీవ్రంగా వ్యతిరేకించింది. అక్రమాస్తుల కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సిబిఐ వాదించింది. దీంతో, ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట జగన్ అటెండెన్స్ ఇచ్చారు. వ్యక్తిగత హాజరును న్యాయస్థానం రికార్డు చేశారు. కోర్టు ప్రక్రియ పూర్తి కావడంతో న్యాయవాదులతో కలిసి బయటకు వచ్చిన వైఎస్ జగన్ మిగతా 7లో

కేసులు ఎత్తేయండి..

- మంత్రి స్వామికి అగ్రిగోల్డ్ బాధితుల వినతి

ప్రజాశక్తి-టంగుటూరు (ప్రకాశం జిల్లా)

తమపై ఉన్న కేసులు ఎత్తివేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామికి అగ్రిగోల్డ్ బాధితులు వి మోజెస్, ఎ కోటేశ్వరరావు తదితరులు గురువారం సోషల్‌మీడియా ద్వారా విన్నవించారు. అగ్రిగోల్డ్ సంస్థ వల్ల తాము నిండా మునిగామని, తమకు డబ్బులు ఇప్పించాలని నిరసన వ్యక్తం చేసినందుకు ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో 37 మందిపై గతంలో కేసు పెట్టారన్నారు. ఈ కేసులో ఉన్న వారంతా చిన్న, సన్నకారు రైతులు, పేదవాళ్లేనని పేర్కొన్నారు. తమకు డబ్బులు చెల్లించకపోగా కోర్టుల చుట్టూ తిప్పడం వల్ల మానసికంగా ఆందోళన చెందుతున్నామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి తమపై ఉన్న కేసులను ఎత్తి వేయించి, తమకు రావలసిన డబ్బులు ఇప్పించాలని కోరారు.

బూటకపు ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ

- రైతు కూలీ సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరికొందరిని పోలీసులు పట్టుకుని కాల్చి చంపడాన్ని రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఝాన్సీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. బూటకపు ఎన్‌కౌంటర్లపై జ్యూడీషియల్ విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, విజయనగరంలలో పదుల సంఖ్యలో ఆదివాసీ ప్రజలను మావోయిస్టుల పేరుతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. ఈ దుర్మార్గపు చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల్లో భయోత్పాతాన్ని సృష్టించడాన్ని తప్పుబట్టారు. ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఈ మారణకాండ అసలు ఉద్దేశం మధ్య భారత దేశంలోని అపార ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమేనని చెప్పారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

విశాఖ ఉక్కుకు క్యాపిటివ్ మైన్స్ కేటాయించాలి

- ముఖ్యమంత్రికి సిపిఐ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిలిపివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. అలాగే విశాఖ ఉక్కుకు క్యాపిటివ్ మైన్స్‌తోపాటు అవసరమైన వనరులు కేటాయించి ప్రభుత్వ రంగంలోనే అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు గురువారం ఒక లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడు, కర్నాటక, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్‌లోని ఉక్కు పరిశ్రమలతోపాటు రాష్ట్రంలోని విశాఖ స్టీల్ ప్లాంట్‌ను విక్రయించాలని 2017-2020 మధ్య నిర్ణయం తీసుకుందని లేఖలో పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వ రంగంలోని ఉక్కు పరిశ్రమలను కాపాడుకునేందుకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, ప్రజలు ఏకోన్ముఖంగా పోరాటి, కేంద్రంపై ఒత్తిడి తేవడంతో ఆయా రాష్ట్రాల్లో పరిశ్రమల ప్రైవేటీకరణను విరమించుకున్నట్లు కేంద్రం అధికారికంగా ప్రకటించిందన్నారు. కానీ ఒక్క మన రాష్ట్రంలోని విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్రం చిన్న చూపుతో ఉందన్నారు. ఉక్కు పరిశ్రమపై ఇటీవల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పారిశ్రామికవేత్తలకు వేల కోట్లు రాయితీని కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి, విశాఖ ఉక్కును కాపాడేందుకు ఎందుకు ప్రయత్నించడం లేదని ప్రశ్నించారు.

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పారిశ్రామికాభివృద్ధి

- ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల శాఖ అధికారులు,జిల్లాల జనరల్ మేనేజర్లతో సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అనుసంధానం చేసి పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన చేయూతను అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు కాబోయే పరిశ్రమలపై అందరూ దృష్టి సారించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే కార్యక్రమాలపై అధికారులందరూ అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, డైరెక్టర్ శుభమ్ బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఎపి

అప్పటి వరకూ ఆపరేషన్ సంభవ్ : డిజిపి హరీష్ కుమార్ గుప్తా

ప్రజాశక్తి- రంపచోడవరం (అల్లూరి జిల్లా)

మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారేవరకూ ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డిజిపి హరీశ్ కుమార్ గుప్తా తెలిపారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్‌లోని మారేడుమిల్లి ఏజెన్సీలో రెండు రోజులపాటు ఎన్‌కౌంటర్లు జరిగి మావోయిస్టులు మృతి చెందిన నేపథ్యంలో ఆయన గురువారం రంపచోడవరానికి హెలికాప్టర్‌లో వచ్చారు. స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో దిగి అక్కడి నుండి నేరుగా రంపచోడవరం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో డిజిపి మాట్లాడుతూ 2026 మార్చి నాటికి రాష్ట్రాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తామన్నారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్ల సమయంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి గొప్ప విజయం సాధించారని, భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకూ గురి కావాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికైనా మావోయిస్టులు అడవులను విడిచి వస్తే వారికి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. లేకుంటే ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్‌కౌంటర్ల అనంతరం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను మీడియాకు డిజిపి చూపించారు.



మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలిస్తున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా

మావోయిస్టు నేత దేవ్‌జీతో సహా అందరినీ కోర్టులో హాజరుపరచాలి

- వామపక్ష పార్టీల ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రముఖ నేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా అరెస్టు చేసిన అందరినీ వెంటనే కోర్టులో హాజరుపరచాలని, ఎదురు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని వామపక్ష పార్టీలు డిమాండు చేశాయి. అడవులనూ, అటవీ సంపదలనూ బడా కార్పొరేట్లకు కట్టబెట్టే ఆపరేషన్ కగార్‌ను నిలిపేయాలని కోరారు. ఈ మేరకు గురువారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సిపిఎం (ఎంఎల్ - న్యూడెమొక్రసీ) నాయకులు పి.ప్రసాదు, ఎం.రామకృష్ణ, సిపిఐ (ఎంఎల్) నాయకులు జాస్తి కిషోర్‌బాబు, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు బి.బంగార్రావు, ఎస్‌యుసిఐసి నాయకులు బి.ఎస్.అమర్‌నాథ్, ఫార్వార్డ్‌బ్లాక్ నాయకులు పి.వి.సుందరరామరాజు, ఆర్ఎస్‌పి నాయకులు జానకిరాములు ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ఏజెన్సీలో జరిగిన వరస ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని డిమాండు చేశారు. హిడ్మాతో సహా ఈ ఎన్‌కౌంటర్లో మొత్తం 13 మంది మావోయిస్టులు మరణించారని, అటవీ ప్రాంతంలో ముందుగానే అదుపులోకి తీసుకుని తరువాత కాల్చి చంపారనే అనుమానాలు, సందేహాలు ఉన్నాయని తెలిపారు. వివిధ చోట్ల నిర్బంధించబడిన మావోయిస్టులు, వారి అనుయాయులను వెంటనే సంబంధిత న్యాయస్థానాల ముందుంచాలని కోరారు. ఇంతవరకూ అడవుల్లో దొరికిన వారిని అడవుల్లోనే ఎదురుకాల్పుల పేరిట కాల్చి చంపారని, ఇప్పుడు అడవుల నుండి బయటకు వచ్చినవారిని పట్టుకెళ్లి ఎదురుకాల్పుల పేరిట చంపుతున్నారని తెలిపారు. విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు సహజవనరులు, అటవీసంపద, భూమి, కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం మద్దతుతో మోడీ ప్రభుత్వం ఈ తరహా ఎదురుకాల్పుల ప్రక్రియకు మన రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మారుస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి నయాఫాసిస్టు నిర్బంధ విధానాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని పేర్కొన్నారు. మోడీ, షా ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ ఖగార్ దాదాపు ఏడాదికాలంగా అడవులను, ముఖ్యంగా దండకారణ్య ప్రాంతాన్ని రక్తసిక్తం చేస్తోందని పేర్కొన్నారు. విలువైన ఖనిజ సంపదతో కూడిన విశాలమైన అడవులను అంబానీ, ఆదానీ వంటి కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో ఆపరేషన్ ఖగార్ చేపట్టిందని తెలిపారు. దీన్ని అడ్డుకున్నారని భావించి మావోయిస్టు పార్టీ నాయకులతోపాటు వందలాదిమంది ఆదివాసీలను కాల్చిచంపుతోందని తెలిపారు. ఈ ఆపరేషన్ ఖగార్ వాస్తవ లక్ష్యం అటవీ సంపదతో సహా కోట్లాది ఎకరాల అడవులను కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా అప్పగించడమేనని వివరించారు. ఏడాదికాలంలోనే ఏడెనిమిది వందల మందిని కాల్చిచంపారని, అందులో ఆదివాసీల శాతం అధికంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా మహిళలశాఖ గణనీయంగా ఉందని, ఆఖరికి అడవుల నుండి పట్టణ ప్రాంతాలకు వచ్చి తలదాచుకున్న వారిని కూడా ప్రాణాలతో మిగలనివ్వడం లేదని వివరించారు. గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలు ఇందుకు నిదర్శమని, నవందరు 18,19 తేదీల్లో విజయవాడ, ఏలూరు వంటి నగరాల్లో సైతం ప్రాణభద్రత కోసం తలదాచుకున్న వారిని సజీవంగా బంధించారని, వారిని కోర్టుకు అప్పగించాలని కోరారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్దయర్శిగా ప్రచారం అవుతున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని కూడా అరెస్టు చేసినట్లు వార్తలు వస్తున్నాయని, తమ అదుపులో ఉన్నట్లు ఒకసారి, అలాంటిదేమీ లేదని మరొకసారి, ఎదురు కాల్పుల్లో మరణించారని ఇలా రకరకాల కథనాలు వస్తున్నాయని వివరించారు. ఆయనతోపాటు విజయవాడ, ఏలూరు వంటిచోట్ల అరెస్టు చేసిన అందరినీ వెంటనే కోర్టులో అప్పగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆపరేషన్ ఖగార్ పేరిట జరిగే మొత్తం ఎదురుకాల్పుల మీద ఉన్నత న్యాయస్థానంతో సమగ్ర విచారణ జరపాలని, ఆదివాసీ ప్రజలను నిర్వాసితులను చేసే విధానాలను విరమించుకోవాలని, ఖగార్‌ను వెంటనే ఆపాలని వారు డిమాండు చేశారు.

టెక్ శంకర్, దేవ్ మృతదేహాలకు పోస్టుమార్టం

కడసారి చూపునకు మావోయిస్టుల కుటుంబీకులు పడిగాపులు

ప్రజాశక్తి- రంపచోడవరం (అల్లూరి జిల్లా)

మారేడుమిల్లి ఏజెన్సీలో మంగళ, బుధవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మృతి చెందిన మావోయిస్టుల్లో ఇప్పటికే హిడ్మా, రాజే మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తవగా గురువారం రాత్రికి టెక్ శంకర్, మహిళా మావోయిస్టు దేవ్ మృతదేహాలకు రంపచోడవరం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. దీంతో, 13 మంది మావోయిస్టులకుగాను నలుగురి పోస్టుమార్టం పూర్తయినట్టయింది. మిగతావారి పోస్టుమార్టం శుక్రవారం జరిగే అవకాశముంది. తమవారిని కడసారి చూసేందుకు మావోయిస్టుల కుటుంబీకులు ఆస్పత్రి వద్ద పడిగాపులు కాస్తున్నారు. తమ వారు మృతి చెందిన విషయం మీడియా ద్వారా తెలుసుకుని టెక్ శంకర్, కమలేష్, జ్యోతి బంధువులు రంపచోడవరం ఆస్పత్రికి చేరుకున్నారు. వారంతా కన్నీరుమున్నీరయ్యారు. వారి నుంచి పోలీసులు వివరాలు సేకరించారు. టెక్ శంకర్ కుటుంబీకులు యువరాజు, స్వాములు, అజయ్ మీడియాతో మాట్లాడుతూ టెక్ శంకర్ చిన్నతనంలోనే మావోయిస్టు ఉద్యమానికి ఆకర్షితుడై దళంలో చేరాడని, 30 ఏళ్ల నుంచి ఇంటికి రాలేదని తెలిపారు. తమ బాబాయ్ ఎలా ఉంటాడో కూడా తనకు తెలియదని అజయ్ కన్నీటిపర్యంతమయ్యారు. ఆయనది బూటకపు ఎన్‌కౌంటర్‌లా ఉందని అనుమానం వ్యక్తం చేశాడు.

కమలేష్ సోదరుడు లాలు మాట్లాడుతూ కమలేష్ దళంలో చేరి ఐదు సంవత్సరాలవుతోందని తెలిపాడు. మహిళా మావోయిస్టు జ్యోతి బంధువులు మాట్లాడుతూ జ్యోతి మృతదేహానికి త్వరగా పోస్టుమార్టం నిర్వహించి తమకు అప్పగించాలని కోరారు. అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజమ్మ మాట్లాడుతూ పథకం ప్రకారం చేసిన బూటకపు ఎన్‌కౌంటర్లు అని ఆరోపించారు. లొంగిపోవడానికి వచ్చిన వారిని ప్రభుత్వాలు హత్యలు చేయడం సరికాదన్నారు.

24 నాటికి వాయుగుండం

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఈ నెల 22వ తేదీన ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉందని, ఇది పశ్చిమ - వాయువ్య దిశగా కదులుతూ ఈ నెల 24వ తేదీ నాటికి వాయుగుండంగా బలపడే అకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడిచింది.

వాయుగుండం పశ్చిమ - వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని గురువారం ఒక ప్రకటన పేర్కొంది. దీని ప్రభావంతో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకూ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరి కోతల నేపథ్యంలో రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకువాలని, పండిన ధాన్యాన్ని వర్షాలకు తడవకుండా ఉండే విధంగా జాగ్రత్త చేసుకోవాలని సూచించింది. ప్రజలు సమాచారం, అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోకి కంట్రోల్ రూమ్ ట్రోల్ ఫ్రీ నంబరు 112, 1070, 18004250101 నంబర్లను సంప్రదించాలని కోరింది. రేపు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

- రాష్ట్ర వ్యాప్తంగా కదంతొక్కిన నిర్మాణరంగ కార్మికులు

ప్రజాశక్తి- యంత్రాంగం

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, తమకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ నిర్మాణరంగ కార్మికులు గురువారం కదంతొక్కారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నా చేశారు. 1,214 మెమో రద్దు చేయాలని, పెండింగ్ క్లెయిమ్‌లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నాలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీను, కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు కాక భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్ సగిలికి వినతిపత్రం అందించారు. పార్వతీపురం కలెక్టరేట్ వద్ద ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.గౌరీశ్వరరావు, పి.రాము మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ కె.హేమలతకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.రమణారావు, వై.మన్మధరావు పాల్గొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు, ప్రధాన కార్యదర్శి నారపల్లి రమణారావు మాట్లాడారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నాలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.రమేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేసిన వేల కోట్ల రూపాయల సెస్సును కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా సూపర్ సిక్స్ పథకాలకు మళ్లించాలనే కుట్రతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును పునరుద్ధరించకుండా మోసపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ధర్నాకు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.రామారావు అధ్యక్షత వహించారు. అనంతరం డిఆర్ఓ బి.చినఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నాలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ నరసింహులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కాజా బాషా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు మాట్లాడుతూ పెండింగ్ క్లైములను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నెల్లూరులోని జిల్లా లేబర్ కమిషనర్ (డిసిఎల్) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి ర్యాలీగా వచ్చి ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం అక్కడ నిర్వహించిన ధర్నాలో సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాం నుంచి తమ రంగం ఎటువంటి సంక్షేమ పథకాలకూ నోచుకోలేదన్నారు. తిరుపతి కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పది లక్షలు దాటి భవన నిర్మాణం చేపట్టే భవన నిర్మాణదారుల నుండి ప్రభుత్వం సెస్ వసూలు చేస్తుందని, అలా వసూలు చేసిన దాదాపు రూ.3 వేల కోట్ల రూపాయలు సంక్షేమ నిధిగా బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో ఉండేదని తెలిపారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం చంద్రన్న బీమా పేరుతో ఈ నిధులను దారి మళ్లించిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కూడా ఇదే బాటలో నవరత్నాల పథకాలకు భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించిందన్నారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మునిరాజా, కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.



నెల్లూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నిర్మాణ రంగ కార్మికులు

బాలిక వివాహం కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరుకు సమీపంలోని తురకపాలెం గ్రామంలో 13 ఏళ్ల బాలికను వివాహం చేసుకున్న యువకుడిని, అతని తల్లిదండ్రులను అరెస్టు చేసినట్టు డిఎస్‌పి భానోదయ గురువారం మీడియాకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తురకపాలెంలో ఈ ఏడాది మే తొమ్మిదిన తనకు వివాహం జరిగినట్టు మైనర్ బాలిక నుంచి చైల్డ్ వెల్ఫేర్, ప్రొటెక్షన్ వారికి ఈ నెల ఎనిమిదిన ఫిర్యాదు అందింది. దీని ఆధారంగా తురకపాలెం పంచాయతీ కార్యదర్శి నక్కా నాగ బ్రహ్మంనాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తురకపాలేనికి చెందిన కొరివి దానియేలు (26) 13 ఏళ్ల బాలికను మాయ చేసి బలవంతంగా వివాహం చేసుకున్నారు. అతని తల్లిదండ్రులు నిర్మల, కోటయ్య సహకరించారు. వీరి ముగ్గురినీ అరెస్టు చేసినట్టు డిఎస్‌పి భానోదయ తెలిపారు. బాలిక తండ్రి ఐదేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, అప్పటి నుంచి బాలిక ఆమె తల్లి, మిగిలిన తోబుట్టువులతో కలిసి పెదకాకానిలో అమ్మమ్మ వద్ద ఉంటోందని చెప్పారు. తండ్రి స్వగ్రామమైన కొర్నెపాడులో తండ్రికి వచ్చే ఆస్తి ఇవ్వడానికి 13 ఏళ్ల బాలికను తమ కుమారుడుకి ఇచ్చి వివాహం చేయాలని మేనత్త, ఆమె భర్త ఒత్తిడి చేశారు. బాధితురాలి తల్లి వారి ఒత్తిడిని భరించలేక మేనత్త కొడుకుకి ఇచ్చి తురకపాలెంలో తన కుమార్తెకు వివాహం జరిపించారు. ఈ కేసులో బాలిక భర్తను, అతని తల్లిదండ్రులను అరెస్టు చేసినట్టు డిఎస్‌పి తెలిపారు. మిగతా నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు.



కడప జిల్లాలో ధర్నా చేస్తున్న విఆర్‌ఎలు

విఆర్‌ఎలకు పేస్కేలు అమలు చేయాలి

- పలు జిల్లాల్లో ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ)కు పేస్కేలు అమలు చేయాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరుతూ విఆర్‌ఎల సంఘం, సిఐటియు ఆధ్వర్యాన రాష్ట్రంలో పలు జిల్లాలో గురువారం ధర్నాలు నిర్వహించారు. తహశీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. విజయనగరం, పార్వతీపురం జిల్లా కేంద్రాలతోపాటు కురుపాం తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. కార్యక్రమానికి సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు కె గురుమూర్తి, మన్యం జిల్లా కార్యదర్శి జి ఈశ్వరరావు, సిఐటియు జిల్లా కోశాధికారులు ఎ జగన్మోహనరావు, జి వెంకటరమణ హాజరయ్యారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద, విశాఖ జిల్లాలోని పద్మనాభం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అల్లూరి జిల్లాలోని విఆర్ పురం, అరకులోయ, హుకుంపేట తహశీల్దార్ల కార్యాలయాల వద్ద నిర్వహించారు. అన్నమయ్య జిల్లా చిట్వేలి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో విఆర్‌ఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొరముట్ల సుధాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా విఆర్‌ఎల సమస్య ఏ ఒక్కటీ పరిష్కారించలేదని అన్నారు. ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగలేదని తెలిపారు. రాష్ట్రంలో మంత్రులు, ముఖ్యమంత్రులు మారుతున్నారు గాని విఆర్‌ఎల కష్టాలు, సమస్యలు తీర్చేవారు కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ల మణి, నాయకులు ఎల్లారపు గురయ్య, బి సుబ్బరాయుడు, సంగటి, శంకరు, జె రమణ, జి నరేష్, మదన్ మోహన్, రామయ్య, పి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

12న కలక్టరేట్‌ల వద్ద అంగన్‌వాడీల నిరసనలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీ కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం పోరుబాటకు సిద్ధమయ్యారు. 2023లో డిసెంబర్ 12 నుంచి 42 రోజుల పాటు చేపట్టిన చారిత్రక సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమల్జేయకపోవడానికి నిరసనగా ఈ ఏడాది అదే రోజు (డిసెంబరు 12న) కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నారు. ఈ మేరకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ల నాయకులు పిలుపునిచ్చారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.సిహెచ్ సుప్రజ మాట్లాడుతూ.. సమ్మె సమయంలో అంగన్వాడీల నిరసన శిబిరానికి వచ్చిన టిడిపి నాయకులు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఇప్పటి వరకూ వేతన పెంపు ఊసే లేదన్నారు. ఈ నేపథ్యంలో సమ్మె ప్రారంభించి డిసెంబరు 12వ తేదీకి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత మాట్లాడుతూ.. గౌరవ వేతనాలు సంక్షేమ పథకాలు, యాప్‌లు సంఖ్య తగ్గించడం, కొత్త మొబైల్స్ ఇవ్వడం వంటి నాలుగు అంశాలపై గత కొంత కాలంగా సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు, అధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. 2జి మొబైల్స్ స్థానంలో కొత్త మొబైల్స్ ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చినా..నేటికి ఇవ్వలేదన్నారు. ఎపి ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఆర్.జ్యోతి మాట్లాడుతూ.. సాసా, ఆపార్, ఆభ, ఎఫ్ఆర్ఎస్ అంటూ రోజు కో యాప్‌ను తీసుకువస్తూ.. 2జిబి మొబైల్‌లో వివరాలు వంద శాతం పూర్తి చేయాలని ఒత్తిడి తేవడంతో అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పని భారం పెరుగుతోందన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, సంఘాల నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని తదితరులు కోరారు. ఈ కార్యక్రమంలో టి గజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కొల్లిపర మండలం దావులూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల

హాయ్ చెబితే వెంటనే ధాన్యం కొంటాం : మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం ఇస్తే సేవలు అందిస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. 73373-59375 నెంబర్‌ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు ఈ నెంబర్‌కు హాయ్ అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. తాడేపల్లి, కొల్లిపర, తెనాలి మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడారు. మొదట ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత... రైతు పేరును ధ్రువీకరించాల్సి ఉందన్నారు. అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాలని తెలిపారు. ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి మూడు ఆప్షన్లు ఇస్తారని, దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం సమయాన్ని సైతం నిర్ణయించుకోవాలని, ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ నమోదు చేయాలని వివరించారు. ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుందన్నారు. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి అమ్ముకోవచ్చని వివరించారు. ధాన్యంలో 17 శాతం తేమ కంటే ఎక్కువ ఉండరాదనే నిబంధన కేంద్రం పెట్టిందన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకొనివస్తే ధర బాగా వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ శ్రీవాస్తవ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా కుష్టువ్యాధుల సర్వే

- ప్రజారోగ్య డైరెక్టర్ పద్మావతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కుష్టువ్యాధుల గుర్తింపు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ప్రజారోగ్య డైరెక్టర్ కె పద్మావతి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గురువారం నాటికి 66,52,563 మందికి స్క్రీనింగ్ చేశామని ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో 5085 మందిని తదుపరి పరీక్షల కోసం వైద్యాధికారుల వద్దకు పంపినట్లు పేర్కొన్నారు. ఈ నెల 30 వరకు జరిగే ఇంటింటి సర్వేలో ఆశావర్కర్లు, మేల్ వాలంటీర్ తప్పనిసరిగా ఉదయం 7 నుంచి 9గంటల వరకు పాల్గొనాలని ఆదేశించారు. అనుమానిత కేసుల వివరాలను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పిహెచ్‌సి) వైద్య అధికారులకు పంపుతారని వెల్లడించారు. లక్షణాలు బయటపడగానే ఆ వ్యక్తి చుట్టుపక్కల ఉన్న 300 ఇళ్లను మరలా ఫోకల్ లెప్రసీ సర్వే చేస్తారని పేర్కొన్నారు.

దిక్కుతోచని శనగ రైతు

- జిల్లాలో పేరుకుపోయిన 14 లక్షల క్వింటాళ్ల నిల్వలు
- గిట్టుబాటు ధర రాక కోల్డ్‌స్టోరేజీలోనే.
- ఇతర దేశాల నుంచి దిగుమతుల ప్రభావం



ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

శనగ రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రెండేళ్లుగా 14 లక్షల క్వింటాళ్ల నిల్వలు పేరుకుపోయాయి. ధర పెరిగితే అమ్ముకుందామని కోల్ట్ స్టోరేజీల్లో పెట్టారు. ఎంతకాలం ఉంచుతారో చూద్దామంటూ వ్యాపారులు కొనకుండా దోబూచులాడుతున్నారు. ధర పెంచడం లేదు. గతేడాది క్వింటాలు ధర రూ.10 వేలు ఉండగా, ఇప్పుడు రూ.5,400కు పడిపోయింది. ఈ ధరకు అమ్మితే నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. మళ్లీ సీజన్ రానే వచ్చింది. శనగ సాగుపై రైతులు ఇప్పుడు సందిగ్ధంలో ఉన్నారు. గతేడాది పండించిన పంట అలాగే ఉండడంతో మళ్లీ పంట వేస్తే పరిస్థితి ఏమిటనే ఆందోళనలో పడ్డారు. ప్రకాశం జిల్లాలో లక్ష ఎకరాల్లోపైగా శనగ సాగు ఉంది. మిగతా పంటలతో పోలిస్తే పెట్టుబడి కొంత తక్కువ. కౌలు రైతులు కూడా శనగను సాగు చేస్తున్నారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా పదేళ్ల క్రితం రైతులను శనగ వైపు మళ్లించారు. కోస్తా మండలాలతోపాటు పశ్చిమ ప్రాంతంలోని గిద్దలూరు నియోజకవర్గంలోనూ శనగ విస్తారంగా సాగులో ఉంది. జిల్లాలో శనగ సాగుకు వాతావరణం కూడా అనుకూలం. పత్తికి ధరల్లేక దాన్ని వదిలేశారు. ఈ భూముల్లోనూ శనగ సాగు పెరిగింది. పొగాకు పంటకు ధరల్లేక గతంలో రైతులు ఆత్మహత్యల బాట పట్టారు. అప్పుడు దీనికి ప్రత్యామ్నాయంగా శనగ వేశారు. ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు ఇచ్చి రైతులను ప్రోత్సహించింది. దీంతో, శనగ సాగు అనేక జిల్లాల్లో గణనీయంగా పెరిగింది. దేశీయ అవసరాలు కూడా ఉన్నాయి. అయితే, అంతర్జాతీయ ఒప్పందాల్లో భాగంగా శనగ దిగుమతులపై సుంకాలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తేసింది. దీంతో, కెనడా, ఆస్ట్రేలియా దేశాల నుంచి లక్షల టన్నుల శనగలు దిగుమతి అవుతున్నాయి. దీంతో, రాష్ట్రాల్లో పండించే శనగల వినియోగం తగ్గింది. కొనడానికి వ్యాపారులు ముందుకు రావడం లేదు. రైతులు రోడ్లెక్కాక అప్పుడు ధరలు తగ్గించి మొక్కుబడిగా కొంత కొంటున్నారు. కోల్ట్‌స్టోరేజీల్లో పెడితే ఏడాదికి క్వింటాలు బరువు ఉండే బస్తాకు కనీసం రూ.150 చెల్లించాలి. రైతులకు ఇదొక భారం. ఇప్పుడు కొందరు రెండేళ్లుగా కూడా నిల్వ చేశారు. ఈ ఏడాది పండిన శనగలూ 80 శాతం నిల్వ ఉన్నాయి. రైతులను ఆదుకోవడానికి ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో టిడిపి అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించినా ఇప్పుడు దాని ఊసే లేదు. కనీసం రైతు భరోసా కేంద్రాల ద్వారానైనా ప్రభుత్వం కొనే పరిస్థితి లేదు.

సబ్సిడీ విత్తనాల కంటే తక్కువ ధర

రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై శనగ విత్తనాలు ఇస్తోంది. ఈ విత్తనాలను కాంట్రాక్టర్లు రైతుల నుంచి క్వింటాలు రూ.5,400కు సేకరించి స్వల్పంగా శుద్ధి చేసి ప్రభుత్వానికి రూ.7,900కు సరఫరా చేస్తున్నారు. వీటిని మళ్లీ వ్యవసాయ శాఖ 25 శాతం సబ్సిడీ ఇస్తూ రైతులకు రూ.5,850కు అమ్ముతోంది. రైతులకు ఇచ్చే సబ్సిడీ విత్తనాల ధర కంటే తక్కువగా పంట ధర ఉంది. కోల్ట్‌స్టోరేజీల్లో రైతులు నిల్వ చేసిన పంటనే కాంట్రాక్టర్లు కొనుగోలు చేసి తిరిగి ప్రభుత్వానికి సరఫరా చేస్తున్నారు.

క్వింటాలు రూ.10 వేలకు కొనాలి

జిల్లాలో నిల్వ ఉన్న శనగలను క్వింటాలు రూ.10 వేలకు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దిగుమతి సుంకాలు 30 శాతం పెంచాలి. సుంకాలు ఎత్తేయడంతో విదేశాల నుంచి అన్ని రకాల పప్పు ధాన్యాలూ దిగుమతి అవుతుండడంతో ఇక్కడ పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధరల్లేక రైతులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితికి ప్రభుత్వమే కారణం.

-జె.జయంతిబాబు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

'గ్లోబల్ హిందూ ఫౌండేషన్'కు విరాళాలివ్వొద్దు

- టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

ప్రజాశక్తి - తిరుమల

ఇటీవల కాలంలో విరాళాల విషయంలో యాత్రికులను కొన్ని సంస్థలు తప్పుదారి పట్టిస్తున్నాయని, ఇతర సంస్థలకు విరాళాలు ఇవ్వరాదని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు సూచించారు. టిటిడికి చెందిన సంస్థలు, శ్రీవారి హుండీకి మాత్రమే విరాళాలను అందించాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్లోబల్ హిందూ ఫౌండేషన్ పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు నవంబర్ 29న ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ విరాళాలు సేకరించేందుకు యాత్రికులను తప్పుదారి పట్టిస్తున్నారంటూ తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ విధమైన అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ముందు వెళ్తున్న లారీని ఢీకొన్న మరో లారీ

- క్లీనర్ మృతి, డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం



ముందు వెళ్తున్న లారీని వెనుక వస్తున్న మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వెనుక లారీలో ఉన్న క్లీనర్ మృతి చెందారు. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని వేగవరం సమీపంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ నుంచి హైదరాబాద్ వైపు ఆయిల్ ప్యాకెట్లతో లారీ బయలుదేరింది. ఆ లారీ వేగవరం గ్రామం సమీపానికి రాగానే ముందు వెళ్తున్న లారీ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుక లారీలో ఉన్న క్లీనర్ పోలిశెట్టి పుల్లయ్య (56) అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. క్లీనర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడిని కాకినాడవాసిగా పోలీసులు గుర్తించారు. ముందు వెళ్తున్న లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మృతిచెందిన గొర్రెల వద్ద రోదిస్తున్న కాపరి కుటుంబసభ్యులు

కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - వంగర (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా వంగర మండలం తలగాం గ్రామంలో గురువారం వీధికుక్కల దాడిలో 20 గొర్రె పిల్లలు మృత్యువాతపడ్డాయి. మరికొన్ని గొర్రెలకు గాయాలయ్యాయి. తలగాం గ్రామానికి చెందిన పుర్రబోను సింహాచలం తన గొర్రెలను గ్రామ సమీపంలో ఉన్న షెడ్‌లో పెట్టి గురువారం ఉదయం బయటకు వెళ్లారు. ఆ సమయంలో వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి 20 గొర్రె పిల్లలను చంపేశాయి. మరికొన్ని గొర్రెలకు గాయాలయ్యాయి. సుమారు రూ. రెండు లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత కాపరి వాపోయారు. సమాచారం తెలుసుకున్న పశుసంవర్ధకశాఖ సహాయకులు భాగ్యరాజు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన గొర్రెలకు వైద్య సేవలు అందించారు. ఈ సమాచారాన్ని మండల పశు సంవర్ధక శాఖాధికారికి తెలియజేశారు.



రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర హోంమంత్రి అనిత, దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ తదితరులు

తిరుచానూరు అమ్మవారిని దర్శించుకున్న ద్రౌపదిముర్ము

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల తిరుపతి, తిరుమల పర్యటనలో భాగంగా గురువారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. రోడ్డు మార్గంలో తిరుచానూరు వెళ్లి పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద వేదపండితులు పూర్ణకుంభతో ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ అనీల్‌కుమార్ సింఘాల్, అనంతపురం రేంజి డిఐజి షిమోషి, కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎస్‌పి ఎల్ సుబ్బరాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు స్వాగతం పలికినవారిలో ఉన్నారు. అనంతరం తిరుమలకు రాష్ట్రపతి బయల్దేరి వచ్చారు. తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహం వద్ద రాష్ట్రపతికి మంత్రి అనిత, టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు పనకబాక లక్ష్మి, జానకిదేవి, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకుని అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.



ప్రమాదానికి గురైన వంశీ ఫంక్షన్ హాల్ భవనం

విశాఖలో అగ్నిప్రమాదం

- రెండు కార్లు, ఆరు బైకులు దగ్ధం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఇసుకతోట - మద్దిలపాలెం కూడలి మధ్యలో ఉన్న వంశీ ఫంక్షన్ హాల్ భవనంలో గురువారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఐదంతస్తుల ఈ కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో మొదటగా మంటలు వ్యాపించాయి, ఆ తర్వాత పొగ దట్టంగా బేస్‌మెంట్‌ను చుట్టుముట్టింది. ఈ భవనంలోనే కార్ల షోరూమ్, స్పేర్ పార్ట్స్ దుకాణం, ఫంక్షన్ హాల్, అమ్యూజ్‌మెంట్ పార్క్ వంటి వాణిజ్య సంస్థలు ఉన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంటలను అదుపు చేశారు. వేగంగా స్పందించి సెల్లార్‌లోని పది కొత్త టాటా కార్లను, సిబ్బందికి చెందిన నాలుగు కార్లను సురక్షితంగా బయటకు తరలించారు. మంటల్లో రెండు కార్లు, ఆరు బైకులు దగ్ధమయ్యాయి. ఆస్తి నష్టం విలువను అధికారులు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు.



'ఛాయ్ రాస్తా' లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - కుప్పం

డ్వాక్రా మహిళల కోసం నెలకొల్పనున్న ఛాయ్ రాస్తా అవుట్ లెట్ లోగోను కుప్పంలో నారా భువనేశ్వరి ఆవిష్కరించారు. కుప్పంలో గురువారం ఆమె రెండో రోజు పర్యటించారు. రుచి, శుచి, నాణ్యత ప్రధానంగా కార్పొరేట్ తరహాలో కుప్పం డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) మద్దతుతో ముందుగా కుప్పంలో ఈ ఛాయ్ రాస్తా అవుట్ లెట్ ప్రారంభించనున్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహా సంకల్పంలో భాగంగా ఈ పట్టణాన్ని ఓ రోల్ మోడల్‌గా నిలపనున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. మహిళలు వ్యాపారవేత్తలుగా మారేందుకు ఇదొక చక్కటి అవకాశమని ఛాయ్ రాస్తా సిఇఒ మైకేల్ జోషి అన్నారు. కుప్పంతో పాటు చిత్తూరు, తిరుపతి, గుంటూరు జిల్లాల్లో త్వరలోనే ప్రారంభిస్తున్నట్టు ఛాయ్ రాస్తా డైరెక్టర్స్ పోలుదాసు కిరణ్, ఒంటిపులి పూర్ణచంద్ర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు.

సేవాహితం సత్యసాయి జీవనం

- కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఇతరులకు సేవ చేయడంతోనే సంతృప్తి లభిస్తుందంటూ సేవా మార్గాన్ని ప్రజలకు చాటి చెప్పిన మహనీయుడు శ్రీ సత్యసాయిబాబా అని కేంద్ర రోడ్లు, భవనాలు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు గురువారం ఆయన పుట్టపర్తికి విచ్చేశారు. ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు బిసి జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవితమ్మ, సత్యకుమార్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆర్‌జె రత్నాకర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుంచి నితిన్‌గడ్కారీ ప్రశాంతి నిలయం చేరుకుని సాయి కుల్వంత హాల్లో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సభలో గడ్కారీ ప్రసంగించారు.

బాబా బోధనలు సమాజానికి ఎంతో మేలు చేశాయన్నారు. ఆయన సేవలను చూస్తే ప్రతి ఒక్కరిలోనూ మరింత సేవా భావం పెరుగుతుందని వివరించారు. మంచి విద్య, సత్ప్రవర్తన ఇవి మనిషిని ఉత్తముడిగా తీర్చిదిద్దుతాయన్నారు. అటువంటి వాటిని బాబా తన బోధనల ద్వారా ప్రజలకు తెలియజేశారని పేర్కొన్నారు. "ఆకలితో ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికతను బోధించకండి. ముందుగా సేవ చేయండి," అన్న బాబా మాటలను ఆయన గుర్తు చేశారు. మంచి ఆలోచనలు సమాజాన్ని మార్చగలవన్నారు. విజ్ఞానాన్ని సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా సంపదగా మార్చగలిగితేనే పేదరికాన్ని నిర్మూలించవచ్చని అన్నారు.



సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

అదాని సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయండి

- వినతిచ్చినా మేయర్ జివిఎంసి కౌన్సిల్ అజెండాలో పెట్టకపోవడం దారుణం
- సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి గంగారావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖలోని పెదగంట్యాడ వద్ద అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణ ప్రతిపాదనను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ శుక్రవారం జరగనున్న జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో అజెండా పెట్టాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి గంగారావు కోరారు. ఈ మేరకు గురువారం జివిఎంసి మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అంశాన్ని అజెండాలో చేర్చాలంటూ గత నెల 6న తాను సిపిఐ ఫ్లోర్ లీడర్ స్టాలిన్‌తో కలిసి మేయర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. అయినప్పటికీ కౌన్సిల్ అజెండాలో ఈ అంశాన్ని చేర్చలేదని తెలిపారు. అదాని సిమెంట్ కంపెనీపై కొత్తగా అజెండా చేర్చకూడదని మేయర్ చెప్పారన్నారు. ఇలా ఎపి మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలను ఉల్లంఘించి మేయర్ మాట్లాడడం అత్యంత ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఎపి మున్సిపల్ కార్పొరేషన్ చట్టం - 1955లోని సెక్షన్ 87, 88, 122లను మేయర్ పరిశీలించాలని లేదా కమిషనర్ నుండి వివరణ తీసుకోవాలని మరోసారి గంగారావు విజ్ఞప్తి చేశారు. కౌన్సిల్‌లో ఏ పార్టీకి చెందిన సభ్యుడైనా కౌన్సిల్ సమావేశానికి మూడు రోజుల ముందు వరకూ అజెండాను ప్రతిపాదించవచ్చన్నారు. 25 లక్షల మంది విశాఖ పౌరులకు మేయర్ ప్రతినిధి అని, అజెండా పెట్టకూడదనే ఆయన నిర్ణయం అదాని సిమెంట్ కంపెనీని బలపర్చేదిగాను, గాజువాక, పెదగంట్యాడ ప్రాంత ప్రజలకు తీవ్ర ప్రమాదం చేకూర్చేదిగానూ ఉందని అన్నారు. అదాని సిమెంట్ ఫ్యాక్టరీతో జరిగే నష్టాన్ని, ఆ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికైనా మేయర్ విశాఖ ప్రజల పక్షాన నిలబడాలని కోరారు.



మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు

రూ.1400 కోట్ల అనిల్ ఆస్తులు జప్తు

- మనీలాండరింగ్‌పై ఇడి విచారణ వేగవంతం



న్యూఢిల్లీ : బ్యాంక్‌లను వేల కోట్లకు ముంచిన రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసులో భాగంగా తాజాగా రిలయన్స్ గ్రూప్‌నకు సంబంధించిన రూ.1,400 కోట్ల పైగా ఆస్తులను ఇడి అటాచ్ చేసింది. ఇప్పటికే రూ.7,500 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. తాజా చర్యలతో రూ.9,000 కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేసినట్లయ్యింది. ఇది వరకు జప్తు చేసిన వాటిలో ముంబయిలోని పాలిహిల్‌లో ఉన్న అనిల్ అంబానీ నివాసం, నవీ ముంబయిలోని ధీరూభాయ్ అంబానీ నాలెడ్జ్ సిటీలోని 132 ఎకరాల భూమి, ఢిల్లీ, చెన్నయ్, పూణె,, హైదరాబాద్ వంటి ఇతర నగరాల్లోని నివాస, వాణిజ్య ఆస్తులు ఉన్నాయి.

రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించాయి. ఈ కేసుకు సంబంధించి ఇటీవల ఇడి ముందు విచారణకు హాజరుకావాల్సిన అనిల్ అంబానీ డుమ్మా కొట్టారు. అనిల్ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సిబిఐ తొలుత దర్యాప్తు చేపట్టింది. ఈ సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జులైలో రిలయన్స్ గ్రూప్‌లోని 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడీ సోదాలు నిర్వహించింది.

రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్), రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్ఎల్) సంస్థల ద్వారా బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై ఇడి దర్యాప్తు చేస్తోంది. ఇడి విచారణ ఇంకా కొనసాగుతోంది. తాజాగా ఆస్తుల అటాచ్‌మెంట్‌పై రిలయన్స్ గ్రూప్ నుండి అధికారిక స్పందన రావాల్సి ఉంది.

మార్కెట్లోకి హోండా బోల్డ్ ఎలివేట్ ఎడివి ఎడిషన్



హైదరాబాద్ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌సిఐఎల్) స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యువి)లో హోండా ఎలివేట్ ఎడివి ఎడిషన్‌ను విడుదల చేసింది. గురువారం హైదరాబాద్‌లో దీనిని ఆ కంపెనీ మార్కెటింగ్, సేల్స్ వైస్ ప్రెసిడెంట్ కునాల్ బెహల్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కునాల్ మాట్లాడుతూ.. ఇందులో రెండు వేరియంట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఎంవి మోడల్ ప్రారంభ ధర రూ.15.29 లక్షలుగా, సివిటి ధరను రూ.16.46 లక్షలుగా నిర్ణయించామన్నారు. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో లభించే ఈ ఎస్‌యువిపై మూడు సంవత్సరాల అపరిమిత కిలోమీటర్ల వారంటీని ఇస్తున్నామన్నారు. దీనిని ఏడేళ్లకు పొడిగించుకోవచ్చని ఆయన తెలిపారు.

రూపాయి పతనం

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోయింది. గురువారం డాలర్‌తో రూపాయి మారకం విలువ 23 పైసలు కోల్పోయి 88.71కి పరిమితమయ్యింది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్లను మరింత తగ్గించొచ్చనే అంచనాలతో డాలర్ బలపడింది. దీంతో రూపాయి విలువ తగ్గింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.63 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.74 కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు విలువ 0.71 శాతం పెరిగి 63.96 డాలర్లుగా నమోదయ్యింది.

VALUE 360
Managing Brand Equity

ఐపిఒకు వాల్యూ 360 కమ్యూనికేషన్

- ఎన్ఎస్ఇ సూత్రప్రాయ ఆమోదం

న్యూఢిల్లీ: వాల్యూ 360 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ ఈక్విటీ షేర్లను ఎన్ఎస్ఇ ఎమర్జ్ ప్లాట్‌ఫారమ్‌పై లిస్టింగ్ చేయడానికి ఎన్ఎస్ఇ సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని ఆ సంస్థ తెలిపింది. కంపెనీ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) దాఖలు చేయగా ఎన్ఎస్ఇ సూత్రప్రాయంగా అనుమతించిందని వాల్యూ 360 కమ్యూనికేషన్ పేర్కొంది. తుది ఆమోదం అనేది కంపెనీ అందించే రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పి)పై ఆధారపడి ఉంటుంది. "మొత్తం నియంత్రణ ప్రక్రియలో ఇది ఒక విధానపరమైన అడుగు. వర్తించే మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సమ్మతి అవసరాలను నెరవేర్చడంపై మేము దృష్టి సారించాము," అని వాల్యూ 360 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ సిఎండి కునాల్ కిషోర్ పేర్కొన్నారు.

మార్కెట్లకు కొనుగోళ్ల మద్దతు

ముంబయి : ఫైనాన్షియల్, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్‌లు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచాయి. మరోవైపు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదురొచ్చనే అంచనాలు సూచీలకు కలిసి వచ్చాయి. ఈ నేపథ్యంలోనే గురువారం బిఎస్ఇ సెన్సెక్స్ 446 పాయింట్లు లేదా 0.52 శాతం పెరిగి 85,802కు చేరింది. నిఫ్టీ 139.50 పాయింట్లు లేదా 0.54 శాతం రాణించి 26,192.15 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఏషియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టైటాన్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు అధిక నష్టాలను చవిచూశాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.13 శాతం, 0.17 శాతం చొప్పున లాభపడ్డాయి.

ఆరేళ్లలో 5జి యూజర్లు 100 కోట్లకు చేరొచ్చు

- ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్ట్

న్యూఢిల్లీ : భారత్‌లో వచ్చే 2031 నాటికి 5జి వినియోగదారులు 100 కోట్లు దాటే అవకాశం ఉందని ప్రముఖ టెలికం సంస్థ ఎరిక్సన్ మొబిలిటీ నివేదిక వెల్లడించింది. 2025 ముగింపు నాటికి 39.4 కోట్లుకు చేరొచ్చని అంచనా వేసింది. ఇది మొత్తం మొబైల్ వినియోగదారుల్లోల్ల 32 శాతమని తెలిపింది. 2031 నాటికి నెలకు సగటున 65 జిబి ఉపయోగించే అవకాశం ఉంది. 2031 చివరి నాటికి ప్రపంచ వ్యాప్తంగా 640 కోట్ల 5జి వినియోగదారులున్నారని ఎరిక్సన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నితిన్ బన్సల్ పేర్కొన్నారు. 2030 నాటికి ప్రపంచ జనాభాలో 85 శాతం మందికి 5జిబి సేవలు అందుబాటులోకి వస్తాయని నివేదిక అంచనా వేసింది.

పుస్తక పఠనంతో విలువలు పెరుగుతాయి

- సిక్కోలు పుస్తక మహోత్సవం ఛైర్మన్ డాక్టర్ సుధీర్

ప్రజాశక్తి- అరసవల్లి (శ్రీకాకుళం జిల్లా)

పుస్తక మహోత్సవాలు వల్ల మానవీయత విలువలు పెంపొందుతాయని, పిల్లలతో పుస్తకాలను ఇంట్లో పెద్దవాళ్లే చదివించాలని సిక్కోలు పుస్తక మహోత్సవం చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ఎన్‌టిఆర్ స్కూల్ మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన కాళీపట్నం రామారావు సాహిత్యవేదికపై ముగింపు విజయోత్సవ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు సెల్ చూడడం హానికరమని, వారికి నేత్ర సమస్యలు వస్తాయని అన్నారు. ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ పది రోజులు కాళింగాంధ్ర చరిత్రపై కవులు, రచయతలు సమగ్రమైన విశ్లేషణలతో విశదీకరించారని తెలిపారు. సిక్కోలు పుస్తక కమిటీ కన్వీనర్ కె శ్రీనివాసు మాట్లాడుతూ పుస్తక మహోత్సవానికి అందరి సహకారం అమోఘమన్నారు. సాహిత్య సమావేశాల్లో 20 మంది ప్రముఖ రచయితలు రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. పది పుస్తకాలను పరిచయం చేశామని సాహిత్య కమిటీ కన్వీనర్ బాడాన శ్యామలరావు తెలిపారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి కె లక్ష్మయ్య మాట్లాడుతూ పుస్తకాలు కొనుగోలులో మంచి స్పందన వచ్చిందన్నారు. సుమారు రూ.13 లక్షలకుపైగా పుస్తకాలు కొనుగోలు చేశారని తెలిపారు. ఇదే తరహాలో ఈ నెల 25న పార్వతీపురం మన్యం జిల్లాలో, ఒంగోలులో పుస్తక మహోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబరులో విశాఖపట్నంలో, జనవరి మూడు నుంచి విజయవాడలో పుస్తక మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు గొంటి గిరిధర్ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహనా కార్యక్రమాలు, సైన్స్ ప్రయోగాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించి అబ్బురపరిచారని అన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక కన్వీనర్ సుధాకర్, ప్రకాష్, ప్రొఫెసర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు. సమావేశంలో నిర్వాహకులకు మెమెంటోలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల విజేతలకు, సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.



సభలో మాట్లాడుతున్న డాక్టర్ సుధీర్

మారుతి పరికరాల నెట్‌వర్క్ 1500 పాయింట్లకు విస్తరణ

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తన విడిభాగాలు, అనుబంధ పరికరాల పంపిణీ నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 1,500 టచ్‌పాయింట్‌లకు విస్తరించినట్లు ప్రకటించింది. ముంబయిలో ఈ నూతన పాయింట్‌ను ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి చ్ఛబ్ర, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కోసుకె హటొరి ప్రారంభించారని తెలిపింది.

సంపాదకీయం

ఈ పాపం ఎవరిది?

ఆడుతూ పాడుతూ, భవిష్యత్తు గురించి అందమైన కలలు కంటూ ఆనందంగా గడపాల్సిన తరుణం కౌమార, యవ్వన ప్రాయాలది. కానీ, అలాంటి దశలో బరువైన గమ్యాలు, తీవ్రమైన మానసిక ఒత్తిళ్లు, కల్పిత పోటీలు, పోలికలు; నీడలా వెంటాడే వివక్షలూ ... విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. గడచిన పదేళ్లలో విద్యార్థుల బలవన్మరణాలు 72 శాతం పెరగటం ఆందోళనకరం. అధికారిక లెక్కల ప్రకారమే- మనదేశంలో రోజుకు 38 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతుండడం మన విద్యావ్యవస్థలో నెలకొన్న విషాదకర పరిస్థితికి ఆనవాలు. మనది ఎంత అనారోగ్యకర సమాజమో చెప్పటానికి నిదర్శనం.

పాఠశాల స్థాయి నుంచి ఐఐటి వంటి ఉన్నత విద్యాసంస్థల వరకూ విద్యార్థులు పోటీ తాకిడికి విలవిల్లాడిపోతున్న దుస్థితి నేడు చుట్టూ ఆవరించి ఉంది. నెల్లూరు జిల్లా కృష్ణాపురం జవహర్ నవోదయ పాఠశాల విద్యార్థిని ప్రణీత (15) అవమానాలకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్టు వార్తలొచ్చాయి. ఈనెలలోనే విజయనగరం జిల్లాలో ఒక్కరోజే ముగ్గురు విద్యార్థులు వేర్వేరు చోట్ల బలవన్మరణాలకు పాల్పడ్డారు. 'చదువులో రాణించలేకపోతున్నాం. మీ ఆశలను నెరవేర్చలేకపోతున్నాం. క్షమించండి' అంటూ ఆఖరి మాటలు రాసి, విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్న విషాదాలు తరచూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చోటు చేసుకుంటున్నాయి. పిల్లలను కేవలం గెలుపు గుర్రాలుగా చూసే ఈ సమాజపు సంకుచిత, స్వార్థ స్వభావం కారణంగానే ఇలాంటి అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 2014 - 23 మధ్య దేశవ్యాప్తంగా లక్షా 9 వేల మంది విద్యార్థులు బలవంతంగా చనిపోయారంటే- ఈ దుస్థితి ఏ దశకు ఎగబాకిందో అర్థం చేసుకోవొచ్చు. ఐఐటి, వైద్య విద్యాసంస్థల్లోనూ మితిమీరిన ఒత్తిడి, సామాజిక వివక్షా విలువైన విద్యార్థుల ప్రాణాలను హరిస్తున్నాయి. 2005 - 24 మధ్య మనదేశపు అత్యుత్తమ విద్యాసంస్థలుగా చెప్పుకునే ఐఐటీల్లో 115 మంది విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఉసురు తీసుకున్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో సామాజిక వివక్ష కూడా కోరలు చాచి, బుసలు కొడుతోంది. 2016లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల ఆత్మహత్య పడగ విప్పిన కుల వివక్షకు పరాకాష్ట. 2014 - 21 మధ్య ఐఐటి, ఐఎంఎంలలో 122 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడితే- అందులో 41 మంది ఒబిసి, 24 మంది ఎస్సీ, ముగ్గురు ఎస్టీ సామాజిక తరగతులకు చెందినవారు కావటం గమనార్హం. అణగారిన తరగతుల నుంచి వెళ్లే విద్యార్థులకు అక్కడి పరిస్థితులు కొత్తగా ఉండడం, తగిన తోడ్పాటు, భరోసా దక్కక పోవటం పెద్ద సమస్యగా పరిణమిస్తోంది. ఢిల్లీ ఎయిమ్స్‌లో రిజర్వేషన్ల ద్వారా ప్రవేశం పొందిన వైద్య విద్యార్థులు వివక్షకు గురవుతున్నట్టు 2007లోనే థోరట్ కమిటీ నివేదించింది. అధ్యాపకులు వారిని విస్మరించటం, సహకరించకపోవటం, నిరుత్సాహానికి గురి చేయటం వంటి ఉదంతాలు తమ దృష్టికొచ్చాయని పేర్కొంది. విశాల భావాలతో విలసిల్లాల్సిన విద్యాసంస్థల్లో చాలాచోట్ల ఇటువంటి వివక్షాపూరిత ధోరణి ఇప్పటికీ కొనసాగుతోంది.

విద్యారంగంలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పెచ్చుపెరిగిన తరువాత అవాంఛనీయమైన పోటీ తీవ్రస్థాయిలో పెరిగింది. పిల్లల భవిష్యత్తు పేరిట తల్లిదండ్రులు లక్షలు వెచ్చించటం అనివార్యమైంది. చదువు మీద వెచ్చించే ప్రతి రూపాయీ మంచి ఫలితాన్ని తీసుకురావాలనే తాపత్రయం హెచ్చింది. దీంతో, ఇంటా, బయటా పిల్లలపై ఒత్తిడి వేలాడే కత్తిగా మారింది. మానసిక, శారీరక వికాసానికి తోడ్పడే ఆటలూ పాటలూ విద్యార్జనలో భాగం కాకుండా పోయాయి. వీటన్నింటి కారణంగా... నవ్వుతూ తుళ్లుతూ సాగాల్సిన పిల్లలు ఆశలను కోల్పోయి, ప్రాణాలను తీసుకునేంత నిరాశా నిస్పృహలకు గురవుతున్నారు.

అణచివేతతో కూడిన క్రమశిక్షణ, సామాజిక వివక్ష, నియంత్రణలు భవిష్యత్తును దయనీయంగా మార్చినప్పుడు ఆత్మహత్యలు ప్రబలుతాయన్నది ప్రఖ్యాత ఫ్రెంచి సామాజిక శాస్త్రవేత్త దుర్క్ హైమ్ నిర్ధారణ. శక్తికి, ఆసక్తికి తగిన విధంగా చదువు, ప్రతి పనికీ విలువ, జీవితం పట్ల ప్రేమ, అవాంఛనీయ పోటీ నివారణ వంటివి సమాజంలో నెలకొనాలి. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. విద్య, వైద్యం వంటి కీలకరంగాలను ప్రభుత్వమే నిర్వహించటం ద్వారా అనవసర పోటీకి చెల్లు చీటీ రాయాలి. కులం, మతం, ప్రాంతం, భాష పేరిట వివక్షను ప్రదర్శించే సంకుచిత తత్వాలకు చరమగీతం పాడాలి. ముఖ్యంగా విద్యార్థులకు చదువు జీవన నైపుణ్యాలను నేర్పాలి, గెలిస్తే ఉప్పొంగిపోయే; వెనకబడితే కృంగి కృశించి పోయే నిరర్థక పోటీని కాదు!

మహనీయుల మాట




తల్లులు అందించే స్ఫూర్తి, వారి ప్రేమ, త్యాగాలపైనే దేశం గొప్పదనం ఆధారపడి ఉంటుంది.

- సరోజినీ నాయుడు,
కవయిత్రి.

అమెరికా అంటే ట్రంప్ ఒక్కడే కాదు


అంతర్జాతీయం



ఇంటి అద్దెలు పెరగకుండా చూడడం, అర్హులకు 2,00,000 నివాస గృహాలు కట్టించడం, 2030 నాటికి కనీస వేతనాన్ని గంటకు 30 డాలర్లకు పెంచేలా చూడడం మమ్దానీ ఇచ్చిన హామీలలో వున్నాయి. అలాగే న్యూయార్క్ సిటీ యూనివర్శిటీలో ఫీజులు లేకుండా చూస్తానని, ఒక మిలియన్ డాలర్ల కంటే అధిక ఆదాయంగల వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలపై పన్నులు పెంచడం ద్వారా వచ్చే ఆదాయంతో ఈ ప్రజాహిత పథకాలను అమలు చేస్తానని ప్రకటించాడు. దీంతో మమ్దానీని కమ్యూనిస్టుగా అభివర్ణిస్తూ అతన్ని ఓడించమని ట్రంప్ పిలుపునిచ్చాడు. సామాజిక న్యాయం కోసం ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొన్నవారి మీద 'కమ్యూనిస్టులు' అని ముద్ర వేసి వారిని వెంటాడి వేధించడం, అక్రమంగా నిర్బంధించడం అనేది మెకార్థీ హయాంలో 1940-50వ దశకాల్లో పెద్ద ఎత్తున సాగింది. ఇవాళ మన దేశంలో కూడా దోపిడికి, పీడనకు, అణిచివేతకు గురయ్యేవారి పక్షాన గళం విప్పిన వారందరినీ 'అర్బన్ నక్సల్స్'గా మితవాద, మతతత్వ శక్తులు ముద్ర వెయ్యడం ఈ కోవకు చెందినదే.

'అమెరికాకు పూర్వ వైభవం' తీసుకువస్తాను అన్న జాతీయవాద నినాదంతో అధికారంలోకి వచ్చిన 'డొనాల్డ్ ట్రంప్' పాలన వర్గ వైరుధ్యాలతో కూడుకుని, నయా ఉదార విధానాలను మరింత దూకుడుగా అమలు చేసే దిశగా కొనసాగుతున్నది. ప్రభుత్వ వ్యయంలో భారీ కోతలు, ఫెడరల్ విభాగాల్లో ఉద్యోగుల తొలగింపులు, విభాగాల మూసివేతల ద్వారా ట్రంప్ అధ్యక్షతన అమెరికన్ అధికార యంత్రాంగం కార్మికవర్గ ప్రయోజనాలను పణంగా పెట్టి బడా బూర్జువా వర్గానికి లబ్ధి చేకూర్చడంలో తరించిపోతున్నది. తద్వారా, పెట్టుబడిదారీ పాలనపై వున్న శాస్త్రీయ విమర్శ సరైనవని రుజువు చేస్తుంది.

ప్రభుత్వ వ్యయంలో ఎక్కడెక్కడ ఏ మేరకు కోతలు విధించవచ్చో సిఫార్సు చెయ్యడానికి ఏకంగా 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ'ని (ప్రభుత్వ పని సామర్థ్యాన్ని పెంపొందించే విభాగం) ట్రంప్ నెలకొల్పాడు. ఈ విభాగం ప్రజా సంక్షేమం, మానవీయ సాయం, నియంత్రణలను పర్యవేక్షించే యు.ఎస్.ఎయిడ్, వినియోగదారుల ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణా బోర్డు వంటి విభాగాలకు కేటాయించే నిధుల్లో భారీగా కోతలు విధించింది. 2025 తొలి నాళ్ళలోనే దాదాపు 10,000 మంది ఫెడరల్ ఉద్యోగులను తొలగించింది. ఈ చర్యల మూలంగా అట్టడుగు స్థాయి ఉద్యోగులు తీవ్రంగా దెబ్బతిన్నారు. 'పెట్టుబడి సంచయానికి తోడ్పడని రాజ్య విధానాలను బలిపెట్టడానికి పాలకవర్గాలు ఏ మాత్రం వెనుదీయవు' అన్న కారల్ మార్క్స్ వ్యాఖ్యానాన్ని అమెరికన్ పాలక వర్గాలు సరైనదని నిరూపించాయి. పై చర్యల మూలంగా 160 బిలియన్ డాలర్ల ప్రభుత్వ వ్యయాన్ని ఆదా చేశామని ట్రంప్ అధికార యంత్రాంగం గొప్పలు పోతున్నది. కానీ ఉద్యోగుల తొలగింపు, నిర్వహణా విభాగాల మార్పులు, ప్రజా సంక్షేమంలో కోతల మూలంగా వాటిల్లిన నష్టం లెక్కకు అందనిది. ప్రభుత్వ హయాంలో ఆదా అనేది లెక్కలను తొత్తడం తప్ప మరొకటి కాదని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. 'పొదుపు చర్యల' పేరిట నయా ఉదారవాద విధానాలు పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభ భారాన్ని కార్మిక వర్గం మీదకు నెట్టేస్తాయి. కార్మికవర్గ ఉమ్మడి బేరసారాల శక్తిని, ఆరోగ్యాన్ని, సామాజిక సంక్షేమ పథకాలను దెబ్బతీస్తాయి. పెట్టుబడి సంస్థాగత హింసోన్మాదానికి ప్రతిరూపమే ఈ చర్యలు.



యం.ఎ. బేబీ

ట్రంప్ అధికార యంత్రాంగం, 'ప్రభుత్వ పని తీరు సామర్థ్యం పెంపు విభాగం'...ప్రజా సంక్షేమం, మానవీయ సాయం, వినియోగదారుల ఆర్థిక ప్రయోజనాల సంరక్షణా విభాగాలను కుదించడానికో, రద్దు చెయ్యడానికో నడుం బిగించాయి. 'రాజ్యం-విప్లవం'లో లెనిన్ ప్రతిపాదిత సిద్ధాంతం చెప్పేది కూడా ఇదే-"పెట్టుబడిదారీ రాజ్యాలు ఆర్థిక సంక్షోభాన్ని చవిచూసినప్పుడల్లా పున:పంపిణీకి సంబంధించిన కార్యక్రమాలను కుదించో లేక రద్దు చేసో పెట్టుబడిదారీ కులీన వర్గాధికారాన్ని మరింత బలోపేతం చేస్తాయి". పని సామర్థ్యాన్ని పెంపొందించే పేరిట అమెరికన్ పర్సనల్ మేనేజ్‌మెంట్ విభాగం వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను ఇంటికి సాగనంపింది. పైస్థాయి ఉద్యోగులు, విభాగాధిపతులు మాత్రం 'ప్రోత్సాహకాల' పేరిట దండుకోవడానికి నిధులు మిగుల్చుకున్నది. ఆర్థిక సంక్షోభం ఎదురైనప్పుడల్లా పెట్టుబడిదారీ ఎజెండా ఎలా నడుస్తుందనేదానికి ఇది ఒక తాజా ఉదాహరణ.

2025 అక్టోబరు 1 నుండి అమెరికన్ ఫెడరల్ ప్రభుత్వం మూసివేత (షట్‌డౌన్)కు గురయ్యింది. 2026 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన బడ్జెట్ అమెరికన్ కాంగ్రెస్ (చట్టసభ) ఆమోదం పొందకపోవడం మూలంగా ఫెడరల్ ప్రభుత్వం మూత పడాల్సిన పరిస్థితి ఎదురయింది. అమెరికా చరిత్రలోనే ఇది దీర్ఘకాలంపాటు సాగిన ప్రభుత్వ మూసివేత. ఈ షటడౌన్ మూలంగా ఫెడరల్ ప్రభుత్వం వివిధ విభాగాలకు, రాష్ట్రాలకు చెల్లించాల్సిన నిధులు, గ్రాంట్లు, రుణాలు అన్నీ స్థంభించిపోయాయి. దాంతో బీమా సౌకర్యం ద్వారా ఆరోగ్య సేవలు, ప్రజలకు అందాల్సిన సంక్షేమ నిధులు నిలిచిపోయి లక్షలాది కార్మిక కుటుంబాలు ఇక్కట్ల పాలయ్యాయి. రాజ్యం సంపద కొమ్ము కాస్తూ ప్రజల పట్ల తన బాధ్యతలను విస్మరించే 'బూర్జువా నియంతృత్వానికి' కొనసాగింపే ఈ చర్య.

ట్రంప్ విధానాలు సంప్రదాయ మితవాద పోకడలతో (టారిఫ్‌ల మోత, సంక్షేమంలో కోత, సంపన్నులకు పన్నుల తగ్గింపు) పాటు ప్రైవేటు రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంపొందించే 'రాజ్య పెట్టుబడిదారీ విధానానికి' నకలు వంటివి. రక్షిత విధానాలు అవలంబిస్తున్నానని ట్రంప్ గొప్పలు పోతున్నాడుగానీ వాస్తవానికి వీటి మూలంగా కార్మిక వర్గానికి ఒనగూడే ప్రయోజనం ఏమీ ఉండదు. అంతిమంగా ఇవి ద్రవ్య పెట్టుబడి అధిపత్యాన్ని బలోపేతం చేస్తాయి. బడా కార్పొరేట్లకు ప్రభుత్వ పెట్టుబడులు సమకూరుతాయి. అమెరికన్ కార్పొరేట్ల విధేయతను చాటిచెప్పుకోవడానికి, రాజకీయ, ఆర్థిక నియంత్రణను బలోపేతం చేసుకోవడానికి ట్రంప్ దూకుడుగా ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ రెండూ కూడా బూర్జువా రాజ్యాన్ని బహిరంగంగా పెట్టుబడిదారుల ప్రయోజనానికి ఉపకరించే సాధనంగా మార్చడమే. తద్వారా, ప్రజలు ఇచ్చిన ప్రజాస్వామిక తీర్పును ట్రంప్ అపహాస్యం చేస్తున్నాడు. పొదుపు చర్యలు, ఉద్యోగుల కుదింపు, రాజ్యం ప్రోద్బలంతో కార్పొరేట్ రంగాన్ని మరింత బలోపేతం చేసే ప్రయత్నాలూ కార్మికవర్గ ప్రయోజనాలకు, ప్రజాస్వామిక స్ఫూర్తికి గొడ్డలి పెట్టు వంటివి. ఇవి కేవలం పెట్టుబడిదారీ ప్రయోజనాలను నెరవేర్చడానికి ఉద్దేశించినవే.

అమెరికాలో నెలకొని ఉన్న ఈ సామాజిక, ఆర్థిక, రాజకీయ సంక్షోభాల నేపథ్యంలో న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలు జరిగాయి. 'డెమోక్రటిక్ పార్టీకి చెందిన సోషలిస్టునని స్వయంగా ప్రకటించుకున్న జోహ్రాన్ మామ్దానీ ఈ ఎన్నికలలో పోటీ చేస్తూ ఆర్థిక న్యాయం, ఇంటి అద్దెలు అందుబాటులోకి తీసుకురావడం వంటి ప్రగతిశీల సంస్కరణలు అమలు చేస్తానని వాగ్దానం చేశాడు. ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలందరికీ ఉచిత వైద్యం, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం, ప్రభుత్వం తరఫున నిత్యావసర సరుకుల దుకాణాలు నిర్వహించడం, ఆహార పదార్థాల ధరల తగ్గింపు తన తొలి ప్రాధాన్యతలుగా ఉంటాయని ప్రచారం చేశాడు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి హత్యాకాండను బాహాటంగానే విమర్శించాడు. ఇంటి అద్దెలు పెరగకుండా చూడడం, అర్హులకు 2,00,000 నివాస గృహాలు కట్టించడం, 2030 నాటికి కనీస వేతనాన్ని గంటకు 30 డాలర్లకు పెంచేలా చూడడం మమ్దానీ ఇచ్చిన హామీలలో వున్నాయి.

అలాగే న్యూయార్క్ సిటీ యూనివర్శిటీలో ఫీజులు లేకుండా చూస్తానని, ఒక మిలియన్ డాలర్ల కంటే అధిక ఆదాయంగల వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలపై పన్నులు పెంచడం ద్వారా వచ్చే ఆదాయంతో ఈ ప్రజాహిత పథకాలను అమలు చేస్తానని ప్రకటించాడు. దీంతో మమ్దానీని కమ్యూనిస్టుగా అభివర్ణిస్తూ అతన్ని ఓడించమని ట్రంప్ పిలుపునిచ్చాడు. సామాజిక న్యాయం కోసం ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొన్నవారి మీద 'కమ్యూనిస్టులు' అని ముద్ర వేసి వారిని వెంటాడి వేధించడం, అక్రమంగా నిర్బంధించడం అనేది మెకార్థీ హయాంలో 1940-50వ దశకాల్లో పెద్ద ఎత్తున సాగింది. ఇవాళ మన దేశంలో కూడా దోపిడికి, పీడనకు, అణిచివేతకు గురయ్యేవారి పక్షాన గళం విప్పిన వారందరినీ 'అర్బన్ నక్సల్స్'గా మితవాద, మతతత్వ శక్తులు ముద్ర వెయ్యడం ఈ కోవకు చెందినదే.

ఎన్నికల ప్రచారంలో ప్రజోపయోగమైన పథకాలతో పాటు, ప్రగతిశీలమైన వాగ్దానాలు చేసిన మమ్దానీ అధికారం చేపట్టాక తన మాట నిలబెట్టుకుంటాడా అని కొంతమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డెమోక్రటిక్ పార్టీలోని సోషలిస్టులు గతంలో తాము చేసిన వాగ్దానాలను అమలు చెయ్యడంలో విఫలమై చివరికి అమెరికన్ సామ్రాజ్యవాదం రుద్దిన ఎజెండాకు లొంగిపోయిన చరిత్ర ఉన్నది. బెర్నీ సాండర్స్, అలెగ్జాండ్రియా అకేషియో కోర్టెజ్‌లు ఇందుకు తాజా ఉదాహరణ. తీవ్రమైన విమర్శలు ఎదుర్కొన్నాకగానీ సాండర్స్ గాజాలో సాగుతున్నది జాతి హత్యాకాండ అని ప్రకటించడానికి సిద్ధపడలేదు. అలాగే ఇజ్రాయిల్‌కు సైనిక సాయం అందించరాదని చట్టసభలో పెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా అలెగ్జాండ్రియా ఓటు వేశారు. డెమోక్రటిక్ సోషలిస్టులుగా చెప్పుకునే వీరు సోషలిస్టు దళాలను, సోషలిస్టు భావజాల మొగ్గు ఉన్న ప్రభుత్వాలను 'నియంతృత్వ ప్రభుత్వాలు' అని నిందించడంలో ముందుంటారు. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో, క్యూబా అధ్యక్షుడు డియాజ్ కెనెల్ మీద మమ్దానీ వ్యాఖ్యలు కూడా ఈ కోవకు చెందినవే. సామ్రాజ్యవాద ధోరణలను మమ్దానీ నికరంగా వ్యతిరేకించడంలేదు కానీ ఆర్థిక విధానాల వరకు కార్మికవర్గ ప్రయోజనాలకు అనుగుణమైన వైఖరిని ప్రదర్శిస్తున్నాడు. కరడుగట్టిన సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో ఈ మేరకు నిలబడడం కూడా పరిగణనలోకి తీసుకోదగ్గ అంశమే.

అబ్రహం లింకన్‌కు 'ఇంటర్నేషనల్ వర్కింగ్‌మెన్ అసోసియేషన్ (ఐ.డబ్ల్యు.ఎం.ఎ) ఒక లేఖ రాస్తూ "బానిసలపై అధికారాన్ని ప్రతిఘటించడం అధ్యక్షుడిగా మీరు ఎన్నిక కావడానికి కలిసి వచ్చిన నినాదమైతే, బానిసత్వానికి మరణం తథ్యం అన్న సింహనాదం మీ మలి ఎన్నికకు తోడ్పడింది. అమెరికా స్వాతంత్ర్య పోరాటం మధ్యతరగతి ఆవిర్భావానికి దారితీసే నూతన శకానికి ఆరంభంగా మారింది. అలాగే బానిసత్వానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధం అమెరికన్ కార్మిక వర్గానికి నూతన శకారంభం కావాలని యూరప్ కార్మికవర్గం భావిస్తున్నది. కార్మికవర్గ బిడ్డడు అయిన అబ్రహం లింకన్ బానిస సంకెళ్ళలో మగ్గిపోతున్న ఒక జాతి ప్రజానీకం విముక్తికి తోడ్పడే, నూతన సామాజిక క్రమాన్ని రూపొందించే పోరాటాన్ని ఏకోన్ముఖంగా నడిపించడం ద్వారా నవశకానికి నాంది పలకాలని యూరప్ కార్మికవర్గం అభిలషిస్తుంది" అని విజ్ఞప్తి చేసింది. ఐ.డబ్ల్యు.యం.ఎ జర్మనీ కరెస్పాండింగ్ సెక్రటరీ హోదాలో కారల్ మార్క్స్ స్వయంగా ఈ లేఖ రాశాడు. అబ్రహం లింకన్‌ను రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న అమెరికన్ ప్రజానీకాన్ని అభినందిస్తూ మార్క్స్ ఈ లేఖ రాశాడు. అబ్రహం లింకన్ సోషలిస్టు కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకీ కాదు. ఆయన రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి. అయినా బానిసత్వం రద్దుకు కృషి చేసిన లింకన్‌ను అభినందించడానికి కారల్ మార్క్స్ చొరవ చూపాడు.

సి.పి.యం 24వ మహాసభ రాజకీయ తీర్మానంలో పార్టీ ఈ విధమైన అంచనాకు వచ్చింది..."దిగజారిపోతున్న ప్రజల జీవన ప్రమాణాల పరిస్థితులను ఆధారం చేసుకుని వివిధ దేశాల్లో మితవాద, నయా-ఫాసిస్టు శక్తులు బలపడుతున్నాయి. సరైన వామపక్ష రాజకీయ ప్రత్యామ్నాయం లేకపోవడంతో, ప్రజల అసంతృప్తిని మితవాద శక్తులు సొమ్ము చేసుకుంటున్నాయి. నయా ఉదారవాద విధానాలను అమలు చేస్తున్న సోషల్ డెమోక్రాట్, కన్జర్వేటివ్ పార్టీల పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. పర్యవసానంగా వీరు పచ్చి మితవాద శక్తుల వైపు మొగ్గుతున్నారు. అనేక దేశాల్లో మితవాద శక్తులు అధికారంలోకి వచ్చాయి. యూరోపియన్ పార్లమెంటు ఎన్నికలలో కూడా వివిధ దేశాల్లో మితవాద శక్తులే గెలుపొందాయి. అర్జెంటీనాలో జేవియర్ మిల్లీ, ఇటలీలో జార్జియా మెలోనీ, అమెరికాలో ట్రంప్‌ల గెలుపు రాజకీయాలు మితవాదం వైపు మొగ్గుతున్న అంతర్జాతీయ ధోరణికి అద్దం పడుతున్నాయి" అని పార్టీ తీర్మానించింది.

వామపక్ష ప్రత్యామ్నాయ రాజకీయాలను పెంపొందించడం ద్వారా మాత్రమే మితవాద శక్తుల ఎదుగుదలను నిలవరించవచ్చని సిపిఎం అభిప్రాయపడింది. పార్టీ రాజకీయ వేదిక నుండి యువతరం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గళం విప్పి సోషలిజమే ప్రత్యామ్నాయమని చాటిచెప్పాలని, పార్టీ ప్రజా పునాదిని విస్తృత పరచుకుని మన ప్రభావాన్ని పెంచుకోవాలని మదురై మహాసభ పిలుపునిచ్చింది. ఈ మొత్తం పరిణామాల నేపథ్యం నుండి చూస్తే ఐర్లాండ్ అధ్యక్షురాలిగా కేథరిన్, న్యూయార్క్ నగర మేయర్‌గా మమ్దానీ ఎన్నిక, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ విద్యార్థి సంఘ ఎన్నికలలో వామపక్ష విద్యార్థి సంఘాల కూటమి గెలుపు, పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలో ఎస్.ఎఫ్.ఐ గెలుపు, దేశవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రగతిశీల శక్తుల గెలుపును...అభ్యుదయ శక్తుల బలోపేతానికి అంతర్జాతీయంగా కొనసాగుతున్న మితవాద శక్తుల పట్ల మొగ్గును ఎదుర్కోవడానికి సంకేతంగా చూడాలి.

(వాస్తకర్త సి.పి.యం ప్రధాన కార్యదర్శి)

డార్విన్ పరిణామ సిద్ధాంతం శాస్త్ర జ్ఞానానికి సోపానం

సందర్భం

ఛార్లెస్ డార్విన్ తన జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రకటించిన రోజు 24 నవంబర్ 1859. ఈ ఆధునిక వైజ్ఞానిక కాలానికి ఆ సిద్ధాంతం ఎంత ముఖ్యమో గ్రహించడానికి, ఆ శాస్త్రవేత్త మీద ఉన్న గౌరవం ప్రకటించుకోవడానికి నవంబర్ 24ను 'ఎవల్యూషన్ డే' గా ప్రపంచ దేశాలన్నీ జరుపుకుంటున్నాయి. దీన్ని పెద్ద ఎత్తున మన దేశంలో కూడా జరపడం చాలా అవసరం. ఎందుకంటే వైజ్ఞానిక దృక్పథం దేశంలో బలపడాలని చెప్పిన భారత తొలి ప్రధాని నెహ్రూ స్థాయిని తగ్గించాలని ప్రయత్నిస్తున్న-ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ చర్యల్ని తిప్పికొట్టడానికి సామాన్య ప్రజలు వివేకవంతులై ఇలాంటి వైజ్ఞానిక కార్యక్రమాల్లో పాల్గొనడం తప్పనిసరి! జీవపరిణామ సిద్ధాంతం (థియరీ ఆఫ్ ఎవల్యూషన్) పనికిరానిదని ప్రభుత్వం దీనిని సిలబస్ నుండి తొలగించింది. భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రవేశ పెడతామంటోంది. ఇలాంటి వాటిని అడ్డుకోవాలంటే, ప్రగతిశీల భావాలుగల వారంతా వైజ్ఞానిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుపుకోవాలి.



డా॥ దేవరాజు మహారాజు

1909లో డార్విన్ శత జయంతి, అర్ధ శత వర్ధంతి సందర్భంగా నూట అరవై ఏడు దేశాల నుండి నాలుగు వందల మంది ప్రముఖ శాస్త్రవేత్తలందరూ కేంబ్రిడ్జిలో సమావేశమై పెద్ద ఎత్తున డార్విన్‌కు నివాళులర్పించారు. ఆయన జీవశాస్త్రంలో చేసిన కృషిని శ్లాఘించారు. సామాన్య జనంలో డార్విన్ గురించి అవగాహన పెరగడానికి, ఆయన పరిణామ సిద్ధాంతాన్ని వారికి పరిచయం చేశారు. న్యూయార్క్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ అమెరికన్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీలోనూ, రాయల్ సొసైటీ ఆఫ్ న్యూజిల్యాండ్ లోనూ, జరిపిన కార్యక్రమాలకు అనూహ్యంగా పెద్ద ఎత్తున జనం హాజరయ్యారు- యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో నవంబర్ 24-28 మధ్య డార్విన్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఇలా ప్రపంచ దేశాల్లో జరిగిన, జరుగుతున్న కార్యక్రమాలు చాలానే ఉన్నాయి. ఇలాంటివి మన దేశంలో ఎన్ని జరిగాయి? అనేది ఆలోచించుకోవాలి!

ఈ విషయాల్లో మన దేశ పరిస్థితులు మరీ దిగదుడుపుగా ఉన్నాయి. మతపరమైన పండగలకు స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీసులకు సెలవులిస్తూ అర్థరహితమైన పండగల్ని ప్రభుత్వాలు ప్రమోట్ చేస్తున్నాయి. కుటుంబాలలో జరిగే పూజలు, పునస్కారాలు, ఆచారాలు, సంప్రదాయాల వల్ల యువతరం మెదళ్ళు కలుషితం అవుతున్నాయి. దేవుళ్ళ శోభాయాత్రల పేరుతో అసాంఘిక కార్యక్రమాలకు అవకాశం దొరుకుతోంది. వివేకవంతమైన, అర్థవంతమైన వైజ్ఞానిక కార్యక్రమాలు విద్యాసంస్థల్లోగాని, పౌర సమాజాల్లోగానీ, కుటుంబాల్లోగానీ ఏ ఒక్కటైనా నిర్వహిస్తున్నారా? అరుదు కదా? అందుకే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సైన్సు కార్యకర్తలు, బాధ్యతగల పౌరులు, వివేకవంతులైన అధికారులు, మరీ ముఖ్యంగా మహిళలు పూనుకుని-దేశంలో కొనసాగుతున్న విషమ పరిస్థితులను అర్థంచేసుకుని, ఎక్కడికక్కడ ఎవరికి వారు వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలకు రూపకల్పన చేసుకోవాలి. ఒట్టి ఆలోచనలతో పని జరగదు. వాటిని ఆచరణలో పెట్టాలి. విద్యా సంస్థల్లో పని చేసే వారిపై బాధ్యత మరింతగా ఉంది. విద్యార్థులకు జీవపరిణామంపై, డార్విన్‌పై, సందర్భాన్ని బట్టి ఇంకా అనేక వైజ్ఞానిక అంశాలపై వ్యాసరచన/ఉపన్యాస పోటీలు పెడుతూ వారిలో వైజ్ఞానిక జిజ్ఞాస పెంచాలి. భావి భారత పౌరులు వారే గనక, మనం వారి మీదే శ్రద్ధ పెట్టాలి. వారిని హేతుబద్ధంగా ఆలోచింపజేయాలి. మానవవాదులుగా తీర్చి దిద్దుకోవాలి. చేస్తున్న కార్యక్రమాలతో మనం మరొకరికి స్ఫూర్తినిస్తూ ఉండాలి!


ఎవరి వ్యక్తిగత విశ్వాసాలనో దెబ్బ తీయాలని మనం అనుకోవడం లేదు. అవి వాటి పరిధిలో ఉంటే సంతోషిద్దాం-అంతే! మత విశ్వాసాలెప్పుడూ వ్యక్తిగత స్థాయిలో ఉండాలి. అంతేగాని, వికృతంగా సమాజ స్వరూపాన్ని మార్చేంత దుర్మార్గంగా ఉండకూడదు. అయితే, మత విశ్వాసకులతో ప్రపంచం ప్రగతి పథాన నడవలేదని మాత్రం కచ్చితంగా చెబుదాం! మనుషులంతా ఒక్కటి అని తెలుసుకున్న వాళ్ళం గనుక, విశ్వాసకుల్ని, అవిశ్వాసకుల్ని అందరినీ సమానంగా గౌరవిస్తాం. అయితే విశ్వాసకులు తమ అంధవిశ్వాసాల్ని వదిలేసి మానవవాదులుగా మారితే వారిని మరింతగా గౌరవిస్తాం...సైన్సు కార్యకర్తలంతా ఆ పనుల్లో అవిశ్రాంతంగా పని చేస్తూనే ఉండాలి.

చంద్రయాన్-3 విజయవంతమైందని, అందుకు కారణం తనే అన్నట్టు ఆన్‌లైన్‌లో దేశ ప్రజలకు కనపడి, భారతీయ మువ్వన్నెల జెండా ఊపిన నేటి ప్రధాని మోడీ చేసిన నిర్వాకం ఈ దేశ ప్రజలు గ్రహించాలి. ఇస్రో శాస్త్రవేత్తల జీతాల్లో కోతలు విధించడం గురించి-ఇస్రోకు ముడిసరుకు అందించిన వేల మంది సాంకేతిక నిపుణులకు, కార్మికులకు జీతాలివ్వకపోవడం గురించి-ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలి. వారంతా పొట్ట పోసుకోవడానికి రోడ్ల మీద టీలు, టిఫిన్లు అమ్ముకోవడం, బయట మెకానిక్‌లుగా, డ్రైవర్లుగా పని చేయడం గురించి-ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలి. ఇస్రో శాస్త్రవేత్తల కృషిని శ్లాఘించకుండా, దాన్ని తన ఎన్నికల ఎజెండాలో చేర్చుకోవడం గురించి-ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలి.

పైగా, పురాతన భారతీయ విమానయాన శాస్త్రంలో ఇవన్నీ రాసిపెట్టే ఉన్నాయని అబద్ధాలు ప్రచారం చేసుకుంటూ ఉండడం గురించి-ఈ దేశ ప్రజలు తప్పక తెలుసుకోవాలి. ఇది నేటి శాస్త్రవేత్తల కృషిని, స్థాయిని తగ్గించినట్లుగా ఉందన్న విషయం తెలుసుకుని ఈ దేశ ప్రజలు కలత చెందాలి! ఈ అంశాల గురించి సీరియస్‌గా ఆలోచించాలి. అర్థం చేసుకోవాలి. ఈ విషమ పరిస్థితుల్లోంచి బయటపడే మార్గాల్ని అన్వేషించుకోవాలి.

నువ్వెవరు? ఎన్ని పరిణామాలు జరిగి, నువ్వు ఇలా మారావు-అన్నది తెలుసుకుంటే-నీ కళ్ళు తెరుచుకుంటాయి. ఎన్నెన్ని మానవ జాతులు ఉద్భవించి అంతరించాయి. ఎన్ని వలసల తర్వాత నీ జాతి ఇప్పుడు నువ్వున్న ప్రాంతానికి చేరింది? వంటి విషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే, జీవ పరిణామం గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ భగవంతుడి సృష్టిలో నీ పుటక ఒక భాగమని నువ్వింకా భావిస్తూ ఉంటే గనక, నీ మెదడులో చీకటి తొలగిపోలేదని అర్థం. జీవితంలో వెలుగులు కావాలనుకునేవారు తప్పక వైజ్ఞానిక స్పృహ పెంచుకుంటారు. జీవపరిణామం గురించి తెలుసుకుంటారు. మత మౌఢ్యాన్ని చావుదెబ్బ తీసిన డార్విన్ పరిణామ సిద్ధాంతం వెలువడిన ఆ రోజును గుర్తుచేసుకుంటారు. ప్రతి సంవత్సరం 'ఎవల్యూషన్ డే' జరుపుకుంటారు.

ఎక్కడి పాట అక్కడ పాడటం, అధికారం కోసం నానా గడ్డి కరవడం పాలకవర్గ నేతలకు అలవాటు. శాస్త్రవేత్తలు అలా చేయరు. ఒక నిబద్ధతతో, నిజాయితీగా, నిజాల్ని మాత్రమే వెల్లడిస్తారు. అలాంటి వారిలో మహోన్నతుడు ఛార్లెస్ డార్విన్. ఆయన మతాలకున్న విలువను తగ్గించాలనుకోలేదు. మూఢనమ్మకాల్ని నిర్మూలించగలనని కూడా అనుకోలేదు. ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతమే కాలక్రమంలో ఆ పనులు చేస్తూ వచ్చింది. అందుకే సంప్రదాయవాదులకు డార్విన్ అన్నా, డార్విన్ సిద్ధాంతమన్నా పడదు. వారు సృష్టి/దైవ సిద్ధాంతం కావాలనుకుంటారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్నవారి పాలసీ కూడా అదే! సిలబస్ నుండి 'ఎవల్యూషన్' చాప్టర్ తొలగిస్తున్నారని తెలియగానే, హైదరాబాద్‌లో పెద్దపెద్ద విద్యాసంస్థల్లో జె.వి.వి వారు ఎవల్యూషన్ మీద నా లెక్చర్లు ఏర్పాటు చేశారు. నేను కూడా సంతోషంగా వెళ్ళి ఉపన్యసించి వచ్చాను. సిలబస్ నుండి తీసివేయగానే పిల్లలు ఇక ఏ రకంగానూ నేర్చుకోలేరన్న భ్రమలో ప్రభుత్వం వారుంటే- ఉండనివ్వండి. బాధ్యతగల పౌరులుగా మన పిల్లలకు మనం, ఏం నేర్పుకోవాలో మనకు తెలుసు కదా? ప్రభుత్వాలు తాత్కాలికం-వైజ్ఞానిక స్పృహే శాశ్వతం! అందువల్ల మనం, వీలైనన్ని ఎక్కువగా వైజ్ఞానిక కార్యక్రమాలు అన్ని స్థాయిల్లో నిర్వహించుకుంటూనే ఉండాలి!



ఎన్నెన్ని మానవ జాతులు ఉద్భవించి అంతరించాయి. ఎన్ని వలసల తర్వాత నీ జాతి ఇప్పుడు నువ్వున్న ప్రాంతానికి చేరింది? వంటి విషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే, జీవ పరిణామం గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ భగవంతుడి సృష్టిలో నీ పుటక ఒక భాగమని నువ్వింకా భావిస్తూ ఉంటే గనక, నీ మెదడులో చీకటి తొలగిపోలేదని అర్థం. జీవితంలో వెలుగులు కావాలనుకునేవారు తప్పక వైజ్ఞానిక స్పృహ పెంచుకుంటారు. జీవపరిణామం గురించి తెలుసుకుంటారు. మత మౌఢ్యాన్ని చావుదెబ్బ తీసిన డార్విన్ పరిణామ సిద్ధాంతం వెలువడిన ఆ రోజును గుర్తుచేసుకుంటారు. ప్రతి సంవత్సరం 'ఎవల్యూషన్ డే' జరుపుకుంటారు.

/వ్యాసకర్త సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్/



రామయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండ రాం

ఘనంగా చుక్కా రామయ్య పుట్టినరోజు వేడుకలు

- పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ విద్యావేత్త, మాజీ శాసనమండలి సభ్యులు చుక్కా రామయ్య జన్మదినోత్సవం ఆయన నివాసంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐఐటి చదువుకు ప్రోత్సాహాన్ని అందించి ఎందరినో తీర్చిదిద్దిన ఆయన విద్యారంగానికి దిక్సూచి అని పలువురు మంత్రులు, మాజీ మంత్రులు, మాజీ గవర్నర్‌లు, పలు పార్టీల రథసారథులు రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ మట్టికి విశ్వఖ్యాతిని ఆర్జించి పెట్టిన ఐఐటి రామయ్య కృషి మరిచిపోలేనిదన్నారు. సిలికాన్ వాలి తెలుగు వారితో నిండిపోడానికి కారణం చుక్కా రామయ్య ప్రేరణ ఎంతో ఉందని కొనియాడారు. సిఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటనలో రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యావేత్త చుక్కా రామయ్య రాసిన 'సాధకులు-బోధకులు', 'రెండవ పాఠం' పునర్ముద్రణ పుస్తకాలను పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయునిగా నిలిచి ఎందరెందరినో తీర్చిదిద్దిన చుక్కా రామయ్య జన్మదినాన్ని జరుపుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. రామయ్య ఆలోచనలు తీసుకుని ముందుకు సాగితే విద్యారంగం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. విద్యా ప్రదాతగానే కాకుండా తెలంగాణ పోరాటంలో, రాజకీయాల్లో దిక్సూచిగా తనవంతు పాత్రను పోషించారని కొనియాడారు. చుక్కా రామయ్య నూరేళ్లు పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.

రాజమౌళిపై సంఘ్ పరివార్ విద్వేషం

- దర్శకుడిని జైలుకు పంపాలన్న రాజాసింగ్
- ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని బెదిరింపులు



హైదరాబాద్ : ప్రముఖ సినీ దర్శకులు ఎస్ఎస్ రాజమౌళిపై సామాజిక మాధ్యమాల్లో బిజెపి, సంఘ్ పరివార్ తీవ్ర స్థాయిలో ట్రోలింగ్ చేస్తున్నాయి. ఇటీవల ఆయన దర్శకత్వంలో మహేశ్‌బాబు కథానాయకునిగా నిర్మించిన 'వారణాసి' చిత్రం టైటిల్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాజమౌళి మాట్లాడిన మాటలపై విద్వేషం వెళ్లగక్కాయి. హైదరాబాద్‌కు చెందిన ఆర్‌ఎస్‌ఎస్ నేత, ఎమ్మెల్యే రాజాసింగ్ అయితే రాజమౌళిని జైలుకు పంపాలంటూ ఏకంగా గురువారం ఒక వీడియో విడుదల చేశారు. మహేశ్‌బాబు 'వారణాసి' చిత్రాన్ని ఎవరూ చూడొద్దని అన్నారు. 'నిజంగా నువ్వు నాస్తికుడివా నిర్ధారించు... రాజమౌళి ఫాల్తూ డైరెక్టర్' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ రాముడు, కృష్ణుడిని ఇలాగే అవమానించారని చెప్పుకొచ్చారు. బిజెపి ఆంధ్రప్రదేశ్ కమిటీ అధికార ప్రతినిధి యామినిశర్మ కూడా హిందూ దేవుళ్లను కించపరిస్తే ఊరుకోబోమని బెదిరింపులకు దిగారు. రాజమౌళి తమ మనోభావాలు దెబ్బతీశారని, 'ఒళ్లు దగ్గరపెట్టుకోవా'లని ఆయనను హెచ్చరించారు. అయితే సంఘ్ పరివార్ వ్యాఖ్యలపై మహేశ్‌బాబు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసంబద్ధమైన విద్వేష ప్రచారం చేస్తున్నారని సామాజిక మాధ్యమాల్లోనే కౌంటర్ ఇచ్చారు.

'వారణాసి' ఈవెంట్‌లో రాజమౌళి ఏమన్నారంటే..

'వారణాసి' ఈవెంట్‌లో రాజమౌళి మాట్లాడుతూ మహేశ్‌బాబుని రాముడిగా చూపించానని, ఆ పాత్రలో ఆయన ఒదిగిపోయిన తీరు చూసి తానే ఆశ్చర్యానికి గురయ్యానంటూ ఉద్వేగానికి గురయ్యారు. వాస్తవానికి తనకు దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని, తన తండ్రికి అపార నమ్మకం ఉందన్నారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలపైనే సంఘ్ పరివార్ మూకలు విద్వేష వ్యాఖ్యలు గుప్పిస్తుండటం విశేషం.

వియత్నాంలో వరదలు

- 16 మంది మృతి

హనోయి : సెంట్రల్ వియత్నాంలో ఈ వారాంతం నుండి కురిసిన కుండపోత వర్షాలు, వరదలు, కొండచరియలలతో 16 మంది మరణించారని గురువారం ప్రభుత్వ నివేదిక తెలిపింది. ఈ పరిస్థితుల్లో ముంపునకు గురైన గ్రామాలు, నగరాల్ని వరదనీరు ముంచెత్తింది. గత మూడు రోజుల్లో మధ్య వియత్నాంలోని కొన్ని ప్రాంతాల్లో 1,500 మిల్లీమీటర్ల వర్షపాతం దాటింది. ఈ ప్రాంతం కాఫీ తోటలకు ప్రసిద్ధి. కాఫీ ఉత్పత్తులతోపాటు, పలు బీచ్‌ల నిలయం. కానీ తరచూ తుఫానులు, వరదలకు ఎక్కువగా ప్రభావితమవుతుంది.

కాగా, ఈ వరదలు, కొండచరియలు విరిగిపడడం వల్ల ఐదుగురు గల్లంతయ్యారు. 43 వేల ఇళ్లు, పదివేల హెక్టార్లకు పైగా పంట నీట మునిగిపోయాయి అని ప్రభుత్వ విపత్తు నిర్వహణ సంస్థ నివేదిక తెలిపింది. వరదల కారణంగా విద్యుత్ గ్రిడ్‌లు దెబ్బతిన్న తర్వాత 553,000 కంటే ఎక్కువ గృహాలు, వ్యాపారాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

రాహుల్ గాంధీ వ్యాఖ్యల కేసులో మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు



న్యూఢిల్లీ :భారత సైన్యంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ దాఖలైన కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై చర్యలను నిలిపివేస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు గురువారం పొడిగించింది. డిసెంబర్ 4 వరకు మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో విచారణను వాయిదా వేసింది. వాయిదా కోరుతూ వచ్చిన లేఖను పరిశీలించినట్లు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌ను కొట్టివేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. 2022 డిసెంబర్‌లో భారత్ జోడోయాత్రలో చైనాతో ఘర్షణల సమయంలో రాహుల్‌గాంధీ ఆర్మీని అవమానిస్తూ వ్యాఖ్యలు చేశారంటూ ఉదయ్‌శంకర్ శ్రీవాస్తవ ఫిర్యాదు చేశారు.

ఎస్ఐఆర్‌ను నిలిపేయండి

(మొదటిపేజీ తరువాయి)

వయోజనలను ఓటర్లుగా నమోదు చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉన్నప్పటికీ పౌరసత్వ రికార్డులు అందుబాటులో ఉంటేనే నమోదు చేయాలనే దాని వైఖరి సరైంది కాదని పేర్కొన్నారు. దీనిపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని కొన్ని దిద్దుబాటు చర్యలు తీసుకుందని, ఈ కేసు ఇంకా విచారణలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో వివాదాస్పద ఎస్ఐఆర్ అమలు కోసం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసిందని వివరించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ లేనప్పటికీ రాష్ట్రంలో వివాదాస్పద ఎస్ఐఆర్ అమలుకు సన్నాహాలు చేపట్టడం చట్ట విరుద్ధమన చర్యని తెలిపారు. రెండు దశాబ్దాల క్రితం 2002 నాటికే అర్హత పొంది ఓటరు జాబితాలో చేరలేదనే పేరుతో సర్టిఫికెట్లు సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆదేశించడం ప్రజాస్వామ్య ప్రక్రియను ఆపహస్యం చేస్తుందని వివరించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం నోటిఫై చేయని, ఇప్పటికీ సబ్‌జ్యుడీస్‌గా ఉన్న వివాదాస్పద ఎస్ఐఆర్ ప్రక్రియను రాష్ట్రంలో అమలు చేయకూడదని వారు సిఇఓను కోరారు. ఈ ప్రక్రియను వెంటనే నిలిపేయాలని విజ్ఞప్తి చేశారు.

కేరళ విద్యా పరిశీలనకు ఎన్ఎస్‌పిఆర్ ప్రిన్సిపల్

ప్రజాశక్తి- హిందూపురం

కేరళ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో అభివృద్ధి, సంస్కరణల తీరుతెన్నులు అధ్యయనం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆరుగురు సభ్యులతో కూడిన బృందం వెళ్లనుంది. ఈ బృందంలో హిందూపురం ఎన్ఎస్‌పిఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రగతి కూడా ఉన్నారు. ఈ బృందం శుక్రవారం నుండి ఈ నెల 27వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో పర్యటించనుంది.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No.: OA.993/2025

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

State Bank of India, SMEC, Guntur District, rep.by its Chief Manager & Authorised Signatory ...Applicant
Vs
M/s The Shack Pan Asian Cafe & 2 Others

To,
1. **M/s The Shack Pan Asian Cafe, Rep by its Managing Partner Katta Murali Mohan,** R/o. Survey No.49, Plot No.32, 3rd and 4th Floor, Block No.11, Annapurna Nagr, Main Road, Inner Ring Road, Guntur District, Andhra Pradesh-522034.
2. **Sri Katta Murali Mohan, S/o. Katta Mariya Dasu, Managing Partner, M/s The Shack Pan Asian Cafe,** R/a Door No.11-265, East Christian Peta, Purushotapatnam, Chailkalurupeta, Palnadu District, Andhra Pradesh-522616
3. **Sri Jarugumalli Arun Sanjeev Ambedkar, S/o. Jarugumalli Raj Kumar, Partner, M/s The Shack Pan Asian Cafe,** R/a Door No.127-41, JS Nagr, Near Next Gen International School, Gorantla, Guntur District, Andhra Pradesh-522034 ...Defendants

SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION

Whereas, **OA993/2025** is listed before Hon'ble Presiding Officer / Registrar on **03-12-2025.**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.31,90,330.34/-** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iii) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(iv) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer / Registrar on 03-12-2025 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 18th day of November, 2025.
Signature of the Officer Authorized to issue summons, Registrar, Debts Recovery Tribunal at Visakhapatnam

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No.: OA.987/2025

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

State Bank of India, SMEC, Guntur District, rep.by its Chief Manager & Authorised Signatory ...Applicant
Vs
M/s Varun Razor Manufacturing Unit & 1 Another

To,
1. **M/s Varun Razor Manufacturing Unit,** Rep by its Proprietor : Smt. Peddagoundla Swathi, R/o. D.No.127-2-120, Near Hosanna Mandir, Gorantla, Guntur District, Andhra Pradesh-522034.
2. **Smt. Peddagoundla Swathi, W/o. Peddagoundla Durga Ramachandra Prasad, Propietrix M/s Varun Razr Manufactring Unit,** R/o. 127-120, Vijaya Durga Arch, 1/1 Line, Gorantla Guntur District, Andhra Pradesh-522616

Also At : Srinagar, 7/7 Lane, #33-65/1, Ward -7, Postal Colony, Mallikarjuna Peta, 2nd Line, Opp. Sachivalayam, Guntur District. ...Defendants

SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION

Whereas, **OA987/2025** is listed before Hon'ble Presiding Officer / Registrar on **01-12-2025.**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.35,24,016.36/-** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iii) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(iv) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer / Registrar on 01-12-2025 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 18th day of November, 2025.
Signature of the Officer Authorized to issue summons, Registrar, Debts Recovery Tribunal at Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/127/2023 06-11-2025

Union Bank of India (E-Andhra Bank)
Versus
Mee Usha Retail Samavarapu and Others

To
(CD 1) Mee Usha Retail, Partner: Samavarapu Tulasi Das, S/o Sankar Rao, Plot No.255, HIG KPHB, 6th Phase, KPHB Colony, Hyderabad, Telangana-500072.
(CD 2) Samavarapu Tulasi Das, S/o Sankar Rao, R/o Flat No.G-11, Plot No.174 and 176, Sai Krupa, Opp: Siri Balaji, Nizampet Village-500090, Hyderabad, Telangana.
(CD 3) Mrs. Samavarapu Kamala, W/o Tulasi Das, R/o Flat No.G-11, Plot No.174 and 176, Sai Krupa, Opp: Siri Balaji, Nizampet Village-500090, Hyderabad, Telangana.
(CD 4) Mr Mutyala Anjaneyulu, S/o Satyanarayana, R/o H.No.8-3-263/5a, Block No.1, Ward No.5, 6th Line, Nehru Nagar, Butchaiah Thota, Guntur-522002.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in **OA/621/2021** an amount of **Rs.1,46,83,373.69 (Rupees One Crore Forty Six Lakhs Eighty Three Thousands Three Hundred Seventy Three And Paise Sixty Nine Only)** along with pendentellite and future interest @ 12.00% Simple Interest Yearly w.e.f. 20/10/2021 till realization and costs of **Rs.2,84,500.00 (Rupees Two Lakh Eighty Four Thousands Five Hundred Only) less an amount of Rs.70,70,500/- (Rupees Seventy Lakhs Seventy Thousand Five Hundred Only) recovered by way of sale of RC Schedule Property under SARFAESI by CHB.** has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **18/12/2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **06/11/2025.**

Sd/- Recovery Officer,
DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD (DRT 2)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నిట్ నం.116 నుండి 119/ఎఇఇ1/2025-2026, తేది : 19.11.2025

ఎన్‌టిఆర్ జిల్లాలో వివిధ గ్రాంట్స్ క్రింద రూ.85.00 లక్షల అంచనా ఖర్చుతో 4 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించడమైనది. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 26.11.2025 నుండి. తదుపరి వివరములను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా.. www.tender.apeprocurement.gov.in వద్ద చూడగలరు. ఫోన్ : 9494466575.

DIPRNo: 18112/CL/ADVT/1/1/2021-22

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పిఆర్ఐ డివిజన్, విజయవాడ

CENTRUM Home Loans — Aao milkar ghar banaye

కార్పొరేట్ మరియు నమోదిత కార్యాలయం : యూనిట్ నం.801, సెంట్రమ్ హౌస్, సిఎస్‌టి రోడ్డు, విద్యానగ్రి మార్గ్, కలిన శాంతాక్రూజ్ (తూర్పు), ముంబై-400098, సిఐఎన్ నం.: U65922MH2016PLC273826

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద

దిగువసంతకందారు అయిన సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (సదరు యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేస్తూ క్రింది రుణగ్రహీతలు (పేర్కొన్న రుణగ్రహీతలు) క్రింద ఇవ్వబడిన సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పిలువడమైనది. పైన పేర్కొన్న దానికి సంబంధించి, ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు, క్రింద సూచించిన మొత్తాలను, బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించే తేది వరకు అదనపు వడ్డీ మరియు ఇతర చార్జీలతో సహా సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలని మరోసారి నోటీసు ఇవ్వడమైనది. పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో వివరించిన విధంగా, పేర్కొన్న రుణగ్రహీతల ద్వారా అమలు చేసిన ఏదైనా ఇతర పత్రాలు/వ్రాయబడిన రుణ ఒప్పందంతో చదువుతూ క్రింద పేర్కొన్న తేదీల నుండి చెల్లింపు మరియు/లేదా రియలైజేషన్ తేదీ వరకు చెల్లించవలెను. రుణం తిరిగి చెల్లించడానికి సెక్యూరిటీ, వరుసగా క్రింది ఆస్తులను సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు పేర్కొన్న రుణగ్రహీతలు తనఖా పెట్టారు.

క్ర. సం.	లోన్ ఖాతా నం./ రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు) పేరు	పూర్తి బకాయిల మొత్తం (రూ.)	ఎన్‌పిఎ తేది / సెక్షన్ 13(2) నోటీసు తేది / ఎఫ్‌సిఎల్ తేది	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ
1	VGAVG24018835 / ఏడుకొండలు బత్తుల/ గోవిందమ్మ బత్తుల/ నరసింహారావు బత్తుల	రూ.10,92,747/- (పది లక్షల తొంభై రెండు వేల ఏడు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే)	08-10-2025 13-11-2025 12-11-2025	స్థిరాస్తి యొక్క హక్కులు, భాగం మరియు పార్శిల్‌లో, నల్లపాడు గ్రామం యొక్క బేరింగ్ డోర్.నెం. 718, డోర్ నం.3-51, భూమి ప్రాంతం యొక్క కొలతలు 513 చ.అ.లు., మూల్యాంకనం నం.45-, ఎస్‌సి నం.1113827000397, బిసి కాలని, శివాలయం గుడి వెనుక, నల్లపాడు శివారు, తుర్కపాలెం గ్రామ పంచాయతీ, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా-522505, ఆంధ్రప్రదేశ్. సరిహద్దులు:-తూర్పు: 16 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: బత్తుల వెంకటేశ్వర్లు ఆస్తి, ఉత్తరం: బత్తుల మాలకొండయ్య ఆస్తి, దక్షిణం: బత్తుల చిన్న కొండయ్య ఆస్తి
2	VGAVG24019480 / యశోధ ఉల్లమనేని/ కుమార్‌బాబు ఉల్లమనేని	రూ.9,49,514/- (తొమ్మిది లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)	08-10-2025 13-11-2025 12-11-2025	స్థిరాస్తి యొక్క హక్కులు, భాగం మరియు పార్శిల్‌లో, బేరింగ్ ఆర్.ఎస్.నం.277/1, పెదపలకలూరు గ్రామం, డోర్ నం.121-5-1317, మూల్యాంకనం నం.1021165632, భూమి ప్రాంతము కొలతలు 540 చ.అ.గు.లు., ఎస్‌సి నం.1113833002552, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు మునిసిపల్ ప్రాంతము పరిధిలో, నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో, గుంటూరు-522005, ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు:-తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: షేక్ బుజ్జి యొక్క ఆస్తి ఉత్తరం: ఉల్లమనేని రవీంద్ర బాబు యొక్క ఆస్తి దక్షిణం:దేవల్లా మెర్రీ ఆస్తి.

పైన పేర్కొన్న విధంగా సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రుణగ్రహీతలు చెల్లింపు చేయడంలో విఫలమైతే, సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై చర్యలు తీసుకుంటుంది, ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించి రుణగ్రహీతల బాధ్యత పూర్తిగా ఉంటుంది. సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పైన పేర్కొన్న ఆస్తులను బదిలీ చేయడం నుండి రుణగ్రహీతలను చట్టం ప్రకారం నిషేధించారు. పేర్కొన్న చట్టంలోని నిబంధనలను లేదా దాని కింద రూపొందించిన నియమాలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించడానికి ప్రోత్సహించిన ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు గురవుతారు.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ తేది : 21-11-2025

సం/- అధీకృత అధికారి సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

equitas SMALL FINANCE BANK LTD

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ కార్యాలయం : నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సలై, టియన్-600002.
044-42995000, 044-42995050

స్థిరాస్తి అమ్మకం కొరకు విక్రయ నోటీసు

అనుబంధం IV-A (రూల్ 8(6) నియమాలను చూడండి)- స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నియమాలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిర అసెట్స్ అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని సాధారణ ప్రజలు మరియు రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వడమైనది. దిగువ పేర్కొన్న అకౌంట్స్‌లోని బకాయి రికవరీ కొరకు "ఎక్కడ ఉందో అక్కడే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల వివరాలు/ సెక్యూర్డ్ అసెట్స్ బకాయిల రిజర్వు ధర/ ఇ వేలం తేది మరియు సమయం మరియు బిడ్ పెంపుదల మొత్తం క్రింది విధంగా ఉన్నాయి :

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేరు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరాలతో ఏవైనా తెలిసిన భారాలు	రిజర్వు ధర ఇఎమ్‌డి ధర మరియు బిడ్ పెంపుదల ధర	ఇ వేలం తేది మరియు సమయం	లోన్/ మొత్తం బకాయిలు
శ్రీ/శ్రీమతి. గుడివాడ వెంకట నారాయణ, శ్రీ/శ్రీమతి. గుడివాడ వెంకటసత్యనారాయణ, శ్రీ/శ్రీమతి.గుడివాడ సత్యవాణి, శ్రీ/శ్రీమతి.గుడివాడ వెంకట నారాయణ (ఇరువురి నివాసం : 7-22-18, గుర్రం వారి వీధి, తెనాలి బజారు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522201)	ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కొలకలూరు గ్రామం వద్ద ఉన్న మొత్తం ఆ డో.నం.12-5 (మూల్యాంకనం నం.2257) డో.నం.126/3 లో కొలత 798.6 చ.గ.లు. లేదా 668 చ.మీ.లు. క్రింది విధంగా ఉన్న సరిహద్దులు : ఉత్తరం : జి.హరనాథ పూర్ణ చంద్రరావు ఆస్తి 106 లిం.లు., దక్షిణం : గంపల భాస్కరరావు ఆస్తి 101 లిం.లు., తూర్పు : కలిశెట్టి సాంబశివరావు ఆస్తి 158 లిం.లు., పడమర : బండ్ల బాట 163 లిం.లు.	Rs.5395000 Rs.539500 Rs.10,000	24-12-2025 From 11.00 AM to 12.30 PM	లోన్ అకౌంట్ నం.: SEGNTUR0281809 క్లయిమ్ మొత్తం బకాయి రూ.3641272/- 20.02.2025 నాటికి తదుపరి వడ్డీతో 21.02.2025 నుండి నెలవారీ రెంట్, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవి. (అసాధారణ మొత్తం రూ.4110101/- 12.11.2025 నాటికి)

కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన మరిన్ని వివరాలు మరియు ప్రశ్నల కొరకు, సతీష్ : 9940286237, జిడుగు గోపి 7981477118 ను సంప్రదించండి.

భావి కొనుగోలుదారు/బిడ్డరుదారులు ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/డిడి ద్వారా "ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" ఖాతా నం.-200000807725 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్-ESFB0001001, భాగ్యం గల్లెరియా న్యూ నెం. 18, బజుల్లా రోడ్, టి-నగర్, చెన్నై-600117, తేది : 23.12.2025న లేదా అంతకు ముందు ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్డ్ బ్యాంకులో డ్రా చేయబడింది.

ఇ వేలం అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి అందించిన లింక్ www. Equitasbank.com & https:// www.bankeauctions.com ను చూడండి.

తేది : 21.11.2025, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

అధికృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

IKF FINANCE

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం: #40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంకు ఇమెయిల్ ఐడి: auctions@ikffinapp.com, ఫోన్ నం.: 0866-2474633.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) మరియు 9(1)కు నియమాలను చూడండి)

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, వాటిని **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి, పట్టికలో పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు మిగతా బకాయిలను రాబట్టుట కొరకు ఇ-వేలంలో **"ఎక్కడ ఏది", "ఎలా ఉన్నది అక్కడనే" మరియు "అది అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు వాటిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు, వేలం తేది మరియు సమయం అనునవి క్రింద ఇవ్వబడినవి:

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారుల పేరు: (1) కల్లి కోటి రెడ్డి, తండ్రి. చిన సాంబి రెడ్డి ఆర్/ఓ.డోర్.నం.3-9-11, 1 వ లైను, పట్టాభిపురం, గుంటూరు-522006. **(2) కల్లి శివ కుమారి, భర్త.కోటి రెడ్డి,** డోర్.నం.3-9-11, 1 వ లైను, పట్టాభిపురం, గుంటూరు-522006.
ఇరువరి ప్రస్తుత చిరునామా: 7వ లైను, కృష్ణా నగర్, గుంటూరు-522006.
స్వాధీన స్థితి (నిర్మాణాత్మక/భౌతిక): భౌతిక స్వాధీనత
బకాయి మొత్తం: రూ.2,19,85,121/- (రెండు కోట్ల పంతొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల నూట ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) 20-11-2025 నుండి అమలులోకి వచ్చే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.

ఆస్తి వివరణ

ఆర్.సి.సి.భవనం ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ పాత డోర్.నం.3-9-11, కొత్త డోర్.నం.12-12-293,డోర్.నం.53/ఎ, ఎకరాలు/3.38 సెంట్లు, డోర్.నం.95/2బి, ఎకరాలు.0.22 సెంట్లు డోర్.నం.96/బి, ఎకరాలు.0.09 సెంట్లు మొత్తం మూడు నంబర్లు విస్తీర్ణత ఎకరాలు.3.69 సెంట్లు ఇందులో విస్తీర్ణత 250 చ.గ.ల సైట్, పట్టాభిపురం, రాజరాజేశ్వరి పురం ప్రాంతం, డిఆర్ఎమ్ కార్యాలయం రోడ్డు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతము, వార్డు నం.3, గుంటూరు జిల్లా, నల్లపాడు పరిధిలో, సబ్-రిజిస్ట్రీ పరిధిలో వుంది. **సరిహద్దు: తూర్పు:** యద్దనపూడి రామారావు ఆస్తి-31.9, **దక్షిణం:** చల్లా దత్తాత్రేయ శర్మ ఆస్తి -70, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు-31.4, **ఉత్తరం:** అంబటిపూడి సూర్యనారాయణ శర్మ ఆస్తి-72.9.

రిజర్వు ధర: రూ.1,80,00,000/-; ధరావత్తు (ఇఎండి): రూ.18,00,000/-

బిడ్ పెంపుదల: రూ.25,000/-.; ఇఎమ్‌డి డిపాజిట్: 26-12-2025న లేదా ముందు
వేలం తేది మరియు సమయం: 27-12-2025 మరియు సమయం: మ.12.00గం.లు నుండి 12.30గం.ల వరకు

డిపాజిట్ చేయాల్సిన ధరావత్తు (ఇఎండి) వివరాలు: ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరలకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్ చేయవలెను: **ఖాతా నం: 11520200015059, ఐఎఫ్ఎస్‌సి:** FDRL0001152, **బ్యాంకు పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, శాఖ: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002, నం.ఎల్ఐఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా).**

సంప్రదించాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది: శ్రీ డి.శ్రీనివాస రావు, మొబైల్ నం.9866509585. తేది: 08-12-2025 నుండి 12-12-2025 వరకు ఏదేని పనిదినమున ఉ.11.00 నుండి సా. 4.00 గం.ల వరకు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & నిబంధనల కొరకు, దయచేసి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో ఇవ్వబడిన లింకు **http://auctions@ikffinapp.com** ను పరిశీలించండి.

తేది: 20.11.2025, ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
శాఖా కార్యాలయం: డోర్.నం.59-14-2ఎ, 1 వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ 520008.
సంప్రదించండి: శ్రీ.త్యాగరాజన్, ముహమ్మద్ రహీస్ మొబైల్. నం.8124000030 / 6374845616

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002, యొక్క రూల్ 9(1)తో చదువుతూ, సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 క్రింద, స్థిరాస్తులు అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తులను ఇక్కడ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అని ఇకమీదట సూచిస్తారని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / తనఖాదారు (లు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఉందో అలాగే" "ఏదో అలాగే" మరియు "ఏది ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయిస్తారు.

https://bankauctions.in/ వెబ్‌సైట్ ద్వారా మేము పబ్లిక్ ఇ-వేలం నిర్వహించబోతున్నామని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయడమైనది.

క్ర. సం	ఖాతా సంఖ్య మరియు రుణ గ్రహీత, సహ రుణ గ్రహీత, తనఖాదారు పేరు	డిమాండ్ నోటీసు సెక్షన్ 13(2) ప్రకారం తేది మరియు మొత్తం	ఆస్తి/ఆస్తుల వివరణ	రిజర్వు ధర / ధరావత్తు డిపాజిట్ మొత్తం / బిడ్ పెంపుదల మొత్తం
1	**Loan Account No. HE01GUN00000071363** 1)వెంకటేశ్వరరావు లింగంశెట్టి, 2. కొర్రపాటి నాగమణి, 2-114, శ్రీ సాయి వెంకటేశ్వర నిలయం, కంతేరు తాడికొండ మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522508. నం.1 మరియు 2 ఇక్కడ కూడా: డోర్ నం.20-4-373/1, 4 వ లైను ముల్యాల, రెడ్డి నగర్ గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. 3. కోనసీమ కట్స్, డోర్ నం.4-13-41, గుంటూరు నుండి అమరావతికి వెళ్ళే రోడ్డు, గుంటూరు గ్రామం మరియు మండలం, ఆంధ్రప్రదేశ్-522002.	14-05-2025 & Rs. 30,97,730/- as on 14-05-2025	ఆస్తి శ్రీమతి కొర్రపాటి నాగమణి (సహ-దరఖాస్తుదారు)కి చెందినది: ఆస్తి యొక్క భాగం మరియు పార్శిల్ గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ ఉప జిల్లా, తాడికొండ రెవెన్యూ మండలం కంతేరు గ్రామం, కంతేరు గ్రామం, సర్వే నెం.205, ఇంటి నెం.2-50, మూల్యాంకనం నం.271, విస్తీర్ణం 377.5 చ.గ.లు 595 చదరపు అడుగుల ఆర్‌సిసి డాబాలో అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు ఉన్నాయి సరిహద్దు: తూర్పు: ముప్పా సుబ్బారావు, ముప్పా రాఘవయ్య సైట్, దక్షిణం: కొర్రపాటి నాగరాజు తదితరులు ఇల్లు, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: కొర్రపాటి వెంకట్రావు, వాసిరెడ్డి ప్రసాదరావు ఇల్లు. (లాంఛనప్రాయ స్వాధీనత)	Rs.64,00,000/- Rs.6,40,000/- Rs.1,00,000/-
2	**Loan Account No. X0HEVIJ00002643756** 1. శ్రీ.దేశబోయిన చిన్న బాబు, తండ్రి. దేశబోయిన ఏడుకొండలు, 2. శ్రీమతి.దేశబోయిన వీర రాఘవమ్మ, భర్త. దేశబోయిన ఏడుకొండలు, 3. శ్రీ ఏడుకొండలు దేశబోయిన, తండ్రి. దేశబోయిన పెద వెంకటేశ్వర్లు, 4. శ్రీమతి ధనమ్మ దేశబోయిన, భర్త.. దేశబోయిన ఏడుకొండలు, 5. శ్రీ. గోవింద్ దేశబోయిన, తండ్రి. దేశబోయిన ఏడుకొండలు, 6. శ్రీమతి. ప్రమీలా రాణి దేశబోయిన, భర్త. దేశబోయిన గోవింద్, అందరి నివాసం ఇక్కడ : డోర్ నం.5-147, మెట్ల కోనేరు, మైలవరం రోడ్డు, ఆగిరిపల్లి (వి మరియు ఎమ్), కృష్ణా (జిల్లా.,), ఆంధ్రప్రదేశ్-521211. 7. శ్రీ దేశబోయిన చిన బాబు, తండ్రి. దేశబోయిన ఏడుకొండలు, C/o. మెసర్స్.చినబాబు ఇటుక పనులు ఏడుకొండలు, ఆర్/ఓ. డోర్ నెం:105 మరియు 106, పోతవరప్పాడు, ఆగిరిపల్లి (వి మరియు ఎమ్), కృష్ణ (జిల్లా), ఆంధ్రప్రదేశ్-521211.	13-06-2023 & Rs. 36,90,742/- as on 13-06-2023	ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రేషన్, ఆగిరిపల్లి గ్రామం మరియు మండలం, డోర్ నెం:5-147 ఎస్.వై.నం.11/3 కింద, మొత్తం భూమి విస్తీర్ణం మరియు దాని నిర్మాణం 629.00 చదరపు గజాలు, దీని సరిహద్దులు: తూర్పు: దేశబోయిన దుర్గారావు మరియు శ్రీను ఆస్తి, దక్షిణం: శోభనాపురం రోడ్డు, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: కొంగిటాల విజయ నిర్మల మరియు ఈగ వెంకట శివ నాగేశ్వరమ్మ ఆస్తి. (లాంఛనప్రాయ స్వాధీనం)	Rs.66,00,000/- Rs.6,60,000/- Rs.1,00,000/-
3	**Loan Account No. HE01GUN00000033148 & HE01TNL00000062333** 1. నాగేశ్వరరావు పొనుగంటి, 2. పద్మజ పొనుగంటి, 3. క్రాంతి కుమార్ పొనుగంటి, డోర్ నెం.16-130, 1వ అంతస్తు, భట్టిప్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256. 4. మెసర్స్ పద్మజ రైస్ ట్రేడర్స్, డోర్ నెం. 16-130, గ్రౌండ్ ఫ్లోర్, చెరుకుపల్లి రోడ్డు, భట్టిప్రోలు గ్రామం మరియు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522256.	09-06-2025 & Rs. 62,48,740/- as on 09-06-2025	ఆస్తి శ్రీ.నాగేశ్వరరావు పొనుగంటి (దరఖాస్తుదారు)కి చెందినది: ఆస్తి యొక్క భాగం మరియు పార్శిల్ గుంటూరు జిల్లా, భట్టిప్రోలు ఎస్ఆర్ఓ, భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామపంచాయతీ వద్ద వుంది. సర్వే డోర్.నం:493/4, డోర్ నంబర్:4-23, ఆద్దేపల్లి గ్రామం/విస్తీర్ణత: 435-6 చ.గజాలు లేదా 364.22 చ.మీ.ల ఆర్‌సిసి నిర్మాణం సరిహద్దులు: ఉత్తరం: దొంతబోయిన విజయ భాస్కర్ రెడ్డి సైట్, తూర్పు: పొనుగంటి శివ జానకి రావు సైట్, దక్షిణం: వెల్లటూరు నుండి బాపట్ల కు వెళ్ళే హైవే రోడ్డు, పడమర: పొనుగంటి శివయ్య సైట్. (లాంఛనప్రాయ స్వాధీనం)	Rs.1,08,00,000/- Rs.10,80,000/- Rs.1,00,000/-

తనిఖీ తేది మరియు సమయం :29-12-2025 ఉ.11:00గం.ల నుండి మ.1:00గం. వరకు (3 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)
ఇఎమ్‌డి సమర్పణ చివరి తేది : 26-12-2025 (సా.5.00గం.ల వరకు) తనిఖీ తేదీ: 22-12-2025 మరియు 23-12-2025(ఉ.10.00 గం నుండి మ.1.00 గం వరకు)

ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ https://bankauctions.in&www.cholamandalam.com/news/auction-notices వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు సంప్రదించవచ్చు - శ్రీ ముహమ్మద్ రహీస్ - ఫోన్ నెం.8124000030 / 6374845616, మెసర్స్. 4 క్లోజర్.; రేఖ, ఫోన్ నెం. 8142000062, ఇమెయిల్: ChōlaAuctionLAP@chola.murugappa.com.
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి సందర్శించండి:-https://bankauctions.in&www.cholamandalam.com/news/auction-notices ఇ-వేలంలో పాల్గొనడానికి.

ఇది భద్రతా వడ్డీ (అమలు) నియమాలు, 2002 యొక్క నియమం 8(6) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు కూడా.

తేదీ: 21-11-2025 ప్రదేశం: గుంటూరు, కృష్ణా మరియు విజయవాడ జిల్లాలు

సం /- అధీకృత అధికారి, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

పేట్రేగుతున్న మట్టి మాఫియా


యంత్రాలతో మట్టి తవ్వకాలు

- రాత్రి, పగలు తేడా లేకుండా తవ్వకాలు
- కాలువ భూములు సైతం ఆక్రమణ
- పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి- గోపాలపురం (తూర్పుగోదావరి)
గోపాల మండలంలో మట్టి మాఫియాకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. రాత్రి, పగలు తేడా లేకుండా కాలువ గట్లు మట్టిని ట్రాక్టర్లు, లారీల్లో తరలించుకుపోతూ కోట్లాది రూపాయలను కొల్లగొట్టేస్తున్నారు. మట్టి తవ్వకాలకు అడ్డుగా ఉన్న వృక్షాలను సైతం తొలగించేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు అటుగా కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. మండలంలోని పోలవరం, తాడిపూడి, చింతలపూడి కాలువల భూముల్లో మట్టి గుట్టలు మాఫియా ఆగడాలతో మాయమవుతున్నాయి. రాజకీయ నేతల అండదండలు దండిగా ఉండడంతో మాఫియా ఇక్కడ రాజ్యమేలుతోంది.

ప్రభుత్వ భూముల ఆక్రమణ
చెరుకుమిల్లి పరిధిలో పోలవరం కుడికాలువ, తాడిపూడి ఎత్తిపోతల పథకాల కాలువలు ఉన్నాయి. ఈ తవ్వకాల సమయంలో భారీగా మట్టి వచ్చింది. కాలువను అనుకుని ఉన్న భూములను అప్పట్లో ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి ఈ మట్టిని ఆ స్థలాల్లో డంప్ చేసింది. ఈ మట్టిగుట్టలే రెండు కాలువలకు రక్షణ గట్లుగా ఉన్నాయి. పెద్దాపురం నుంచి చెరుకుమిల్లి శివారు వరకు ఉన్న కాలువ గట్లు ఆక్రమణకు గురవుతున్నాయి. ప్రభుత్వానికి భూములు అమ్మిన ధనిక రైతులు కొందరు వాటిని మళ్లీ ఆక్రమిస్తున్నారు.

మట్టి మాఫియా మట్టిని తవ్వకుపోయిన వెంటనే ఖాళీ అయిన భూములను వారు దర్జాగా ఆక్రమించుకుంటున్నారు. కాల్వ గట్లను సైతం కబ్జా చేస్తున్నారు. అనుమానం రాకుండా వాటిని వ్యవసాయ భూములుగా మార్చేస్తున్నారు. కాలువ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు. కొన్నిచోట్ల ఈ భూములు చేపల చెరువులుగా దర్శనమిస్తుంటే, మరికొన్ని చోట్ల ఏకంగా ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారు. రాంపాలెం, గుడ్డిగూడెం, వేలంచింతలగూడెం, పెద్దాపురం, చిట్యాల, చెరుకుమిల్లి వరకు ఉన్న తాడిపూడి పోలవరం కాలువ గట్లు చాలా వరకు అన్యాక్రాంతమయ్యాయి. వాణిజ్య పంటలైన జామాయిలు, ఆయిల్‌పాం, జీడి మామిడి, ఇతర పంటలను ఆక్రమణదారులు సాగు చేస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు
ఆగస్టు నెల నుంచి పోలవరం తాడిపూడి కాలువ నీటిని విడుదల చేస్తారు. సుమారు నాలుగు నుంచి ఐదు నెలల వరకు వాటర్ రెగ్యులేషన్ జరుగుతుంది.

దీనిపై వాటర్ రెగ్యులేషన్ చేసేందుకు కాంట్రాక్టర్లను ఏర్పాటు చేస్తారు. సిబ్బంది, ఇరిగేషన్ అధికారులు ఈ కాలువ వెంబడి పర్యవేక్షణ చేస్తూ ఉండాలి. కానీ, ఇదేమీ ఇక్కడ జరగట్లేదు. ఆక్రమణదారుల ముడుపులు అందుకోవడం వల్లే అధికారులు అటుగా చూడట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అపార నష్టం
కాలువలకు రక్షణగా ఉన్న మట్టిగుట్టలు తొలగించడం వల్ల కాలువ గట్లు బలహీనంగా మారుతున్నాయి. తుపానులు, వరదల సమయంలో కాలువలకు భారీగా నీరు వస్తే గండ్లు పడే ప్రమాదం ఉంది. కాలువలు కోతకు గురయ్యే అవకాశం ఎక్కువ. ఇదే జరిగితే వేలాది ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనమవుతాయి.

మట్టి తవ్వకాలను అరికట్టాలి
చీకటి పడితే చాలు పెద్దాపురం నుంచి చెరుకుమిల్లి వరకు ఉన్న పోలవరం, తాడిపూడి కాలువల మట్టిని తరలించేస్తున్నారు. ఇదే అదునుగా కొంతమంది తొలగించిన మట్టి స్థానంలో భూములను చదును చేస్తూ ఆక్రమిస్తున్నారు. భారీ వాహనాల రాకపోకలతో కాలువ గట్ల రోడ్డు ధ్వంసమైంది. పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
-సుంకర భువనేశంకర్, రైతు, చెరుకుమిల్లి

కాలువ భూములను రక్షించాలి
కాలువ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి గుట్టలు కనుమరుగవుతున్నాయి. గట్లకు పటిష్టత తగ్గడం వల్ల గండ్లుపడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలి, ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి.
-బేతాళ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు
మట్టి తవ్వకాలు జరిగిన పలువురిపై ఇప్పటికే కేసులు పెట్టాం. కాలువ భూములకు సంబంధించి మట్టి తవ్వకాలు జరిపినా, భూములు ఆక్రమణలు చేసినా చర్యలు తప్పవు. పోలీసు, రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో సర్వే చేయించి ఆక్రమణలు తొలగిస్తాం. ఇప్పటికే మైనింగ్ అధికారులు మట్టి తరలిస్తున్న వాహనాలకు జరిమానాలు విధించారు.
-సిహెచ్.దేవప్రకాష్, ఇఇ, నీటిపారుదల శాఖ, తాడేపల్లిగూడెం డివిజన్

అంతర్వేది తీరంలో 'సాగర కవచ్'



గస్తీ నిర్వహించిన పోలీసులు

ప్రజాశక్తి- సఖినేటిపల్లి (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా)
తూర్పుతీరంలో భద్రతా చర్యల్లో భాగంగా మెరైన్, సివిల్, కోస్ట్ గార్డ్ పోలీసులు సంయుక్తంగా 'సాగర కవచ్' నిర్వహించారు. సముద్రతీరం భద్రతలో భాగంగా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండేందుకు మాక్ డ్రిల్‌ను పోలిన ఆపరేషన్ 'సాగర కవాచ్' పేరుతో నెలల పరిధిలో తరచుగా జరుగుతుంది. దీనిలో భాగంగా అంతర్వేది మెరైన్ సిఐ నవీన్ నరసింహ, రాజోలు సిఐ టివి.నరేష్ కుమార్‌తోపాటు పలువురు ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది అంతర్వేది తీరం వెంబడి గస్తీ నిర్వహించారు. ముఖ్యంగా అంతర్వేది పల్లిపాలెం వద్ద చేపల బోట్లను తనిఖీ చేశారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో రిటైర్డ్ ఎంఇఒ

- రూ. 35 లక్షలు కాజేసిన వైనం

ప్రజాశక్తి- ముమ్మిడివరం (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోన
సైబర్ నేరగాళ్ల వలలో పడి రిటైర్డ్ ఎంఇఒ సుమారు రూ.35 లక్షలు పోగొట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగర పంచాయతీ పరిధిలోని కొండాలమ్మ చింత ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఎంఇఒకు నవంబర్ 8న అపరిచిత వ్యక్తి వీడియో కాల్ చేశారు. మీ ఆధార్ ద్వారా రూ.3 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని, దీనిపై కేసు నమోదైందని హెచ్చరించాడు. ఈ కేసు మాఫీకి రూ.70 లక్షలు ఇవ్వాలని ఆగంతకులు వాట్సాప్ కాల్‌లో బెదిరించారు. దీంతో, భయపడిన రిటైర్డ్ ఎంఇఒ విడతల వారీగా బంధన్ బ్యాంక్ మహారాష్ట్ర శాఖకు రూ.15 లక్షలు, చెన్నై తిరువాయుర్ శాఖకు రూ.9.8 లక్షలు చొప్పున రెండుసార్లు వెరసి రూ.34.60 లక్షలు ఆగంతకులకు ముట్టజెప్పారు. అనంతరం మోసపోయానని గ్రహించి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ మేరకు ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సికిల్ సెల్ ఎనీమియాతో వెటర్నరీ అసిస్టెంట్ మృతి

ప్రజాశక్తి- చింతపల్లి (అల్లూరి జిల్లా)
చింతపల్లి మండలం చౌడుపల్లి సచివాలయం-2లో వెటర్నరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కంకిపాటి అరుణకుమారి (28) సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బుధవారం రాత్రి మృతి చెందారు. ఆమె స్వగ్రామమైన గూడెంకొత్త వీధి మండలం కొత్తగూడెంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విధుల్లో నిష్టగా పనిచేసే, ప్రజలతో కలిసిమెలిసి సేవలు అందించే ఉద్యోగిగా అరుణకుమారికి గ్రామస్తుల్లో మంచి గుర్తింపు ఉంది. ఆమె మృతి పట్ల సహచర ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ అధికారులు సంతాపం తెలిపారు. అరుణకుమారి కుటుంబాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పరామర్శించి సానుభూతి ప్రకటించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పశు సంవర్ధక శాఖ అధికారులు అన్నారు.

ప్రాణాపాయ స్థితిలో కల్లుగీత కార్మికుడు

- చికిత్స సాయం కోసం కుటుంబసభ్యుల వేడుకోలు


చికిత్స పొందుతున్న ఆంజనేయులు

ప్రజాశక్తి- నల్లచెరువు (శ్రీసత్యసాయి జిల్లా)
మండల పరిధిలోని ఎం.అగ్రహారం పంచాయతీ తిరుమల దేవరపల్లిలో గత పది రోజుల క్రితం కల్లుగీత కార్మికుడు అనిమల ఆంజనేయులు తాటి చెట్టు నుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. ప్రస్తుతం అంజనేయులు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు. మెరుగైన వైద్యం అందిస్తే కోలుకునే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. అయితే, ఇందుకు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు కానున్నాయి. పేద కుటుంబం ఇంత డబ్బులు ఖర్చు చేసే స్థోమత లేక ఆపన్నహస్తం కోసం ఎదరు చూస్తోంది. దాతలెవరైనా సాయం అందించి తమ తండ్రి ప్రాణాలు కాపాడాలని ఆంజనేయులు కుమార్తెలు, కుమారుడు కోరుతున్నారు.

ఆర్‌ఎస్‌ఎస్‌కు వేల కోట్లు ఎక్కడివి ?

- ఇడి ఎందుకు చర్యల తీసుకోదు
- సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి



న్యూఢిల్లీ : భారతదేశంలో పన్ను చెల్లించని ఆర్‌ఎస్‌ఎస్‌కు అమెరికాలో లాబీయింగ్ చేయడానికి వేల కోట్లు ఎక్కడివని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి ప్రశ్నించారు. ఇటీవలే స్క్వైర్ పాటన్ బోగ్స్ కార్పొరేట్ సంస్థతో ఆర్‌ఎస్‌ఎస్ ఒప్పందం చేసుకుంది. అమెరికా ప్రభుత్వంలో తనకు అనుకూలమైన పనులు చక్కబెట్టడం కోసం 33 వేల డాలర్లతో (దాదాపు రూ.2.75 కోట్లు) ఈ ఒప్పందం చేసుకుంది. దీనిపై ఎంఎ బేబి ఎక్స్‌లో స్పందించారు. అమెరికాలో ఆర్‌ఎస్‌ఎస్ లాబీయింగ్ దేనికోసం చేస్తుంది? ఇంత పెద్ద మొత్తంలో నిధులకు మూలాలు ఏంటి? అని ప్రశ్నించారు. దేశంలోని ప్రతిపక్షాల నాయకులపై తరుచుగా దాడులు చేసే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), అవినీతి నిరోధక శాఖలు ఎందుకు చర్యలు తీసుకోవని నిలదీశారు. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ఆర్‌ఎస్‌ఎస్ పని చేసిందని సంబంధిత పత్రాల్లో పేర్కొన్నారని, అంటే ఆర్‌ఎస్‌ఎస్ అమెరికాలో రిజిస్టర్ అయిందా అని, దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ సభ్యుడైన భారత ప్రధాని మోడీ మౌనం వీడాలన్నారు. ఆయన ఎవరికి భయపడుతున్నారని ఎంఎ బేబి ఎక్స్‌లో ప్రశ్నించారు.



ఢిల్లీ కోర్టులో పేలుడు కేసులో నిందితులను హాజరుపరుస్తున్న పోలీసులు

ఎర్రకోట పేలుడు కేసులో మరో నలుగురు అరెస్టు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలోని ఎర్రకోట పేలుడు కేసులో మరో నలుగురు నిందితులను గురువారం ఎన్‌ఐఎ అరెస్టు చేసింది. వీరిని విచారించడానికి 15 రోజులపాటు తమకు అప్పగించాల్సిందిగా ఎన్‌ఐఎ ఢిల్లీ కోర్టును కోరింది. పది రోజుల పాటు ఎన్‌ఐఎ కస్టడీకి పంపుతూ సెషన్స్ న్యాయమూర్తి అంజు బజాజ్ చంద్నా ఆదేశాలు జారీ చేశారు. తాజా అరెస్టులతో ఈ కేసులో అరెస్టు చేసిన వారి సంఖ్య ఆరుకు చేరింది. ఈ నలుగురిని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజామ్మిల్ షకీల్ గనాయ్, అనంతనాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, లక్నోకి చెందిన డాక్టర్ షాహీన్ సయీద్, షోపియాన్‌కు చెందిన ముఫ్తి ఇర్ఫాన్ అమ్మద్ వాగీలుగా ఎన్‌ఐఎ గుర్తించింది. వీరందరూ ఎర్రకోట ఉగ్ర దాడిలో కీలక పాత్ర పోషించారని పేర్కొంది. అంతకుముందు ఎన్‌ఐఎ అరెస్టు చేసిన ఇద్దరు నిందితులు అమీర్ రషీద్ అలీ, జాసిర్ బిలాల్ వనీ అలియాస్ డానిష్. వీరిద్దరు తీవ్రవాదులకు సాంకేతిక సాయం అందించారని పేర్కొంది.

'కాశ్మీర్ టైమ్స్'పై ఎస్ఐఎ దాడులు

(మొదటిపేజి తరువాయి)

పత్రికా స్వేచ్ఛను గౌరవించాలని అధికారులను కోరారు. ఈ సమయంలో తమకు మద్దతుగా నిలవాలని మీడియాలోని సహోద్యోగులను కోరుకుంటున్నామని, పెరుగుతున్న నిరంకుశత్వ వాతావరణంలో జర్నలిజం మనుగడ సాధించగలదా? లేదా? అనే ప్రశ్నకు ఈ క్షణం ఒక పరీక్ష అని గుర్తించాలని సమాజాన్ని, పౌరులను కోరుతున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. "జర్నలిజం నేరం కాదు.. జవాబుదారీతనం... దేశద్రోహం కాదు. మాపై ఆధారపడిన వారికి సమాచారం అందించడం, దర్యాప్తు చేయడం, వారి తరపున వాదించడం మేము కొనసాగిస్తాం' అని ప్రకటన పేర్కొంది. రాష్ట్రానికి తమ కార్యాలయాలపై దాడి చేసే అధికారం ఉండవచ్చు కానీ అది సత్యంపైన, తమ నిబద్ధతపైన దాడి చేయలేదని పేర్కొన్నారు.

హత్రాస్ తొక్కిసలాట ఘటన కేసు విచారణ 27కు వాయిదా


లక్నో : బోలే బాబా పాద దూళి పేరుతో ప్రచారం జరగడంతో చోటుచేసుకున్న హత్రాస్ తొక్కిసలాటకు సంబంధించిన కేసు తదుపరి విచారణను స్థానిక కోర్టు ఈ నెల 27కి వాయిదా వేసింది. గురువారం విచారణలో హత్రాస్ జిల్లా కోర్టు అదనపు సెషన్స్ జడ్జి మహేంద్ర శ్రీవాస్తవ ముందు డిఫెన్స్ లాయర్ మున్నా సింగ్ పుంఢీర్ వాదనలు వినిపించారు. తొక్కిసలాట జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో విధుల నిర్వర్తిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ నీలేష్ యాదవ్ వాంగ్మూలాన్ని నమోదు చేశామని, మరికొంతమంది పోలీసుల వాంగ్మూలాలను నమోదు చేస్తామని జడ్జికి తెలిపారు.

విచారణను జడ్జి వాయిదా వేశారు. తనకు తాను దేవుడిగా ప్రకటించుకున్న సూరజ్‌పాల్ అలియాస్ నారాయణ్ సకార్ హరి బాబా (భోలో బాబా అని కూడా పిలుస్తారు) గతేడాది జులై 2న నిర్వహించిన సత్సంగ్ సందర్భంగా తన పాద దూళి తాకితే పుణ్యం వస్తుందంటూ విస్తృతంగా ప్రచారం చేశారు.

దీంతో, జరిగిన తొక్కిసలాటలో 121 మంది మరణించారు. వీరిలో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు. హత్రాస్ జిల్లాలోని సికింద్రరావు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముగల్గడి, ఫుల్రాయ్ గ్రామాల మధ్య ఈ ఘటన జరిగింది. ఈ విషాదానికి భోలే బాబా సహాయకుడు దేవప్రకాష్ మధుకర్, మరో 10 మందిని నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం వీరంతా బెయిల్‌పై ఉన్నారు. ఈ నిందితులపై 3,200 పేజీల ఛార్జిషీట్ దాఖలైంది. ఇప్పుడు విచారణ ప్రక్రియ జరుగుతోంది.

నిర్బంధ ఇ-కెవైసితో కార్మికులకు 'ఉపాధి' గండం

- మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానాలో మరింత ఘోరం





న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడింది. ఈ పథకం కింద లబ్ధి పొందుతున్న కార్మికులందరికీ ఇ-కెవైసి తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సుశిక్షితులైన సిబ్బంది లేకపోవడం, స్మార్ట్‌ఫోన్ల కొరత, గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో ఇంటర్నెట్ సౌకర్యం కొరవడడం వంటి కారణాలతో ఇ-కెవైసి పూర్తికావడం లేదని ప్రైవేటు పరిశోధనా గ్రూపు లిబ్‌టెక్ ఇండియా లిమిటెడ్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. ఉపాధి పథకంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న కార్మికులలో సుమారు సగం మంది, మొత్తం కార్మికులలో మూడింట రెండు వంతుల మంది నేటి వరకూ తమ ఇ-కెవైసిలను పూర్తి చేయలేదు. బిజెపి పాలిత మధ్యప్రదేశ్, హర్యానా, గుజరాత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మధ్యప్రదేశ్‌లో మొత్తం కార్మికులలో 93.9 శాతం, క్రియాశీలక కార్మికులలో 90.5 శాతం మందికి ఇ-కెవైసిలు లేవు. గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లోనూ దాదాపుగా ఇదే పరిస్థితి ఉంది.

ఉపాధి కార్మికులు తాజా పరిచిన ఆధార్ వివరాలు అందజేసి ఎన్‌ఎంఎంఎస్ యాప్‌లో ఇ-కెవైసి సమర్పించాలంటూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అన్ని రాష్ట్రాలకూ ఇటీవల సర్క్యులర్ జారీ చేసింది. ఈ నెల 1వ తేదీ నుంచే మంత్రిత్వ శాఖ దీని అమలును మొదలు పెట్టింది. ఉపాధి పథకం కింద దేశంలో 26 కోట్ల మంది కార్మికులు పేర్లు నమోదు చేసుకున్నారు. వారిలో 11.3 కోట్ల మంది క్రియాశీలక (యాక్టివ్) కార్మికులు. ఈ నెల 12వ తేదీ నాటికి మొత్తం కార్మికులలో 68.8 శాతం మంది, క్రియాశీలక కార్మికులలో 46.9 శాతం మంది తమ ఇ-కెవైసిలను పూర్తి చేయలేదు. ఇ-కెవైసిని పూర్తి చేసే కార్మికులు తమ ఫొటోగ్రాఫ్‌లను అందించాల్సి ఉంటుంది. దీనిని రిఫరెన్స్ చిత్రంగా ఉపయోగిస్తారు. హాజరు నమోదు కోసం పని ప్రదేశంలో కార్మికుడిని ఫొటో తీసిన ప్రతి సందర్భంలోనూ దానిని రిఫరెన్స్ చిత్రంతో సరిపోలుస్తారు. రెండు ఫొటోలు మ్యాచ్ అయితేనే కార్మికుడి హాజరు నమోదవుతుంది. లేనిపక్షంలో పనికి అనుమతించరు. పని ముగిసినప్పుడు తీసే ఫొటోతో రిఫరెన్స్ చిత్రం మ్యాచ్ కాకపోతే చేసిన పనికి వేతనమూ రాదు. సాంకేతిక ఇబ్బందుల కారణంగా కార్మికులు ఇ-కెవైసి పొందలేకపోతున్నారని లిబ్‌టెక్ ఇండియాలో పనిచేస్తున్న పరిశోధకుడు రాహుల్ స్వయోరా చెప్పారు. వలసల కారణంగా సకాలంలో ఇ-కెవైసి సమర్పించలేకపోతున్న కార్మికుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉన్నదని ఆయన తెలిపారు.

ముక్కలు ముక్కలుగా పసికందు దేహం

ప్రజాశక్తి - మాధవధార (విశాఖపట్నం)

విశాఖ నగరంలోని కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం హృదయ విదారక ఘటన కానవచ్చింది. తాడిచెట్లపాలెం నుంచి కంచరపాలెం సర్వీస్ రోడ్డు వెళ్లే మార్గంలో సంజీవయ్య కాలనీ-1 నివాసిత ప్రాంతం మధ్యలో ఉన్న కాలువలో ఓ శిశువు మృతదేహం ముక్కలు ముక్కలుగా పడి ఉంది. ఎవరో నరికి వేసినట్టుగా ఆ బిడ్డ మృతదేహం ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఢిల్లీలో మూడు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ : ఢిల్లీలోని మూడు స్కూళ్లకు బాంబు బెదిరింపు ఈమెయిల్‌లు వచ్చాయి. బాంబు బెదిరింపు వచ్చిన పాఠశాలల్లో చాణ్యపురిలో బ్రిటీష్ పాఠశాల, బరాఖంబాలోని మోడరన్ స్కూల్‌లు ఉన్నాయి. వెంటనే బాంబు నిర్వీర్య దళం, డాగ్ స్క్వాడ్, అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు దొరకలేదని రెస్క్యూ అధికారి తెలిపారు.



ఢిల్లీలో పదోతరగతి విద్యార్థి ఆత్మహత్య

- పాఠశాల ఎదుట తల్లిదండ్రులు, స్నేహితుల ఆందోళన

న్యూఢిల్లీ : పాఠశాలలోని కొంతమంది ఉపాధ్యాయులు తనను మానసికంగా వేధిస్తున్నారని పేర్కొంటూ ఢిల్లీలో పదో తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తన అవయవాలను దానం చేయాలని సూసైడ్ నోట్‌లో తెలిపాడు. ఢిల్లీలోని ఒక ప్రైవేట్ పాఠశాల ఎదుట విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు ఆందోళనకు దిగారు. ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు ఉపాధ్యాయులకు విద్యార్థి ముందే చెప్పినా, వారు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని బాలుడి బంధువులు విమర్శించారు. విద్యార్థి సోదరి మీడియాతో మాట్లాడుతూ తన సోదరుడికి డాన్స్, నాటక రంగంలో ప్రవేశం ఉందని, ఇటీవల ఒక పోటీలో గెలిచినా పాఠశాల యాజమాన్యం అతనికి సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించిందని తెలిపింది. పోలీసుల సమాచారం ప్రకారం ఈ నెల 18న రాజేంద్ర ప్లేస్ మెట్రో స్టేషన్‌లో 10వ తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడు. అతన్ని బిఎల్‌కె సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు.

గాజాలో ఇజ్రాయిల్ వైమానిక దాడులు

- ఐదుగురు మృతి, 18మందికి గాయాలు
- రెండు రోజుల్లో 25 మంది బలి

కైరో/గాజా : దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంలో ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో ఐదుగురు మరణించగా, 18మంది గాయపడ్డారని స్థానిక ఆరోగ్య శాఖాధికారులు తెలిపారు. రెండు రోజుల్లోనే 25 మందిని ఇజ్రాయిల్ పొట్టనపెట్టుకుని, ఆరు వారాల క్రితం కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఖాన్ యూనిస్‌కు తూర్పున బనీ సుహైలా పట్టణంలోని ఒక ఇంటిపై జరిగిన దాడిలో ముగ్గురు మరణించగా, 15మంది గాయపడ్డారు. మృతుల్లో పసిబిడ్డ కూడా వుంది. సమీపంలోనే వున్న అంబాసన్ పట్టణంలో జరిగిన మరో దాడిలో ఇద్దరు మరణించగా, ముగ్గురు గాయపడ్డారు. ఈ దాడులను ఇజ్రాయిల్ మిలటరీ ధ్రువీకరించింది. బుధవారం నుంచి ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 25మంది మరణించారని గాజా వైద్య వర్గాలు తెలిపాయి. దాడులు పెచ్చరిల్లుతున్నాయని, తక్షణమే అరబ్ మధ్యవర్తులు, అమెరికా, టర్కీ జోక్యం చేసుకోవాలని హమాస్ కోరింది. "కాల్పుల విరమణ అమల్లో వుందని చెబుతున్నారు, కానీ రోజురోజుకూ మాకు సందేహం తలెత్తుతోంది. కాల్పుల విరమణ అమలవుతోందని చెప్పడం నిజం కాదు" అని జిటూన్ పట్టణ నివాసి అక్రమ్ ఇషావర్ గురువారం వ్యాఖ్యానించారు. నిర్వాసితులు, నిరుపేదలపై క్షిపణుల దాడి జరుగుతూనే ఉంది. మహిళలు, పిల్లలపై ఇలా దాడులు జరుగుతుంటే ఏం చేస్తామని ఆయన ప్రశ్నించారు. అక్టోబరు 10న కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దాంతో వేలాదిమంది పాలస్తీనియన్లు శిథిలాల కుప్పలుగా మారిన తమ ఇళ్లను చూసుకోవడానికి వెనక్కి రావడానికి వీలు కలిగింది. ఇజ్రాయిల్ కూడా నగరాలు, పట్టణాల నుండి బలగాలను వెనక్కి పిలిపించింది. గాజాకు వచ్చే సాయం కొంతమేర పెరిగింది. హింస, దాడులు పూర్తిగా ఆగలేదు.



ఇజ్రాయిల్ దాడిలో గాయపడిన పాలస్తీనీయన్లకు చికిత్స అందిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం ఫైల్స్ విడుదల?

- బిల్లుపై ట్రంప్ సంతకం

వాషింగ్టన్ : అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్స్‌కు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను విడుదల చేసే బిల్లుపై ఆయన సంతకం చేశారు. ఈ విషయాన్ని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ప్రకటించారు. 'డెమోక్రాట్ల గురించి.. లైంగిక నిందితుడు జెఫ్రీతో వారికి ఉన్న అనుబంధాల గురించిన నిజాలు బహుశా త్వరలోనే బయటపడవచ్చు. ఈ కేసుకు సంబంధించిన ఫైల్స్ విడుదల చేసే బిల్లుపై సంతకం చేశాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల అంశాన్ని ఇటీవల ప్రతినిధుల సభ ముందుకు తీసుకురాగా.. 427-1 ఓట్లతో ఆమోదం లభించింది. తర్వాత సెనెట్‌లో దీనికి ఏకగ్రీవ ఆమోదం లభించాక.. తాజాగా ట్రంప్ దానిపై సంతకం చేశారు. ఇక, ఇప్పుడు న్యాయశాఖ ఎప్‌స్టీన్‌కు సంబంధించి అన్ని ఫైల్స్‌తో పాటు 2019లో జైలులో అతడి మృతిపై దర్యాప్తు గురించిన సమాచారాన్ని 30 రోజుల్లో విడుదల చేయాల్సి ఉంటుంది. బాధితులకు సంబంధించిన వివరాలు, దర్యాప్తును ప్రభావితం చేసే వివరాలను బయటపెట్టకుండా ఉండే అవకాశాన్ని కల్పిస్తోంది.

ఎప్‌స్టీన్ పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశ చూపించి ఇండ్లకు రప్పించి అఘాయిత్యాలకు పాల్పడేవారనేది ప్రధాన ఆరోపణ. అరెస్టయిన నిందితుడు ఎప్‌స్టీన్ 2019లో జైల్లోనే అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఎప్‌స్టీన్ కేసు ఫైల్స్‌లో ట్రంప్ పేరు ఉందని గతంలో వార్తలు వచ్చాయి. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను బహిర్గతం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వచ్చిన ట్రంప్ రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో యూటర్న్ తీసుకున్నారు.

భారత్‌కు రూ.824 కోట్ల విలువైన అమెరికా ఆయుధాలు

- ట్రంప్ సర్కార్ పచ్చజెండా

న్యూయార్క్ : భారత్‌కు రక్షణ ఎగుమతులపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్‌జిఎం - 148 జావెలిన్ యాంటీ-ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్‌తో పాటు ఎం982ఏ1 ఎక్స్‌క్యాలిబర్ ప్రెసిషన్ గైడెడ్ ఆర్టిలరీ ప్రొజెక్టైల్స్, వాటి అనుబంధ సామగ్రిని భారత్‌కు విక్రయించనుంది. దాదాపు రూ.824 కోట్ల (93 మిలియన్ డాలర్లు) విలువైన ఈ భారీ డీల్‌కు ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై అమెరికాకు చెందిన డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ (డిఎస్‌సిఎ) ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. భారత్‌కు అందించనున్న ఆయుధ సామగ్రి జాబితాలో 100 జావెలిన్ మిస్సైళ్లు, 1 ఫ్లైటు బై రౌండ్, 25 కమాండ్ లాంచ్ యూనిట్లు, ట్రైనింగ్ ఎయిడ్‌లు, సిమ్యులేషన్ రౌండ్లు, ఆయుధ సామగ్రితో ముడిపడిన విడి భాగాలు ఉన్నాయని డీఎస్‌సీఏ తెలిపింది. రూ.417 కోట్ల విలువైన 216 యూనిట్ల 'ఎం982ఏ1 ప్రొజెక్టైల్స్'ను, రూ.405 కోట్ల విలువైన 126 యూనిట్ల జావెలిన్ మిస్సైల్ సిస్టమ్‌లను భారత్‌కు విక్రయిస్తున్నట్టు పేర్కొంది. ఈ మొత్తం సామగ్రికి అమెరికా సైన్యం వైపు నుంచి పూర్తిస్థాయి జీవితకాల మద్దతు లభిస్తుందని వెల్లడించింది. ఈ ప్రతిపాదిత లావాదేవీకి అవసరమైన సర్టిఫికేషన్‌ను అమెరికా కాంగ్రెస్‌కు డిఎస్‌సిఎ అందజేసింది.

ఇండో-పసిఫిక్, దక్షిణాసియాల్లో సుస్థిరతే లక్ష్యం

"అమెరికా-భారత్‌ల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు, ప్రధాన రక్షణరంగ భాగస్వామి అయిన భారత్ భద్రతను మెరుగుపర్చేందుకు ఈ ఆయుధ సామగ్రిని విక్రయిస్తున్నాం. ఈ విక్రయ డీల్ అమెరికా విదేశాంగ విధానం, జాతీయ భద్రతా లక్ష్యాలకు మద్దతును అందిస్తుంది. దీనివల్ల ఇండో-పసిఫిక్, దక్షిణ ఆసియా ప్రాంతాల్లో రాజకీయ సుస్థిరత, శాంతి, ఆర్థిక వికాసానికి ఊతం లభిస్తుంది. ఆ ప్రాంతాల్లో సైనికపరమైన సమతుల్యత కూడా ఏర్పడుతుంది. ఈ ఆయుధ సామగ్రి ప్రస్తుత, భవిష్యత్ ముప్పులను అత్యంత కచ్చితత్వంతో ఎదుర్కొనేలా భారత్‌కు ఉపయోగపడుతుంది. కచ్చితత్వంతో దాడులు చేయగల సామర్థ్యం భారత్‌కు లభిస్తుంది. ఈ సామగ్రిని భారత సైన్యం సమర్థవంతంగా వినియోగించగలదు" అని డిఎస్‌సిఎ ఓ ప్రకటనలో వెల్లడించింది. అమెరికా మెప్పుకోసమే మోడీ భారీగా రక్షణ ఆయుధాలను కొంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఉక్రెయిన్ యుద్ధానికి త్వరలోనే ముగింపు?

- చడీచప్పుడు లేకుండా శాంతి ప్రణాళికకు ట్రంప్ ఆమోదం

వాషింగ్టన్ : రష్యా - ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు ఉద్దేశించిన శాంతి ప్రణాళికకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'చడీచప్పుడు లేకుండా' ఆమోదం తెలిపినట్లు సమాచారం. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి స్థాపన కోసం 28 సూత్రాల ప్రణాళికకు ట్రంప్ ఈ వారంలోనే ఆమోదం తెలిపారని ప్రభుత్వ సీనియర్ అధికారిని ఉటంకిస్తూ ఎన్‌బిసి న్యూస్ వెల్లడించింది. ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారులు గత కొన్ని వారాలుగా ఈ ప్రణాళికను ఎవరికీ తెలియకుండా గోప్యంగా రూపొందించారని, అందులో భాగంగా రష్యా రాయబారి కిరిల్ డ్మిత్రైవ్ ఉక్రెయిన్ అధికారులతో సంప్రదింపులు జరిపారని తెలిపింది. రష్యాతో ఈ చర్చలు జరపడంలో ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్ కీలక పాత్ర పోషించారు. ఫలితంగా ఈ శాంతి ఒప్పందానికి రష్యా సుముఖత వ్యక్తం చేసింది.

ఈ ప్రణాళికను తొలుత ఆక్సియోస్ అనే వార్తా వెబ్‌సైట్ బయటపెట్టింది. ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల గాజా శాంతి ప్రణాళిక నుంచి ఈ ప్రతిపాదన స్ఫూర్తి పొందిందని ఆ వెబ్‌సైట్ పేర్కొంది. కాగా శాంతి ప్రణాళికలోని ముఖ్యమైన అంశాలను తెలిపేందుకు ప్రభుత్వాధికారి నిరాకరించారని ఎన్‌బిసి న్యూస్ చెప్పింది.



సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్‌ను అభినందిస్తున్న నరేంద్ర మోడీ

బీహార్ సిఎంగా నితీశ్ కుమార్

- పదోసారి ప్రమాణ స్వీకారం
- 19 మందికి క్యాబినెట్‌లో చోటు ప్రధాని మోడీ, అమిత్ షా, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు హాజరు

పాట్నా : బీహార్ ముఖ్యమంత్రిగా జెడియు అధినేత నితీశ్ కుమార్ గురువారం పదోసారి ప్రమాణం చేశారు. పాట్నాలోని గాంధీ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. నితీశ్‌కుమార్‌తో పాటు 19 మంది మంత్రులు ప్రమాణం చేశారు. బిజెపి నుంచి సీనియర్ నాయకుడు సామ్రాట్ చౌదరి, దిలీప్ జైశ్వాల్, మంగల్ పాండే, రామ్‌కృపాల్ యాదవ్, సంతోష్ సుమన్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. జెడియు నుంచి విజయ్ కుమార్ చౌదరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రీవన్ కుమార్, లేసి సింగ్, సునీల్ కుమార్‌తో మంత్రులుగా గవర్నర్ ప్రమాణం చేయించారు. ఎల్‌జెపి రామ్‌విలాస్ పాశ్వాన్, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందూస్తాన్ అవామ్ మోర్చా పార్టీల నుంచి ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. జనవరిలో క్యాబినెట్ విస్తరణ ఉంటుందని ఎన్‌డిఎ వర్గాలు తెలిపాయి.

పదోసారి సీఎంగా అరుదైన రికార్డు

బీహార్ రాజకీయాల్లో అత్యంత కాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన నితీశ్ కుమార్ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. 2000లో ఏడు రోజులు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన, తర్వాత వివిధ కూటములతో కలిసి అనేక దఫాలు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు.

చుక్కా రామయ్యకు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్యకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని రామయ్య నిరూపించారని గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ఐఐటి శిక్షణ ద్వారా దశాబ్దాల పాటు ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది ఐఐటి రామయ్యగా గుర్తింపు పొందారని తెలిపారు. సమాజంలో నీతి నిజాయితీ, నిబద్ధతలకు రామయ్య ప్రతిరూపమని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిమంది విద్యార్థులను ఐఐటీలుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దారని, నేర్చుకోవడంలో నిత్య విద్యార్థి అని పేర్కొన్నారు. సామాజిక సంస్కర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్సీగా ప్రజాసేవకే జీవితానిన అంకితం చేసిన రామయ్య నేటి తరానికి స్ఫూర్తి అని తెలిపారు.



ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం అందని 40కోట్ల మందికి పైగా బాలలు

- యునిసెఫ్ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ : ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కీలకమైన అంశాల్లో కనీసం రెండు అంశాలు లేదా అవసరాలు అంతర్జాతీయంగా 40కోట్ల మందికి పైగా చిన్నారులకు అందుబాటులో లేకుండా పోయాయని యునిసెఫ్ నివేదిక పేర్కొంది. తక్కువ, ఒక మోస్తరు ఆదాయం కలిగిన దేశాల్లో ప్రతి ఐదుగురు పిల్లల్లో ఒకరి కన్నా ఎక్కువ మందికి ఈ పరిస్థితి నెలకొందని పేర్కొంది. ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం ఈ నివేదిక విడుదల చేశారు. భారత్‌లో బహుముఖ దారిద్ర్యాన్ని తగ్గించే దిశగా చర్యలు అమలవుతున్నాయని పేర్కొంది. భారత్‌లో 18 ఏళ్లలోపు వయసు కలిగినవారు దాదాపు 46కోట్ల మంది వున్నారని భారత్‌లో యునిసెఫ్ ప్రతినిధి సింథియా మెక్‌కాఫ్రీ పేర్కొన్నారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, భారతదేశంలో 24.8 కోట్ల మంది ప్రజలు 2013-14 నుండి 2022-23 మధ్య కాలంలో బహుముఖ దారిద్ర్యం నుండి తప్పించుకున్నారు. దారిద్ర్య స్థాయి 29.2 శాతం నుండి 11.3 శాతానికి తగ్గింది. సామాజిక రక్షణను విస్తరించడం, విద్య, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, గృహ నిర్మాణం వంటి కీలకమైన సేవలను మెరుగైన రీతిలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా బాలల్లో పేదరికాన్ని పారద్రోలడానికి ప్రాధాన్యతనివ్వాలని ఆ నివేదిక అంతర్జాతీయంగా అన్ని దేశాల ప్రభుత్వాలను కోరింది.

నాంపల్లి సిబిఐ కోర్టుకు జగన్

(మొదటిపేజి తరువాయి)

అక్కడి నుంచి నేరుగా లోటస్‌పాండ్‌లోని తన నివాసానికి వెళ్లారు. అక్కడ తన తల్లి విజయమ్మతో భేటీ అయ్యారు. సుమారు అరగంట తర్వాత లోటస్‌పాండ్ నుంచి తిరుగు పయనమయ్యారు. ఈ సందర్భంగా జగన్ తరపు న్యాయవాది మీడియాతో మాట్లాడుతూ జగన్ హాజరును కోర్టు రికార్డు చేసిందని, మళ్లీ కోర్టుకు రావాల్సిన అవసరంలేదని తెలిపారు. జగన్ రాక నేపథ్యంలో గత అనుభవాల దృష్ట్యా పోలీసులు నాంపల్లి కోర్టు వద్ద భారీగా భద్రత ఏర్పాటు చేశారు. కోర్టుకు వచ్చే రెండు మార్గాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. న్యాయవాదులను మాత్రమే లోపలికి అనుమతించారు. వైసిపి నేత పేర్ని నాని, మరో ముగ్గురు నాయకులను కోర్టు ప్రధాన ద్వారం వద్దే నిలిపివేశారు. అంతకుముందు ఉదయం 11 గంటల సమయంలో ప్రత్యేక విమానంలో వైఎస్ జగన్, పలువురు వైసిపి నేతలు కలిసి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న వందలాది మంది వైసిపి కార్యకర్తలు, జగన్ అభిమానులు ఒక్కసారిగా విమానాశ్రయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని నియంత్రించే క్రమంలో పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జి చేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చాక వైఎస్ జగన్ కాన్వాయ్‌తో బయటకు వచ్చారు. అభిమానులకు అభివాదం చేస్తూ ఆయన ముందుకు కదిలారు. భారీ ర్యాలీగా నాంపల్లి సిబిఐ కోర్టు వద్దకు చేరుకున్నారు. దీంతో, ఆ రూట్లో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతున్నారు

(మొదటిపేజి తరువాయి)

ఓటు హక్కును కోల్పోతారని భయాందోళనలు వ్యక్తం చేశాయి. 'సక్రమమైన ఓటరు ఎవరూ కూడా ఓటు హక్కు కోల్పోకూడదు' అన్న నినాదంతో వీరందరూ కలిసి చట్టబద్ధమైన, రాజకీయ, ప్రజా సమీకరణకు సన్నద్ధమవుతున్నారు. ఈ ప్రకటనకు సమాజంలోని విస్తృత వర్గాల నుండి మద్దతు లభించింది. రిటైరైన న్యాయమూర్తులు, సీనియర్ ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్థికవేత్తలు, రైతు సంఘాలు, టీచర్ల గ్రూపులు, సాంకేతికవేత్తలు, జెస్యూట్ సంస్థలు, కళాకారులు, విద్యార్థుల గ్రూపులు ఇలా అందరూ తమ మద్దతును తెలియజేశారు. ఈ ప్రకటనపై సంతకాలు చేసిన ప్రముఖుల్లో జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి), ఎంజి దేవసహాయం (రిటైర్డ్ ఐఎఎస్), డాక్టర్ పరకాల ప్రభాకర్ (రాజకీయ ఆర్థికవేత్త), సామాజిక కార్యకర్త తుషార్ గాంధీ, మీనా గుప్తా (రిటైర్డ్ ఐఎఎస్), థామస్ ఫ్రాంకో, ఓటర్స్ రైట్స్ మూవ్‌మెంట్, జస్టిస్ శంకర్ కెజి, మాజీ సంపాదకులు కె.రామచంద్రమూర్తి ఉన్నారు. వీరందరూ కలిసి ముందుకు రావడం ఎస్ఐఆర్ విస్తరణను సవాలు చేసేందుకు దేశవ్యాప్తంగా పౌర సమాజ ఫ్రంట్ ఆవిర్భవిస్తోందని సంకేతాలు పంపుతోంది. రిటైరైన సీనియర్ ఐఎఎస్ అధికారి దేవసహాయం టిఎన్ఐఇతో మాట్లాడుతూ, ఈ బీహార్ ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరిగాయని మనం ఎలా చెబుతాం" అని ప్రశ్నించారు.

జీవన సౌరభం


విజయం కోసం ప్రయత్నించడమే జీవితం కాకూడదు. విలువల కోసం జీవించడమే జీవిత లక్ష్యం కావాలి.

మీకోసం

తులసి ఆకులు నీళ్లలో వేసుకొని ప్రతిరోజూ తాగుతుంటే గొంతు ఇన్ఫెక్షన్ తగ్గుతుంది.



కిరణ్ - పావురం



కిరణ్ వరండాలో ఆడుకుంటున్నాడు. అప్పుడే ఒక పావురం తనకి కొద్ది దూరంలో వచ్చి వాలింది. కుహు.. కుహు.. అంటూ అటూ ఇటూ తిరుగుతోంది. 'దీనికి ఆకలిగా ఉందనుకుంటాను' అనుకుంటూ కిరణ్, అమ్మని అడిగి కొద్ది నూకలు తెచ్చి జల్లాడు. పావురం ఒక్కసారి రెక్కలు కొట్టుకుని నూకలు తినడం మొదలుపెట్టింది. కిరణ్ మరలా ఇంట్లోకి పోయి ఓ గిన్నెలో నీళ్లు తెచ్చి పెట్టాడు. మరలా పావురం రెక్కలు ఆడించి నీళ్లు తాగింది. కొంచెం సేపటికి అక్కడి నుండి ఎగిరిపోయింది.

స్కూలుకి టైం అవ్వడంతో కిరణ్, రెడీ అయ్యాడు. స్కూలు ఇంటికి దగ్గరే ఐనా ట్రాఫిక్ ఎక్కువ. 'జాగ్రత్త నాన్న! నెమ్మదిగా అటూ ఇటూ చూసుకుంటూ వెళ్ళు,' అంది కిరణ్ అమ్మ. బ్యాగ్, లంచ్ బాక్స్ తీసుకుని కిరణ్ బయలుదేరాడు. తన మనసు నిండా పావురం గురించిన ఆలోచనలే. 'పావురం సంగతి ఈరోజు ఫ్రెండ్స్‌కి చెప్పాలి' అనుకుంటూ పరధ్యానంగా రోడ్డు క్రాస్ చెయ్యబోయాడు. అప్పుడే అటుగా ఓ వ్యాన్ వేగంగా వస్తోంది. కొద్దిగా ఉంటే కిరణ్ ప్రమాదంలో పడేవాడు. ఎక్కడినుండి వచ్చిందో ఓ పావురం కిరణ్ నెత్తిమీద పొడిచింది. 'అమ్మా!" అంటూ వెనక్కి పేవ్‌మెంట్ మీదికి కిరణ్ ఒరిగాడు. అప్పుడే ఆ వ్యాన్ రోడ్డు దాటింది. 'ఎంత ప్రమాదం తప్పింది!' అంటూ జనం చుట్టూ చేరారు.

'తప్పు నాదే. ఏదో ఆలోచిస్తూ నడిచాను. కానీ నా నెత్తి మీద పొడిచి ప్రమాదం నుంచి తప్పించిన పక్షి ఏది?' అంటూ కిరణ్ చుట్టూ చూశాడు. అప్పుడే అక్కడికి ఎగురుకుంటూ పావురం వచ్చి కిరణ్ భుజం మీద వాలింది. అది పొద్దున్న కిరణ్ ఇంటి దగ్గరకి వచ్చిన పావురమే..

స్కూలు నుండి ఇంటికి వెళ్లాక కిరణ్ అమ్మతో జరిగిందంతా చెప్పాడు. 'చూశావా? చిన్నా, నోరు లేని పక్షి నీకు ఎంత సాయం చేసిందో! మరి మనం ఇతరులకు ఎంత సహాయం చేయొచ్చో ఆలోచించు' అంది అమ్మ. 'బాగా చేయొచ్చు అమ్మ' అంటూ నవ్వేశాడు కిరణ్.

– కూచిమంచి నాగేంద్ర,
91821 27880


పిల్లి

గోడ మీద పిల్లి
మియావ్ మియావ్ పిల్లి
మీసమున్న పిల్లి
మృదువైన పిల్లి
ముద్దులొలుకు పిల్లి
గాజుకళ్ళ పిల్లి
తోక ఊపు పిల్లి
ఎలుక కొరకు పిల్లి
గోడ దూకె పిల్లి
పాలు కొరకు పిల్లి
పరిగెత్తె పిల్లి
పెరుగు కొరకు పిల్లి
పైన దూకె పిల్లి
అలికిడి వింటే పిల్లి
చప్పుడు చేయని పిల్లి
పట్టుకొంటే పిల్లి
పారిపోయె పిల్లి!



– కయ్యూరు బాలసుబ్రమణ్యం,
77802 77240.

నేను గీసిన బొమ్మ





షేక్ ఆమీన్,
10వ తరగతి,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ),
కర్నూలు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వనాల్లో జన సందడి

ఇప్పుడు ఎక్కడ చూసినా వనభోజనాల సందడి నిండుగా కనిపిస్తోంది. వివిధ సమూహాలుగా కుటుంబ సభ్యులతో సహా వనవిహారం చేయడంతో కార్తీకమాసంలో సర్వసాధారణం. కనువిందు చేసే పచ్చని వాతావరణంలో రోజంతా గడపటం, ఆటపాటలతో అందరూ తలమునకలు కావడం వన భోజనాల వల్ల సాకారం అవుతోంది. సందర్శనీయ క్షేత్రాలు, ప్రసిద్ధ స్థలాలు, పర్యాటక ప్రాంతాలు సరికొత్త శోభతో విరాజిల్లుతున్నాయి.



ప్రతి ఒక్కరూ ఏడాదిలో ఒక్కరోజైనా ప్రకృతి మధ్య గడపటానికి వనభోజనాలు (పిక్నిక్) ఒక మంచి అవకాశం. అక్కడికి వెళ్లాక అందరూ కలిసి సమిష్టితత్వంతో పనిచేయటం, ఆత్మీయ పలకరింపులు, సరదా ఆటలు, పాటలు ఇలా ఒకటేమిటి? అంతా సందడే సందడి. ఎవ్వరికైనా వనభోజనం పేరు వింటేనే బాల్య జ్ఞాపకాలు తెరలు తెరలుగా గుర్తుకొస్తుంటాయి. అదే సమయంలో క్షణం తీరిక లేని ఒత్తిడి దూరమవుతుంది. అందుకనే అపార్టుమెంట్లు, వీధులు, కాలనీ సమూహాలు, ఆఫీసు బృందాలు ... ఇలా ఎక్కడ చూసినా వనభోజనాల కోలాహలం కనిపిస్తోంది. పచ్చటి తోటల్లో పిల్లలు, పెద్దల కోలాహలంతో ఆనందం అంబరాన్ని తాకుతోంది.

స్నేహపూరిత వాతావరణం

విహారం, వినోదం, ఆనందం, ఆహారం, ఆరోగ్యం, సామరస్యం, సమైక్యత, పరస్పర సహకార భావనలకు కేంద్రం వనభోజనం. ఉదయం ఇంటి నుంచి బయలు దేరే దగ్గర నుంచి ఇంటికి క్షేమంగా తిరిగి వచ్చే వరకూ అందరూ సమన్వయంతో పనిచేయటం. పనుల్లో భాగస్వామ్యం కావటం ఆద్యంతం ఇక్కడ సాక్షాత్కరిస్తుంటుంది. అంతకుముందు ఒకే అపార్టుమెంటులోనో, ఒకే వీధి, ఒకే కాలనీల్లో, ఊర్లు, పట్టణాల్లో ఉండేవారు పిక్నిక్‌లో సరదాగా కలిసి హాయిగా మంచీ చెడు గురించి మాట్లాడుకుంటుంటారు. అప్పటివరకూ నెలలతరబడి మాట్లాడుకోవటానికి వీల్లేని వారు కూడా ఈ వన సమారాధనల్లో చక్కగా ముచ్చడించుకోవటంతో సంతోషపడుతుంటారు. మరికొందరు స్నేహితులు, బంధువులు ఇలా బృందాలుగా వెళ్లి వన భోజనాలు చేస్తున్నారు. అయితే, కుల ప్రతిపాదికన వన భోజనాలు ఏర్పాటు చేసే సంస్కృతి కూడా నడుస్తోంది. ఇది హర్షణీయం కాదు. కుల మతాలకు అతీతంగా సమైక్యతా భావంతో పిక్నిక్‌లు జరుపుకోవటం సముచితం.



ఈ జాగ్రత్తలు మేలు

పిక్నిక్‌కు వెళ్లినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సంతోష సందర్భాలు విషాదంగా మారకూడదు. ప్రమాదాలకు తావివ్వకూడదు.

బీచ్‌ల్లో జాగ్రత్త : సముద్రతీరంలో పర్యాటక సంస్థ, బీచ్ పోలీసుల హెచ్చరికలు గమనించాలి. పిక్నిక్ స్పాట్‌లలో ఎక్కడ బడితే అక్కడ దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సముద్ర స్నానాలు చేసేటప్పుడు అత్యుత్సాహంగా లోతుకు వెళ్లకూడదు.

అత్యుత్సాహం వద్దు : నదులు, చెరువులు, కాలువల్లో స్నానాలకు దిగకూడదు. స్నానఘట్టాలు ఉన్నచోట్ల కూడా మెట్లు దెబ్బతిని ముందుకు పడిపోయే ప్రమాదం ఉంటుంది. హెచ్చరిక బోర్డులను గమనించి నీటిలో దిగటం ఉత్తమం. జలపాతాల వద్ద నాచుపట్టి జారిపోయే ప్రమాదం ఉంది. ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలకు వెళ్లకూడదు. ఆహ్లాదాన్ని ఆస్వాదించాలే కాని అత్యుత్సాహానికి దిగి ప్రమాదాల బారినపడకూడదు.



పొదలు, పుట్టల జోలికి వద్దు : వన సమారాధనకు చెట్లు, పుట్టలు ఎక్కువగా ఉన్న చోట్లకు వెళ్లేందుకు ప్రాధాన్యత ఇస్తుంటారు. చెట్లు ఉన్న ప్రాంతాల్లో తేనెపట్టులు కూడా ఉంటాయి. వాటిపై పిల్లలు, ఆకతాయితనం ఉన్న వారు రాళ్లు వేస్తే తేనెటీగలు దాడిచేస్తుంటాయి. విషసర్పాల ప్రమాదం కూడా పొంచివుంటుంది. వాటికి ఆవాసంగా ఉన్న పొదలు, పుట్టలు ఉన్న చోట్లకు దూరంగా ఉండటం మంచిది.

నీళ్లతో ఆటలొద్దు : నీళ్లల్లో ఆటలు కూడా అంత మంచిదికాదు. వాలీబాల్, క్రికెట్, ఇతర ఆటలు ఆడే క్రమంలో బాల్ నీటిలోపలికి వెళ్లిన క్రమం తేవటానికి వెళ్లేవారు మునిగి పోయే ప్రమాదం కూడా ఉంటుంది. జాగ్రత్తలు తీసుకోవటం మేలు.

ఇవీ పాటించండి

- ఎంపిక చేసుకున్న ప్రదేశం ఖచ్చిత వివరాలు తెలుసుకుని వెళ్లటం మేలు
- వెళ్లే ప్రదేశంలో రక్షణ గురించి కూడా అవగాహన ఉండటం మంచిది
- ప్రయాణాల్లో బస్సు, ఇతర వాహనాలు, కార్లు, బైక్‌లు ఏదైనా నిదానమే ప్రధానం.
- వెళ్లిన ప్రదేశానికే పరిమితం కావాలి. దూరంగా వెళ్తే ప్రమాదాలు పొంచివుంటాయి.
- పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా గమనిస్తుండాలి
- వెళ్లే వాహనాలు కండిషన్‌లో ఉన్నాయో లేదో చూసుకోవాలి. సరిపడా మంచినీరు, ఆహార పదార్థాలను తీసుకెళ్లాలి.
- వనాలకు వెళ్లినప్పుడు వాటి సహజత్వం దెబ్బ తినకుండా చూసుకోవాలి. చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలి.

పలు చోట్ల బోటు షికారు



రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల్లో కార్తీక మాసంలో పిక్నిక్‌లు జరుగుతున్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. రాష్ట్రప్రభుత్వ సహకారంతో యాత్రికుల కోసం ప్రత్యేక వసతి సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి. పలు నదుల్లో బోట్ షికారు వంటివి కొనసాగుతున్నాయి. పర్యాటక ప్రాంతాల్లోని రిసార్ట్‌లో మెరుగైన వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నాం. కొత్త పర్యాటక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం.

– డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్
చైర్మన్, ఎపి టూరిజం కార్పొరేషన్

నేడు మఫ్టీపోలీస్ విడుదల



ఐశ్వర్యా రాజేష్ ప్రధాన పాత్రలో నటించిన తమిళ చిత్రం 'తీయవర్ కులై నడుంగ'. ఈ పోలీస్ ఇన్వెస్టిగేషన్ మూవీ తెలుగులో 'మఫ్టీపోలీస్' టైటిల్‌తో శుక్రవారంనాడు విడుదల కానుంది. దినేష్ లక్ష్మణన్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. తెలుగులో శ్రీలక్ష్మిజ్యోతి క్రియేషన్స్ ద్వారా ఎఎన్ బాలాజీ విడుదల చేస్తున్నారు. 'ఒక రచయిత హత్య నేపథ్యంలో పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందింది. ఇటీవలి కాలంలో కొందరు పిల్లలకు ఇబ్బందిగా మారిన ఆటిజం గురించి కూడా ఈ సినిమాలో చర్చించడం జరిగింది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని ఎఎన్ బాలాజీ అన్నారు.

అనుబంధాలకు అద్దం పట్టే 'కాలగమనం'



'తెలుగు ప్రజల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక మన పల్లెసీమలు. అనుబంధాలు, ఆత్మీయతల్ని పంచే, పెంచే లోగిళ్లు అవి. ఆచార, వ్యవహారాలు, పండుగలు, మనుషులకూ, సమాజానికి మధ్య అనుబంధాల వారధులు. భిన్నత్వంలోని ఏకత్వానికి అద్దం పడుతూ ఆయా కాలాలు, ప్రాంతాలు ప్రజల ఆచార సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయి. కలిసి మెలిసి బతికేలా తరతరాల బంధాలకు అర్థం చెబుతుంటాయి. కుల,మత, ప్రాంతీయ బేధాలకు అతీతంగా పల్లె సీమల్లో అణువణువునా కుటుంబాల్లో ఐక్యత, అడుగడుగునా జాతీయ సమైక్యత పరిఢవిల్లుతుంది. ఇలాంటి అంశాలను పట్టిచూపుతూ మేము తెరకెక్కించిన సినిమా 'కాలగమనం'. త్వరలో విడుదలకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని దర్శకుడు సుధాకర్ బుర్రి తెలిపారు.

'666 ఆపరేషన్ డ్రీమ్..'లో ప్రియాంక

శివ రాజ్ కుమార్– ధనంజయ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'. హేమంత్ ఎం. రావు దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రియాంక మోహన్‌ను ఫిక్స్ చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. 'నేను శివ రాజ్ కుమార్ సర్ సినిమాలు చూస్తూ పెరిగాను. '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'లో భాగం కావడంతో నా కల నిజమైంది' అని తెలిపారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషలలో ఒకేసారి విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.





జీవీ మ్యూజిక్‌లో

ఘట్టమనేని జయకృష్ణ అజయ్ భూపతి కాంబినేషన్‌లో రాబోతున్న ప్రాజెక్ట్ నుండి తాజాగా ఒక కీలక అప్డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా జీ.వి. ప్రకాష్ కుమార్‌ను ఫైనల్ చేశారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా రాషా తాడని నటిస్తుండగా, నిర్మాణం జెమినీ కిరణ్ చేస్తున్నారు. అశ్వనీదత్ సమర్పణలో ఈ సినిమా తెరకెక్కుతోంది. త్వరలోనే మరిన్ని కాస్టింగ్, షూటింగ్ వివరాలని టీమ్ ప్రకటించనుంది.

ఎస్‌కెఎన్ ఆర్థిక సహాయం



కథానాయకుడు మహేష్‌బాబు అభిమాని రాజేష్ కొద్ది రోజుల క్రితం చని పోగా, అతడి కుటుం బానికి సినీ నిర్మాత ఎస్‌కెఎన్ రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అంద జేశారు. రాజేష్‌కు పదేళ్ల కుమారుడు, ఆరేళ్ల కుమార్తె ఉన్నారు. వారి చదువులకు ఇబ్బంది ఉందని రమేష్ నాయక్ అనే నెటిజన్ పూర్తి వివరాలతో ట్వీట్ చేశారు. సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్‌కెఎన్ రాజేష్ ఇంటికి వెళ్లి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. పిల్లల చదువులకు ఈ డబ్బు ఉపయోగించాలని సూచించారు. చెక్కును రాజేష్ కుమారుడికి అందజేశారు.

సరికొత్త కథే 'రాజు వెడ్స్ రాంబాయి'

అఖిల్‌రాజ్, తేజస్విని జంటగా నటించిన సినిమా 'రాజు వెడ్స్ రాంబాయి' శుక్రవారం విడుదల కానుంది. డాక్టర్ నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్‌పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించారు. వంశీ నందిపాటి ఎంటర్‌టైన్మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ థియేటర్లలో విడుదల చేస్తున్నారు. 'వరంగల్, ఖమ్మం మధ్య ఉండే ఓ ఊర్లో జరిగిన ఘటన నేపథ్యంగా 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా తెరకెక్కింది. సరికొత్తగా మాస్, క్లాస్ ఎలిమెంట్లతో కథ ఆద్యంతం సాగుతుంటుంది. ఖచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది' అని దర్శకుడు సాయిలు కంపాటి, ఈటీవీ విన్ హెడ్ సాయికృష్ణ అన్నారు.



నిఖత్ జరీన్ పసిడి పంచ్

- **భారత్ ఖాతాలో ఐదో స్వర్ణాలు**

నోయిడా: భారత మహిళా బాక్సర్, హైదరాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్ వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో సత్తా చాటింది. గురువారం జరిగిన మహిళల 51కిలోల విభాగంలో ఫైనల్లో గెలిచి స్వర్ణ పతకంతో మెరిసింది. విశ్వవేదికపై తన పంచ్ పవర్ చూపించిన నిఖత్ దేశానికి మరో బంగారు పతకం అందించింది. వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో ప్రత్యర్థి గ్జువాన్ యూ గువో(చైనీస్ తైపీ)ను మట్టికరిపించి విజేతగా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్‌లో తృటిలో పతకం చేజార్చుకున్న నిఖత్.. స్వదేశంలో జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో తడాఖా చూపించింది. రెండుసార్లు వరల్డ్ ఛాంపియన్ నిఖత్.. ప్రత్యర్థులపై పంచ్‌ల వర్షం కురిపిస్తూ ఫైనల్ చేరింది. సెమీస్‌లో ఉజ్బెకిస్థాన్ బాక్సర్ గనీవ గుల్సెవర్‌పై సంచలన విజయంతో టైటిల్ పోరుకు సిద్ధమైన నిఖత్... అదే ఉత్సాహంతో ఫైనల్లోనూ మెరిసింది. తనదైన దూకుడుతో చైనీస్ తైపీకి చెందిన గువో యూ గ్జువాన్‌ను చిత్తుగా ఓడించింది. మ్యాచ్ ఆసాంతం ఆధిపత్యం చెలాయించిన భారత బాక్సర్ 5–0తో విజేతగా నిలిచింది. ఈ క్రమంలో నలుగురు భారత బాక్సర్లు స్వర్ణ పతకాలతో మెరిశారు. 48 కిలోల విభాగంలో మీనాక్షి హుడా, ప్రీతి పవార్(54 కిలోలు), అరుంధతి (70 కిలోలు), నుపుర్ షోరాన్(84 కిలోలు) దేశానికి పసిడి పతకాలు సాధించారు.



ఆయుష్ శెట్టి సంచలనం

- **4వ సీడ్‌కు ఝలక్**
- **ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ**



సిడ్నీ: ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు రాణిస్తున్నారు. పురుషుల సింగిల్స్‌లో అన్‌సీడెడ్ ఆయుష్ శెట్టి ఏకంగా 4వ సీడ్, జపాన్‌కు చెందిన నరోకాను చిత్తుచేసి క్వార్టర్స్‌కు చేరాడు. ఇతర పోటీల్లో లక్ష్యసేన్ డబుల్స్‌లో సాత్విక్–చిరాగ్ శెట్టి కూడా క్వార్టర్‌ఫైనల్‌కు చేరారు. గురువారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో లక్ష్యసేన్ 21–17, 13–21, 21–13తో ఛీ-యు-జెన్(చైనీస్ తైపీ), ఆయుష్ శెట్టి 21–17, 21–16తో నరోకా(జపాన్)ను ఓడించాడు. శుక్రవారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో లక్ష్యసేన్‌తో ఆయుష్ శెట్టి తలపడనున్నాడు. ఇతర ప్రి క్వార్టర్స్ పోటీల్లో కిదాంబి శ్రీకాంత్ 20–22, 16–21తో షోగో ఒగావా(జపాన్) చేతిలో, తరుణ్ మన్నేపల్లి 13–21, 21–19, 21–10తో 5వ సీడ్, లిన్ ఛౌ(చైనీస్ తైపీ) చేతిలో పోరాడి ఓడాడు. ఇక పురుషుల డబుల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి 21–18, 21–11తో చైనీస్ తైపీ జంటను చిత్తుచేసారు.

3వ స్థానంలో బ్యాటింగ్‌కు సుందర్

- **లంచ్‌కు ముందే టీ బ్రేక్**
- **గౌహతి టెస్ట్‌కూ రబడా దూరం?**

గౌహతి: దక్షిణాఫ్రికాతో తొలిటెస్ట్‌లో ఓడిన టీమిండియా.. ఆ ఓటమి నుంచి బదులు తీర్చుకునేందుకు రెండోటెస్ట్‌కు సిద్ధమవుతోంది. తొలి టెస్ట్‌లో గాయం కారణంగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌కు దూరంగా కాగా.. 3వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన వాషింగ్టన్ సుందర్ అంచనాలకు మించి రాణించాడు. ఈ పిచ్‌పై పరుగులు రాబట్టడమే కష్టమౌతున్న దశలో తొలి ఇన్నింగ్స్‌లో 29, రెండో ఇన్నింగ్స్‌లో 31పరుగులతో ఆదుకున్నాడు. ముఖ్యంగా అతడు రెండో ఇన్నింగ్స్‌లో చేసి పరుగులు అమూల్యమైనవి. ఈ టెస్ట్‌లో భారతజట్టు 2వ ఇన్నింగ్స్‌లో కేవలం కేవలం 93పరుగులకే కుప్పకూలింది. సొంతగడ్డపై అజేయశక్తిగా ప్రత్యర్థుల భరతం పట్టిన భారత జట్టు గత ఏడాది న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురై పట్టు కోల్పోయింది. విదేశీ పర్యటనల్లో భాగంగా ఇంగ్లండ్, వెస్టిండీస్‌లపై గెలిచి గాడిలో పడినట్టే కనిపించిన.. టీమిండియా ఈడెన్ గార్డెన్స్‌లో చతికిలపడి పలు విమర్శలను ఎదుర్కొంది.

షమీని ఎంపిక చేయాల్సింది...

మ్యాచ్ విన్నర్ అయిన పేసర్ మహ్మద్ షమీని సెలెక్టర్లు ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టేయడం కూడా జట్టుపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. అతడు గత వన్డే ప్రపంచకప్‌లో అద్భుత బౌలింగ్‌తో మెరిసాడు. బుమ్రా ఆడనప్పుడు సిరాజ్‌కు తోడుగా షమీ ఉండడం చాలా అవసరం. అందుకే.. ఇకనైనా షమీని తీసుకోవాలని కోచ్ గంభీర్‌కు మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ సూచిస్తున్నారు.

లంచ్‌కు ముందే టీ బ్రేక్..

గౌహతిలో జరిగే రెండో టెస్టులో లంచ్ కంటే ముందే టీ సెషన్ ఉండనుంది. గౌహతిలో సాయంత్రం 4 గంటల తర్వాత వెలుతురు తగ్గడం, చలి తీవ్రత పెరగనుంది. వాతావరణ మార్పుల దష్ట్యా ఉదయం 9 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానున్నట్లు బిసిసిఐ ఇప్పటికే ప్రకటించింది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య నవంబర్ 22న రెండో టెస్టు ప్రారంభం కానుంది.



ప్రాక్టీస్‌కు రబడా దూరం

తొలిటెస్ట్‌లో గెలిచిన ఉత్సాహంలో ఉన్న దక్షిణాఫ్రికా జట్టు రెండోటెస్ట్‌పై దృష్టి సారించింది. ఈ క్రమంలో గౌహతి వేదికగా జరిగే రెండోటెస్ట్‌కు స్టార్ పేసర్ కగిసో రబడా ఫిట్‌నెస్ సాధిస్తే బౌలింగ్ విభాగం మరింత పటిష్టమౌతుందని ఆశించినా.. ప్రయోజనం లేదు. అతడు గురువారం జరిగి ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్నాడు. శనివారం నుంచి గౌహతి వేదికగా జరిగే రెండో టెస్ట్‌కు ముందు దక్షిణాఫ్రికా జట్టు తొలి శిక్షణా సెషన్‌లో పాల్గొనగా.. రబడా గైర్హాజరయ్యాడు. తొలి టెస్ట్‌కు ముందు జరిగిన శిక్షణా సమయంలో రబడా పక్కటెముక గాయం కారణంగా కోల్‌కతా టెస్ట్‌కు దూరమయ్యాడు. గౌహతి టెస్ట్‌కు రబడా అందుబాటులో ఉంటాడా? లేదా? అనే విషయమై శుక్రవారం వరకు వేచిచూడనున్నట్లు బౌలింగ్ కోచ్ ప్రియట్ బోథా తెలిపారు. అయినా ఆ జట్టు బౌలర్లు రాణించి తొలి టెస్ట్‌ను గెలుచుకొని రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో 1–0 ఆధిక్యతలో ఉంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68